మంగళవారం 24 నవంబరు 2026

https://www.telugudesam.org





నిస్వార్థ సేవే నిజమైన ఆధ్యాత్మికత

- సత్యసాయి ప్రవచనాన్ని గుర్తు చేస్తూ సీఎం నివాళి

- వివరాలు 3లో..

పాలనలో ఏఐ అస్త్రం!



- **వైద్యంనుంచి వ్యవసాయం వరకు..**
- **సాంకేతిక వినియోగంపై సీఎం ఆదేశాలు**
- **డేటా ఆధారిత నిర్ణయాలతో మెరుగైన పాలన**
- **ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారులకు దిశానిర్దేశం**

2

వైద్యారోగ్యం నుంచి వ్యవసాయం వరకు వివిధ రంగాల్లో ఏఐ సాంకేతికతను వినియోగించి మెరుగైన ఫలితాలు సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆధునిక టెక్నాలజీ, ఏఐ స్టాక్ ద్వారా ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడంతోపాటు శాఖల పనితీరు, ప్రభుత్వ ఆదాయాలను మెరుగుపరచాలని నిర్దేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం పలు కీలక సూచనలు చేశారు.



బంగాళాఖాతం కేంద్రంగా..

ఏపీ గ్లోబల్ గేమ్ ప్లాన్!

- **ఆసియాన్‌తో శాశ్వత భాగస్వామ్యాలే లక్ష్యం**
- **మారిటైం కనెక్టివిటీ, టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, స్కిల్స్ రంగాల్లో కలిసి పనిచేసేందుకు సిద్ధం**
- **మారిటైం ఎకానమీకి దేశం ప్రాధాన్యత ఇస్తోంది**
- **సాంకేతికత, నైపుణ్యాల వృద్ధికి పరస్పర సహకారం అవసరం**
- **ఏపీని మేజర్ మారిటైం, ఇండస్ట్రియల్ గేట్‌వేగా తీర్చిదిద్దుతాం**
- **ఏపీలో నాలుగు నూతన పోర్టుల నిర్మాణం**
- **ఏషియన్-ఇండియా మారిటైం కాంక్లేవ్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్**

4

మారిటైం రంగంలో ఆగ్నేయాసియా దేశాలతో బలమైన, శాశ్వతమైన భాగస్వామ్యాలు కోరుకుంటున్నామని, సముద్ర అనుసంధానం, సాంకేతికత, స్వచ్ఛ ఇంధనం, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఇండియా ఫౌండేషన్, భారత విదేశాంగ శాఖ సంయుక్త భాగస్వామ్యంతో విశాఖ నోవాటెల్ హోటల్లో నిర్వహించిన ఏషియన్-ఇండియా మారిటైం కాంక్లేవ్‌లో విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరీటాతో కలిసి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.



భారతదేశంలోని థాయ్‌లాండ్ రాయబారి చవనార్ట్ ఫాంగుసుమ్‌ఫంట్‌తో సోమవారం విశాఖ నోవాటెల్ హోటల్‌లో సమావేశమైన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. ఏపీలో బౌద్ధ వారసత్వం, ఎయిర్ కనెక్టివిటీ, టూరిజం అభివృద్ధికి థాయ్‌లాండ్ నుంచి మరింత సహకారం అందించాలని చర్చించారు.

జగన్ కుటుంబ వివాదాలకు... తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదు

- **కన్నతల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్.. రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తారు**
- **ఇంట్లో గొడవలను పరిష్కరించుకోవడం చేతకాక టీడీపీపై బురద జల్లడం దుర్మార్గం**
- **మీ ఇంటి సమస్యలోకి సీఎం చంద్రబాబు పేరు లాగటం హేయం, నీచాతినీచం**
- **కుటుంబ వివాదాలను రాజకీయ లబ్ధికి వాడుకోవటం జగన్‌కు మొదటినుంచీ అలవాటే**
- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

7





రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కోడె దుర్గాప్రసాద్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఏపీ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్, నూతన వధూవరులు అనీష్ వెంకటాద్రి, డాక్టర్ సుమాంజలికి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

అల్లూరుపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి

- కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి



8

కూటమి ప్రభుత్వంలో ప్రగతి పథంలో పల్లెలు

- టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్

11



పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ దౌర్జన్యాలు, దాడులు

- **ప్రజాస్వామ్యాన్ని రక్తసిక్తం చేస్తున్న వైసీపీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఈసీకి టీడీపీ నేతల వినతి**
- **ఐదారు నియోజకవర్గాలపైనే వైసీపీ టార్గెట్.. ప్లాన్ ప్రకారమే దాడులు**
- **ఆళ్లగడ్డ, గురజాల, తాడిపత్రి, పుంగనూరు, పులివెందులపైనే ప్రత్యేక ఫోకస్**
- **రక్తపాతమే రాజకీయంగా మార్చుకున్న జగన్.. హింసతో ఓట్లు రాలవన్న ఎమ్మెల్సీ వర్ల రామయ్య**

9





పాలనలో ఏఐ అస్త్రం!

- వైద్యంనుంచి వ్యవసాయం వరకు..
- సాంకేతిక వినియోగంపై సీఎం ఆదేశాలు
- డేటా ఆధారిత నిర్ణయాలతో మెరుగైన పాలన
- ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారులకు దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): వైద్యారోగ్యం నుంచి వ్యవసాయం వరకు వివిధ రంగాల్లో ఏఐ సాంకేతికతను వినియోగించుకుని మెరుగైన ఫలితాలు సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆధునిక టెక్నాలజీ, ఏఐ స్టాక్ ద్వారా ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు శాఖల పనితీరు, ప్రభుత్వ ఆదాయాలను మెరుగుపరచాలని నిర్దేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌర సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉద్యోగుల్లో సామర్థ్యాలను పెంపొందించేందుకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం ఉండకూడదు

ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఏర్పడినప్పుడే మరింత మెరుగైన పాలన అందించేందుకు అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ ద్వారా ప్రజల నుంచి అందే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పర్యవేక్షణ లోపాలను సరిదిద్దుకుంటూ, ప్రతి శాఖ తన పనితీరును నిరంతరం సమీక్షించుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. రెవెన్యూ, లీగల్ ఏఐ స్టాక్ ద్వారా వివిధ అంశాలను విశ్లేషించి, అత్యుత్తమ పనితీరు సాధించేలా చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్తులో డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్ అత్యంత కీలకంగా మారుతుందని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ పనితీరుకు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు ఒక కొలమానంగా ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శాఖల ఉన్నతాధికారులు పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పనిచేయాలని ఆదేశించారు. సమీక్షలో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖలు, ఆర్థిక శాఖ, మున్సిపల్, ఇంధన శాఖల ఉన్నతాధికారులు, ఆర్టీజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

అమరావతిలో థాయ్ సాంస్కృతిక కేంద్రం

- థాయ్‌లాండ్ అంబాసిడర్ చవనార్ట్ థాంగుసుమ్‌ఫంట్‌ను కోరిన మంత్రి లోకేష్





విశాఖపట్నం (చైతన్య రథం): భారతదేశంలోని థాయ్‌లాండ్ రాయబారి చవనార్ట్ థాంగుసుమ్‌ఫంట్‌తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ నోవాటెల్ హోటల్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏపీలో బౌద్ధ వారసత్వం, ఎయిర్ కనెక్టివిటీ, టూరిజం అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు. బీహార్‌లోని బోధ్‌గయ తరహాలో థాయ్ బౌద్ధ సన్యాసులు, యాత్రికుల కోసం ప్రత్యేక బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలి. అమరావతిలోని మహాచైత్య స్థూపాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకుని నాగార్జునకొండ, తొట్లకొండ, బావికొండ ప్రాంతాలను ఈ సర్క్యూట్‌లో చేర్చాలి. రాజధాని అమరావతి ప్రాంతంలో థాయ్ సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, థాయ్‌లాండ్ ప్రతిపాదించిన మ్యూజియంలు, సాంస్కృతిక సంస్థలతో అనుసంధానించాలని కోరారు.

గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బౌద్ధ తత్వవేత్త ఆచార్య నాగార్జున పేరు మీద బౌద్ధ అధ్యయన కేంద్రం ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని థాయ్‌లాండ్ యూనివర్సిటీలు, బౌద్ధ సంస్థలకు ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. విశాఖపట్నం–థాయ్‌లాండ్ మధ్య క్రూయిజ్ పర్యాటకం, తీరప్రాంత పర్యాటకాన్ని బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌తో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. విద్య, నైపుణ్యాభివృద్ధికి థాయ్‌లాండ్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మధ్య సహకార వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

చవనార్ట్ థాంగుసుమ్‌ఫంట్ స్పందిస్తూ.. భారత్, థాయ్‌లాండ్ దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలుగా అవతరించాయని తెలిపారు. ఆసియాన్ దేశాలతో భారత్ జరిపే మొత్తం వాణిజ్యంలో థాయ్‌లాండ్ వాటా 16.7 శాతంగా ఉందన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

సత్యసాయి బోధనలు భావితరాలకు అందిస్తాం: మంత్రి లోకేష్



అమరావతి (చైతన్య రథం): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సాయి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సమాజంపై ఆధ్యాత్మికంగా విశేష ప్రభావం చూపడంతోపాటు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను దేశ విదేశాలకు చాటిచెప్పిన మహానుభావుడు సత్యసాయి బాబా అని కొనియాడారు. విద్యాలయాలు, ఆసుపత్రులు, తాగునీటి పథకాలను నెలకొల్పి, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా గొప్ప మానవతావాదిగా ప్రజల హృదయాల్లో సత్యసాయి బాబా చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే భావనతో ఆయన సాగించిన సేవా ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకమని తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవా మార్గాన్ని, బోధనలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో సాయి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించినట్టు మంత్రి వెల్లడించారు. మానవ సేవనే పరమావధిగా భావించి జీవించిన సత్యసాయి బాబా బోధనలను ప్రతి ఒక్కరూ ఈ సందర్భంగా స్మరించుకోవాలని నారా లోకేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

చైతన్యరథం



గ్రామీణ ప్రగతికి వీబీ జీ-రామ్ జీ దిక్సూచి

వైసీపీ హయాంలో అవినీతి, అక్రమాలతో నిర్వీర్యం - కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీకి పునరుజ్జీవం

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పునాది ఉపాధి కల్పన. గ్రామీణ కూలీలకు చేతినిండా పని కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత మౌలిక సదుపాయాలు నిర్మించడం, గ్రామీణ రైతుల జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి (వీబీ జీ-రామ్ జీ) హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోంది. గతంలో కూలీలకు ఉపాధి కల్పించే కార్యక్రమంగా ఉన్న ఈ పథకాన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి అనుసంధానం చేయడంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. అయితే గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలు, నిధుల దుర్వినియోగంతో పథకం లక్ష్యం దెబ్బతింది. ఇప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ (వీబీ జీ-రామ్ జీ) పథకానికి పూర్వవైభవం తీసుకొచ్చి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోంది.



'వీబీ జీ-రామ్ జీ'తో గ్రామీణ కూలీలకు మరింత భరోసా

గతంలో అమల్లో ఉన్న ఉపాధి హామీ వ్యవస్థకు బదులుగా వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) చట్టం ద్వారా గ్రామీణ కుటుంబాలకు అదనపు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో సంవత్సరానికి ప్రతి గ్రామీణ కుటుంబానికి 125 రోజులు పని దినాలు కల్పిస్తున్నారు. గతంలో ఉన్న 100 రోజుల ఉపాధి హామీకి అదనంగా మరో 25 రోజులు పని కల్పించడంతో సగటు రోజువారీ వేతనం రూ.307గా తీసుకుంటే అదనపు 25 రోజుల ద్వారా ఒక కుటుంబానికి ఏడాదికి రూ.7,675 వరకు అదనపు ఆదాయం సమకూరుతోంది. డిజిటల్ ట్రాకింగ్, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా వేతనాలు నేరుగా కూలీల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి పారదర్శకతను పెంచారు.

వీబీ జీ-రామ్ జీ అమలులోనూ ఏపీ దూకుడు

కొత్త ఉపాధి విధానం అమలులోనూ ఆంధ్రప్రదేశ్ దూకుడు పెంచింది. గత ఏడాది జూలైలో 91 లక్షల పని దినాలు కల్పించగా... ఈ ఏడాది జూలైలో 1.41 కోట్ల పని దినాలు కల్పించడం ద్వారా 52.2 శాతం వృద్ధిని నమోదు చేసింది. దేశవ్యాప్తంగా ఇదే సమయంలో పనిదినాల కల్పనలో 49.1 శాతం క్షీణత నమోదైన నేపథ్యంలో ఏపీలో పెరుగుదల సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. జూలై నుంచి ఇప్పటివరకు 2.66 కోట్ల పనిదినాలు కల్పించారు. రాష్ట్రంలో 'వీబీ జీ-రామ్ జీ' ద్వారా రూ.7,194.87 కోట్లు ఖర్చు చేస్తే. ఇందులో రూ.5,142.49 కోట్లు కూలీల వేతనాలకు, రూ.2,052.38 కోట్లు మెటీరియల్ ఖర్చులకు వెచ్చించారు. ఈ వ్యయంతో దేశంలోని ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం 2025-26లో పని దినాల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో 15.66 కోట్ల పని దినాలను కల్పించి మూడో స్థానంలో నిలిచింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 24.22 కోట్ల పని దినాలు కల్పించారు.



రైతుల ఆదాయానికి హార్టికల్చర్ అనుసంధానం

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడం ద్వారా రైతుల జీవన ప్రమాణాలను పెంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా హార్టికల్చర్ రంగాన్ని ఉపాధి హామీ (వీబీ జీ-రామ్ జీ)తో అనుసంధానం చేయడం ద్వారా పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహం లభించింది. గత రెండేళ్లలో సుమారు రెండు లక్షలకు పైగా ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు ఈ కార్యక్రమం ఊతమిచ్చింది. దాదాపు రూ.500 కోట్ల ఉపాధి నిధుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1.10 లక్షల మందికిపైగా రైతులకు ప్రయోజనం చేకూరింది.



వైసీపీ పాలనలో అవినీతికి కేరాఫ్‌గా ఉపాధి హామీ పథకం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాల్సిన ఈ పథకాన్ని రాజకీయ ప్రయోజనాలకు, అవినీతికి కేరాఫ్‌గా మార్చుకున్నారు. సుమారు 45,180 జాబ్ కార్డులను తొలగించడం ద్వారా రెండు లక్షల మందికిపైగా ఉపాధి కోల్పోయారు. అనుమతులు లేని సెంటు పట్టా (జగనన్న) కాలనీల చదును పనుల పేరుతో సరైన రికార్డులు లేకుండా తప్పుడు మస్టర్లు నమోదు చేసి సుమారు రూ.1,300 కోట్ల నిధులు దోచుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ నేతృత్వంలో ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టడంపై దృష్టి సారిస్తోంది.

నిస్వార్థ సేవే నిజమైన ఆధ్యాత్మికత

- సత్యసాయి ప్రవచనాన్ని గుర్తు చేస్తూ సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి (చైతన్య రథం): ప్రేమ, సేవ, మానవత్వమే ఆధ్యాత్మికతకు అసలైన అర్థమని ప్రపంచానికి చాటిన మహనీయుడు భగవాన్ సత్యసాయి బాబా అని సీఎం చంద్రబాబు అన్నారు. సత్యసాయి బాబా జయంతి సందర్భంగా ఆయన అందించిన ఆధ్యాత్మిక సందేశం, సమాజ సేవలను స్మరించుకున్నారు. విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో సత్యసాయి అందించిన సేవలు చిరస్మరణీయమని చంద్రబాబు కొనియాడారు. నిస్వార్థ సేవే నిజమైన ఆధ్యాత్మికత అని ఆయన చాటిచెప్పారని గుర్తుచేశారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస బోధనలు ఎప్పటికీ ఆచరణీయమన్నారు. అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు అనే సాయి సందేశాన్ని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.





బంగాళాఖాతం కేంద్రంగా..

ఏపీ గ్లోబల్ గేమ్ ప్లాన్!

- ఆసియాన్‌తో శాశ్వత భాగస్వామ్యాలే లక్ష్యం
- మారిటైం కనెక్టివిటీ, టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, స్కిల్స్ రంగాల్లో కలిసి పనిచేసేందుకు సిద్ధం
- మారిటైం ఎకానమీకి దేశం ప్రాధాన్యత ఇస్తోంది
- సాంకేతికత, నైపుణ్యాల వృద్ధికి పరస్పర సహకారం అవసరం
- ఏపీని మేజర్ మారిటైం, ఇండస్ట్రియల్ గేట్‌వేగా తీర్చిదిద్దుతాం
- ఏపీలో నాలుగు నూతన పోర్టుల నిర్మాణం
- ఏషియన్-ఇండియా మారిటైం కాంక్లేవ్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్



విశాఖపట్నం (చైతన్య రథం): మారిటైం రంగంలో ఆగ్నేయాసియా దేశాలతో బలమైన, శాశ్వతమైన భాగస్వామ్యాలు కోరుకుంటున్నామని, సముద్ర అనుసంధానం, సాంకేతికత, స్వచ్ఛ ఇంధనం, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇండియా ఫౌండేషన్, భారత విదేశాంగ శాఖ సంయుక్త భాగస్వామ్యంతో విశాఖ నోవాటెల్ హోటల్లో నిర్వహించిన ఏషియన్-ఇండియా మారిటైం కాంక్లేవ్‌లో విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరీటాతో కలిసి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "విశాఖపట్నానికి గొప్ప సముద్ర చరిత్ర ఉంది. విశాఖ భారతదేశ తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రానికి నిలయం. నేడు వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో ముఖ్యమైన కేంద్రంగా కూడా అభివృద్ధి చెందుతోంది. ఆగ్నేయాసియా దేశాలతో మన సంబంధాలు శతాబ్దాల నాటివి. ఆధునిక రవాణా వ్యవస్థలు అందుబాటులోకి రాకముందే మన తీర ప్రాంతాల మధ్య వ్యాపారులు, పరిశోధకులు ప్రయాణాలు చేస్తూ వస్తువులు, విజ్ఞానం, సంస్కృతిని పరస్పరం పంచుకునేవారు. కళింగపట్నం, మచిలీపట్నం వంటి ప్రాచీన నౌకాశ్రయాలు ఈ సంబంధాల్లో కీలక పాత్ర పోషించాయి. ఒకప్పుడు సముద్రమే మన తొలి రహదారి. నేడు ఆధునిక నౌకాశ్రయాలు, డిజిటల్ సాంకేతికత, స్వచ్ఛ ఇంధనం ద్వారా ఆ అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకునే అవకాశం మనకు ఉంది. అందుకే ఈ సదస్సుకు కనెక్టివిటీ-కన్వర్జెన్స్-కోఆపరేషన్ అనే థీమ్‌ను ఎంచుకోవడం జరిగింది" అన్నారు.

మారిటైం ఎకానమీకి ప్రాధాన్యత ఇస్తున్నాం

"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం తన సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కొత్త ప్రాధాన్యతను ఇస్తోంది. సాగరమాల, మారిటైమ్ ఇండియా విజన్ 2030, మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047 కార్యక్రమాల ద్వారా మెరుగైన నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణం, రవాణా, సరుకు నిర్వహణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెట్టుబడులు పెడుతున్నాం. భారత నౌకా నిర్మాణం, సముద్ర రంగాన్ని బలోపేతం చేసేందుకు దాదాపు రూ.70,000 కోట్లతో కూడిన ప్యాకేజీకి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో రూ.25,000 కోట్ల మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ కూడా ఉంది. భారతదేశ వాణిజ్యంలో దాదాపు 95 శాతం సరుకు రవాణా సముద్ర మార్గం ద్వారానే జరుగుతోంది. మన ఆర్థిక అభివృద్ధికి మెరుగైన నౌకాశ్రయాలు, నౌకాయాన మౌలిక సదుపాయాలు అత్యంత అవసరం. ప్రతి నూతన నౌకాశ్రయం పరిశ్రమలకు, వ్యాపారాలకు, యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



పరస్పర సహకారంతో ప్రగతి

ఇటీవల మనీలాలో జరిగిన భారత్-ఏసియాన్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి మోదీ దీర్ఘకాలిక సముద్ర సహకార ప్రణాళికను ప్రతిపాదించారు. అనుసంధానం, పరిశోధన, విపత్తుల నిర్వహణ, సముద్ర భద్రత వంటి అంశాలతో కూడిన ఈ ప్రణాళిక ద్వారా పరస్పర సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ దార్శనికతను సాకారం చేయడంలో ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని లోకేష్ వివరించారు.

పొడవైన తీరం.. ఏపీకి వరం

భారతదేశంలోనే అత్యంత పొడవైన తీర ప్రాంతాల్లో ఒకటైన ఏపీకి దాదాపు 1,053 కి.మీల సముద్ర తీరం ఉంది. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీని మేజర్ మారిటైం, ఇండస్ట్రియల్ గేట్‌వేగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. గత ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్టు రికార్డు స్థాయిలో 91.17 మిలియన్ టన్నుల సరుకును నిర్వహించింది. ఈ విషయంలో దాదాపు 10 శాతం వృద్ధి నమోదైంది. రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడల్లో నాలుగు నూతన పోర్టుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పోర్టులు రవాణా అనుసంధానాన్ని మెరుగుపరచడంతో పాటు ఏపీ, పొరుగు రాష్ట్రాల్లోని పరిశ్రమలకు తోడ్పాటునందిస్తాయి. దుగరాజపట్నంలో దాదాపు రూ.30 వేల కోట్ల పెట్టుబడితో మేజర్ షిప్ బిల్డింగ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం. గత వారమే విశాఖపట్నంలో పోర్టుల విస్తరణ, లాజిస్టిక్స్, ప్రత్యేక టెర్మినల్స్, నౌకల మరమ్మతులు వంటి రంగాలకు సంబంధించి దాదాపు రూ.7,500 కోట్ల విలువైన ఐదు సముద్ర రంగ అవగాహన ఒప్పందాలు కుదిరాయి. పోర్టులను పరిశ్రమలతో, పరిశ్రమలను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించడమే మా ప్రధాన లక్ష్యం అని మంత్రి లోకేష్ వివరించారు.

డిజిటల్ కనెక్టివిటీ సెంటర్‌గా విశాఖపట్నం

సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థలో డిజిటల్ అనుసంధానం కూడా కీలకంగా మారుతోంది. ఈ మార్పునకు విశాఖపట్నం కీలక కేంద్రంగా నిలుస్తోంది. విశాఖపట్నంలో గిగావాట్ స్థాయి ఏఐ హబ్‌ను అభివృద్ధి చేయడంతో పాటు డేటా సెంటర్లు, అంతర్జాతీయ సముద్రగర్భ కేబుల్ అనుసంధాన వ్యవస్థల ఏర్పాటుకు గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్రకటించింది. మూడు అంతర్జాతీయ సముద్రగర్భ కేబుళ్లు విశాఖపట్నంలో ల్యాండ్ కానున్నాయి. రుషికొండలో సిఫీ సంస్థ అభివృద్ధి చేస్తున్న విశాఖపట్నం తొలి ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశాం. ఈ ఏడాది ప్రారంభంలో న్యూఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఒక ఆసక్తికరమైన అనుభవాన్ని

(తరువాయి 5లో..)







బంగాళాఖాతం కేంద్రంగా..

ఏపీ గ్లోబల్ గేమ్ ప్లాన్!



(4వ పేజీ తరువాయి..)

పంచుకున్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ విశాఖపట్నం మీదుగా వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పట్లో విశాఖపట్నం ప్రశాంతమైన, అపార అవకాశాలున్న సముద్రతీర నగరంగా తనకు గుర్తుండిపోయిందని చెప్పారు. విశాఖపట్నం అంతర్జాతీయ ఏఐ హబ్‌గా మారుతుందని తాను అప్పట్లో ఊహించలేదని ఆయన పేర్కొన్నారు. నేడు ఆ అవకాశాన్ని వాస్తవరూపంలోకి తీసుకొస్తున్నామని వివరించారు.

ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీ, తిరుపతి

మన వాణిజ్యాన్ని మోసుకెళ్లే సముద్రాలే డిజిటల్ ప్రపంచాన్ని అనుసంధానించే సముద్రగర్భ కేబుళ్లకు కూడా మార్గాలుగా మారుతున్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా.. మన పోర్టుల్లో ఏఐ, డిజిటల్ సాంకేతికతను వినియోగించడంలో అపారమైన అవకాశాలను చూస్తున్నా. స్మార్ట్ పోర్టుల ద్వారా జాప్యాన్ని తగ్గించవచ్చు. భద్రతను మెరుగుపరచవచ్చు. లాజిస్టిక్స్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చవచ్చు. శ్రీసిటీ, తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని కూడా బలోపేతం చేస్తున్నాం. విశాఖపట్నం సమీపంలోని తర్లువాడలో ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. బలమైన పోర్టులు, మెరుగైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి చెందుతున్న తయారీ రంగంతో ఆసియాన్ సప్లై చైన్స్‌లో ఏపీ ఒక ముఖ్యమైన భాగస్వామిగా ఎదుగుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

గ్రీన్ ఎనర్జీ రంగంలో మరో సౌదీ అరేబియాగా ఏపీ

క్లీన్ ఎనర్జీ రంగం ఏపీకి మరో ప్రధాన అవకాశం. సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ రంగాల్లో అపారమైన సామర్థ్యం ఉంది. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఎగుమతుల్లో కీలక రాష్ట్రంగా ఎదగాలన్నది మా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ రంగంలో సౌదీ అరేబియాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సూర్యరశ్మి, పవన శక్తి, సాంకేతికతను వినియోగించి స్వచ్ఛమైన ఇంధనాన్ని ఉత్పత్తి చేయడం ద్వారా ఆ లక్ష్యాన్ని సాధించాలనుకుంటున్నాం. కాకినాడలో ఏఎం గ్రీన్ సంస్థ తన ప్లాంట్ ప్రారంభమైన తర్వాత ప్రతి ఏడాది దాదాపు 70 వేల టన్నుల గ్రీన్ అమ్మోనియాను జపాన్‌కు చెందిన జెరా సంస్థకు సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఏపీలో ఉత్పత్తి చేసిన స్వచ్ఛ ఇంధనం మన పోర్టుల ద్వారా అంతర్జాతీయ మార్కెట్లకు ఎలా చేరగలదో చెప్పడానికి ఇది ఒక మంచి ఉదాహరణ. గ్రీన్ ఫ్యూయల్స్, క్లీన్ షిప్పింగ్, సస్టైనబుల్ పోర్ట్ డెవలప్‌మెంట్ వంటి రంగాల్లో ఆసియాన్ దేశాలతో ఇలాంటి భాగస్వామ్యాలను మేం స్వాగతిస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

2028 నాటికి 5 వేల మంది మారిటైం ప్రొఫెషనల్స్ టార్గెట్

పెట్టుబడుల ద్వారా ఉద్యోగాల కల్పనే మాకు ముఖ్యం. 2028 నాటికి 5 వేల మంది సముద్ర రంగ నిపుణులకు శిక్షణ ఇవ్వాలన్న లక్ష్యాన్ని ఏపీ మారిటైమ్ పాలసీ నిర్దేశించింది. షిప్ బిల్డింగ్, మెరైన్ ఇంజనీరింగ్, లాజిస్టిక్స్, మారిటైం టెక్నాలజీ వంటి రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా మన ఐటీఐలు, ఏయూ యూనివర్సిటీ, ఇతర విద్యాసంస్థలను సిద్ధం చేయాలనుకుంటున్నాం. జువ్వలదిన్నె వద్ద మానవరహిత సముద్ర వ్యవస్థల అభివృద్ధి కోసం సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థతో కలిసి పనిచేస్తున్నాం. ఐఐటీ తిరుపతి, ఆంధ్ర విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో అక్కడ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ఆ సంస్థను ఆహ్వానించాం. ఈ సాంకేతికతలు సముద్ర భద్రతను, నౌకాశ్రయాల రక్షణను మెరుగుపరచడంతో పాటు మత్స్యకారులకు కూడా సహాయపడతాయి.

ఈ రంగాల్లో కలిసి పనిచేసేందుకు సిద్ధం

భారత్, ఆసియాన్ దేశాల మధ్య ఇప్పటికే బలమైన చారిత్రక, ఆర్థిక సంబంధాలు ఉన్నాయి. ఆ సంబంధాలను మరిన్ని వ్యాపార భాగస్వామ్యాలు, సాంకేతిక ప్రాజెక్టులుగా మార్చుకోవడానికి ఇదే సరైన సమయం. ఆసియాన్ దేశాలతో నాలుగు ప్రధాన రంగాల్లో కలిసి పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది. మొదటిది – సముద్ర అనుసంధానం: మెరుగైన నౌకాయాన మార్గాలు, పోర్టు లాజిస్టిక్స్ వ్యవస్థల అభివృద్ధి. రెండోది – సాంకేతికత: స్మార్ట్ పోర్టులు, ఏఐ, డిజిటల్ లాజిస్టిక్స్, ఓషన్ రోబోటిక్స్. మూడోది – గ్రీన్ ఎనర్జీ: స్వచ్ఛ ఇంధనాలు, సుస్థిర నౌకాయానం. నాలుగోది – నైపుణ్యాభివృద్ధి: మన విశ్వవిద్యాలయాలు, శిక్షణ సంస్థలు, పరిశ్రమల మధ్య భాగస్వామ్యాలు. ఏపీకి వచ్చి ఇక్కడి పోర్టులను సందర్శించాలని, పరిశ్రమల ప్రతినిధులను కలవాలని, మా సాంకేతిక వ్యవస్థలను పరిశీలించాలని, స్వయంగా ఇక్కడి అవకాశాలు తెలుసుకోవాలని ఆసియాన్ దేశాల వ్యాపార ప్రముఖులు, పరిశోధకులు, ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీ ప్రత్యేకత

సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకు సాగుతోంది. వేగవంతమైన నిర్ణయాలు, మెరుగైన సమన్వయం, పెట్టుబడి ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో వాస్తవ ప్రాజెక్టులుగా మార్చడంపై మేం దృష్టి సారించాం. సాంకేతికత, పెట్టుబడులు, వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే భాగస్వాములను మేం స్వాగతిస్తున్నాం. వారి ఆలోచనలను వాస్తవరూపంలోకి తీసుకురావడానికి కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. మన భాగస్వామ్యాన్ని కేవలం సమావేశాలు, ఒప్పందాలకే పరిమితం చేయవద్దు. కలిసి ఏదైనా గొప్పగా నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

ఆసియాన్ దేశాలతో శాశ్వత భాగస్వామ్యాల కోసం ఎదురుచూస్తున్నాం

బంగాళాఖాతం శతాబ్దాలుగా భారత్, ఆగ్నేయాసియా దేశాలను అనుసంధానిస్తోంది. నేడు వాణిజ్యం, సాంకేతికత, స్వచ్ఛ ఇంధనం, పెట్టుబడుల రంగాల్లో ఇది కొత్త అవకాశాలను అందిస్తోంది. విశాఖపట్నం



ఇక కేవలం ఒక పోర్టు నగరం మాత్రమే కాదు. ఇది తూర్పు దేశాలకు భారతదేశ ముఖద్వారంగా అవతరిస్తోంది. వాణిజ్యం, సాంకేతికత, పెట్టుబడులు, వినూత్న ఆలోచనలకు ఒక ప్రధాన ముఖద్వారంగా ఎదుగుతోంది. ఈ ముఖ్యమైన సదస్సును నిర్వహించిన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, ఇండియా ఫౌండేషన్‌కు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఆసియాన్ దేశాలతో బలమైన, శాశ్వతమైన భాగస్వామ్యాలను నిర్మించుకోవడానికి ఏపీ ఎదురుచూస్తోంది. శతాబ్దాల క్రితం మన సముద్రాలు నాగరికతలను అనుసంధానించాయి. నేడు అవే సముద్రాలు ఆర్థిక వ్యవస్థలను అనుసంధానించగలవు, ఉద్యోగాలను సృష్టించగలవు, సుసంపన్నతను తీసుకురాగలవు. బంగాళాఖాతాన్ని కేవలం ఉమ్మడి సముద్రంగానే కాకుండా.. భారత్, ఆసియాన్ దేశాలకు ఉమ్మడి అవకాశాల వేదికగా మారుద్దామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు డా. రామ్ మాధవ్, ఇండియన్ నేవీ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, భారత నావికాదళ మాజీ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠీతో పాటు వివిధ దేశాల రాయబారులు, ఆసియాన్ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.





విశాఖ నగర మేయర్ శ్రావణి కుటుంబానికి లోకేష్ పరామర్శ

విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖపట్నం నగర మేయర్ ముక్కా శ్రావణి, కుటుంబ సభ్యులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం పరామర్శించారు. ఆమె తండ్రి, టీడీపీ నేత ముక్కా ముత్యాల నాయుడు శుక్రవారం మృతిచెందారు. ఈ నేపథ్యంలో విశాఖలోని ఆమె నివాసానికి వెళ్లిన మంత్రి లోకేష్.. ముక్కా శ్రావణి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముత్యాల నాయుడు చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. కార్పొరేటర్‌గా, టీడీపీ నేతగా, విశాఖ జిల్లా పార్టీ బీసీ విభాగం ఉపాధ్యక్షుడిగా ముత్యాల నాయుడు ప్రజలకు, పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని చెప్పారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి లోకేష్ వెంట ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడె పట్టాభిరాం, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుచ్చా విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.















రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరైన మంత్రి లోకేష్



హైదరాబాద్ (చైతన్య రథం): రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కోడె దుర్గాప్రసాద్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. హైదరాబాద్‌లోని అన్వయ కన్వెన్షన్‌లో జరిగిన వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు అనీష్ వెంకటాద్రి, డాక్టర్ సుమాంజలిని ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిన నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



చైతన్యరథం

వైసీపీ, స్వతంత్రులకు ఓటు వేస్తే అభివృద్ధికి ఆటంకం

- **కూటమి అభ్యర్థుల గెలుపుతోనే పట్టణ సమస్యల పరిష్కారం**
- **మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): పాలకొల్లు పట్టణ సమగ్ర అభివృద్ధితోపాటు ప్రతి వార్డులో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారం కూటమి చైర్ పర్సన్, కౌన్సిలర్లతోనే సాధ్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలోని 8, 21, 23, 28 వార్డుల్లో మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి ఆబోతుల ఉషారాణి, ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు.

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోనూ ప్రజలకు అవసరమైన పనులు చేస్తున్నామని మంత్రి వివరించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నాయకులు అభివృద్ధిని, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పదవులు అనుభవించారని విమర్శించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి, అభివృద్ధికి అండగా నిలిచే కూటమి అభ్యర్థులను ఏకపక్షంగా గెలిపించాలని కోరారు.

ప్రచారంలో ప్రతి ఇంటి వద్ద ప్రజలు మంత్రి నిమ్మల రామానాయుడిని ఆప్యాయంగా పలకరించి, తమ ఓటు కూటమికే వేస్తామని భరోసా ఇచ్చారు. మంత్రి కూడా ప్రజల స్థానిక, వ్యక్తిగత సమస్యలను ఆలకించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెండున్నరేళ్లలో పాలకొల్లు నియోజకవర్గంలో రూ.1,275 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి మేలు చేసే కుటుంబం కూటమి అని పేర్కొన్నారు.

పాలకొల్లు పట్టణాన్ని అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. విజ్జేశ్వరం నుంచి నేరుగా పైపులైన్ ద్వారా ఏడాది పొడవునా, వేసవిలోనూ సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.200 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు.

వందేళ్లుగా పట్టణ ప్రజలను ఇబ్బంది పెడుతున్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.5 కోట్లతో తడి, పొడి చెత్తను వేరు చేసి ప్రాసెస్ చేసే ప్లాంట్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. మురుగునీటిని శుద్ధి చేసి కాలువల్లోకి విడుదల చేసేందుకు మూడు ప్రాంతాల్లో రూ.18 కోట్లతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్మించనున్నట్లు తెలిపారు.

వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేలా రూ.7.5కోట్లతో సుందరీకరించడంతో పాటు, రూ.24 కోట్లతో నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. టిడ్కో ఇళ్లలో చివరి లబ్ధిదారుడికి కూడా ఈ ఏడాదిలోనే ఇల్లు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. టిడ్కో ప్రాంతంలో రూ.1.5కోట్లతో రైతు బజారు, రూ.3 కోట్లతో ఎలిమెంటరీ పాఠశాల, అంగన్వాడీ, రూ.7 కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టి గ్రేటర్ కమ్యూనిటీగా తీర్చిదిద్దనున్నట్లు వివరించారు.

పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు..

విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు లంకలకోడేరులో రూ.160 కోట్లతో 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. విలీన గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్లు, రోడ్ల సమస్యల పరిష్కారంతో పాటు పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.145 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. దోమలు, పాములు, దుర్వాసన, మురికితో ప్రజలకు ఇబ్బందిగా ఉన్న రిజర్వు స్థలాలను ప్రతి రెండు, మూడు వార్డులకు ఒకటి చొప్పున రూ.16 కోట్లతో ఆహ్లాదకరమైన పార్కులుగా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. పాలకొల్లును రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన ఆకాంక్ష అని తెలిపారు.

కూటమి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన తూర్పు కాపు మహిళ, ఉన్నత విద్యావంతురాలు ఆబోతుల ఉషారాణిని ఎంపిక చేసినట్లు మంత్రి తెలిపారు. ఆమె ఎంఎస్సీ, బీఈడీ పూర్తి చేశారని, పట్టణ టీడీపీ అధ్యక్షుడు జీవి సతీమణి అని పేర్కొన్నారు. ఉషారాణితో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించి, డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వంగా మార్చాలని ప్రజలను కోరారు. గెలుపు అంటే అధికారం, హోదా కాదని, ప్రజలకు సేవ చేసే మహాభాగ్యమని నమ్మి ఆదివారం, సెలవు, రాత్రి, పగలు తేడా లేకుండా పాలకొల్లు ప్రజల కోసం పనిచేస్తున్నానని అన్నారు. మీ ఓటు వార్డు భవిష్యత్తుకు బంగారు బాట. మీ ఓటు పాలకొల్లు పట్టణ అభివృద్ధికి బలమైన పునాది. మన ఓటు మన భవిష్యత్తు.. మన పట్టణం మన బాధ్యత అని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు.

జగన్ కుటుంబ వివాదాలకు...
తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదు

- **కన్నతల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్.. రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తారు**
- **ఇంట్లో గొడవలను పరిష్కరించుకోవడం చేతకాక టీడీపీపై బురద జల్లడం దుర్మార్గం**
- **మీ ఇంటి సమస్యలోకి సీఎం చంద్రబాబు పేరు లాగటం హేయం, నీచాతినీచం**
- **కుటుంబ వివాదాలను రాజకీయ లబ్ధికి వాడుకోవటం జగన్‌కు మొదటి నుంచీ అలవాటే**
- **ధనదాహం తప్ప మానవీయ విలువలు లేని గొడ్డలిపార్టీ అధినేత**
- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**



అమరావతి (చైతన్యరథం): సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్ మోహన్ రెడ్డి.. రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి కుటుంబ గొడవల్లోకి తెలుగుదేశం పార్టీని, సీఎం చంద్రబాబుని లాగడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం సోమవారం మాట్లాడిన ఆయన.. మహిళా సంక్షేమం, మహిళా గౌరవం అంటే జగన్ దృష్టిలో మాటలకే పరిమితమని తాజా పరిణామాలతో మరోసారి రుజువైందని పేర్కొన్నారు. ఆడబిడ్డల పట్ల ఆయనకు ఏమాత్రం గౌరవం లేదనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని మండిపడ్డారు. సొంత తల్లి, చెల్లిని రోడ్డున పడేసి వారు బాధపడుతుంటే చూస్తూ ఆనందించడం సిగ్గుమాలిన చర్య అని ధ్వజమెత్తారు.

కుటుంబ వివాదాలను రాజకీయ లబ్ధికి వాడుకోవడం జగన్ రెడ్డికి అలవాటే

నిజానికి షర్మిల విషయం వారి కుటుంబ అంతర్గత వ్యవహారమని ఇంతకాలం సంయమనం పాటించాం. కానీ, ప్రతిసారీ మీ ఇంటి సమస్యలను తీసుకొచ్చి తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆపాదించడం ఎంతవరకు సమంజసం? గతంలో వివేకానంద రెడ్డి హత్య జరిగినప్పుడు కూడా నిజానిజాలు తెలుసుకోకుండా, చంద్రబాబే చేయించారంటూ 'నారాసుర రక్తచరిత్ర' అని విషప్రచారం చేశారు. ఇప్పుడు షర్మిల మర్యాదపూర్వకంగా పెళ్లి శుభలేఖ ఇవ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరికి వస్తే, దానిపై కూడా వైసీపీ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలతో లేనిపోని ఆరోపణలు చేయిస్తూ దుమారం రేపుతున్నారు. గతంలో "పసుపు చీర కట్టుకొచ్చారు.. వీరంతా కుట్రలో భాగస్వాములై మా ఆస్తులు కొట్టేయడానికి ప్రయత్నిస్తున్నారు" అంటూ దిగజారుడు ప్రచారం చేశారు. అసలు మీ ఇంటి గొడవలకు తెలుగుదేశం పార్టీకి ఏంటి సంబంధం? రాజకీయ పరిణతి లేకపోవడం వల్ల, మీ సొంత కుటుంబ సమస్యలను పరిష్కరించుకోవడం చేతగాక, ప్రతి విషయంలోనూ చంద్రబాబు పైనా, తెలుగుదేశం పార్టీ నేతలపైనా బురద జల్లడం మీకు అలవాటుగా మారింది. ఇకనైనా మీ కుటుంబ విభేదాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం మానుకుని, మీ ఇంటి సమస్యలను మీరే పరిష్కరించుకోవాలని పల్లా శ్రీనివాసరావు హితవు పలికారు.

ధనదాహం తప్ప మానవీయ విలువలు లేని వ్యక్తి జగన్

ఏ ఇంట్లోనైనా కుటుంబ సమస్యలు ఉండటం సహజం. కానీ, ఆ సమస్యలను నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవడం చేతగాక, కేవలం ఆస్తిపై స్వార్థంతో కన్నతల్లిని, తోబుట్టువును బయటకు నెట్టివేసి, ఆ నిందను తెలుగుదేశం పార్టీపై వేయడం ఎంతవరకు సరైనది. సోషల్ మీడియా వేదికగా ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తూ ఇంకెంతకాలం రాజకీయాల్లో బతుకుతారు. రాజకీయాల్లో కేవలం మాటలు చెప్తూ బతకడం కాదు జగన్ మోహన్ రెడ్డి! ముందు మీ ఇంటి సమస్యలను పరిష్కరించుకుని, ఆ తర్వాత రాష్ట్రంలోని మహిళా సోదరీమణులను ఉద్ధరిస్తామని మాట్లాడండి. ఇంట్లో ఉన్న సొంత తల్లికి, చెల్లికే న్యాయం చేయలేని మీరు, రాష్ట్ర ప్రజలకు, మహిళలకు న్యాయం చేస్తానని చెప్పడం హాస్యాస్పదం. ఈ విషయాన్ని వైసీపీ నాయకులు, కార్యకర్తలు కూడా గ్రహించాలి. జగన్ మోహన్ రెడ్డికి కేవలం ధనదాహం తప్ప, తన చుట్టూ ఉన్న ఏ ఒక్కరిపైనా ప్రేమ కానీ, బాధ్యత కానీ ఉండవని మరోసారి స్పష్టమైందని పల్లా పేర్కొన్నారు.

తల్లి, చెల్లి బాధపడుతుంటే చూస్తూ ఆనందించేందుకు సిగ్గుగా లేదా?

కేవలం పార్టీ మొత్తం తన చేతిలోనే ఉండాలనే స్వార్థంతో సొంత తల్లితో రాజీనామా చేయించి, చెల్లిని పార్టీకి దూరం పెట్టిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి.. మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేదని మరోసారి రుజువైంది. వేదికలపై మహిళా సాధికారత అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే జగన్, వాస్తవానికి తన ఇంట్లో ఉన్న ఆడబిడ్డలనే రోడ్డున పడేశారు. ఏ ఇంట్లోనైనా ఆస్తుల వివాదాలు, విభేదాలు ఉండటం సహజం. కానీ, మేనకోడలి పెళ్లి జరుగుతున్న శుభసందర్భంలో ఒక మేనమామగా విభేదాలను పక్కన పెట్టి, పెళ్లి పనులకు సహకరించడం మన సంప్రదాయం.

అలా చేయకపోగా, కన్నతల్లిని, చెల్లిని రోడ్డు మీద కూర్చోబెట్టి, వారు పడుతున్న బాధలను సీసీ కెమెరాల ద్వారా చూస్తూ ఆనందించడం పైశాచిక ఆనందం కాక మరేమిటి? గతంలో ఎంపీ రఘురామకృష్ణరాజుని కొట్టించినప్పుడు కూడా ఇలాగే వీడియోలు చూసి ఆనందించారనే ఆరోపణలు ఉన్నాయి. ఇతరుల బాధను సీసీ కెమెరాలు, వీడియో రికార్డింగ్‌లలో చూసి ఆనందించడం ఒక నాయకుడికి ఉండాల్సిన లక్షణం కాదని పల్లా తప్పుబట్టారు.

రాష్ట్రానికి ద్రోహం చేయాలనే ఆలోచనతో జగన్, ఆయన అనుచరులు నేషనల్ మీడియా వేదికగా అమరావతిలో పచ్చదనం (గ్రీన్ కవర్) నాశనమవుతోందంటూ విషప్రచారం చేస్తున్నారు. నిన్నటి వరకు అమరావతిపై పడ్డారు, ఇప్పుడు విశాఖపట్నం అభివృద్ధికి కూడా ఆటంకాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. వీరి కుట్రలను రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ఒక నాయకుడిగా పేరు తెచ్చుకోవాలనుకుంటే, ముందు తన ఇంట్లో తల్లికి, చెల్లికి న్యాయం చేసి, ఆ తర్వాత రాష్ట్రంలోని మహిళల గురించి మాట్లాడాలి. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వైసీపీ పార్టీకి తగిన బుద్ధి చెప్పారు. ఇప్పటికీ ఇలాగే అసత్య ఆరోపణలతో బతకాలని చూస్తే, రాబోయే 2029 ఎన్నికల్లో కూడా ప్రజలు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయమని పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు.

ఇక నుంచి మందుల కొనుగోలు..

ఆరు నెలల అవసరాలకు సరిపడా!

- సరఫరా జాప్యాన్ని నివారించేందుకు ప్రస్తుత మూడు నెలల విధానంలో భారీ మార్పు
- గత ప్రభుత్వ తప్పుడు విధానాల అనుభవంతో మార్పునకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్
- గత లోపాలను ఎత్తి చూపిన సీఏజీ రిపోర్టు ఆధారంగా నూతన విధానం తయారీ
- కేవలం 1.50శాతం మందులనే పూర్తిగా సరఫరా చేసిన గత ప్రభుత్వం
- జగన్ ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తిన మంత్రి



అమరావతి (చైతన్యరథం): వివిధ స్థాయిల్లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల మందులు, సర్జికల్స్ అవసరాలు, వీటి సరఫరాలో జాప్యాన్ని నివారించేందుకు కొనుగోలు విధానంలో వైద్యారోగ్య శాఖ పెను మార్పునకు శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వ హయాంలో వీటి కొనుగోలు విషయంలో లోపాలు, వాటి దుష్పరిణామాలపై సీఏజీ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా) సమగ్ర నివేదిక ఆధారంగా వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం మేరకు కొనుగోలు విధానంలో మార్పునకు ఆదేశించారు.

మందుల కొనుగోలుకు సంబంధించిన పలు విషయాలపై ఈ ఏడాది జూలై 24న జరిగిన సమీక్షా సమావేశంలో ప్రస్తుతం మూడు నెలల అవసరాలకు మాత్రమే మందుల కొనుగోలు చేస్తున్న విధానానికి భిన్నంగా ఆరు నెలల డిమాండ్‌కు అనుగుణంగా కొనుగోలు చేయాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. ఇందుకనుగుణంగా వచ్చే ఏడాది జనవరి–జూన్ కాలానికి అవసరమైన మందులు, సర్జికల్స్ కొనుగోలు ప్రక్రియను ఈ నెల 10న ఏపీఎంఎస్ ఐడీసీ ప్రారంభించింది. గతానికి భిన్నంగా అవసరాల మేరకు ముందస్తుగానే జరిగే ఈ కొనుగోలు ప్రక్రియను మొదటిసారిగా చేపట్టారు. ఇందుకు సంబంధించిన వ్యయం అంచనా సుమారు రూ.275 కోట్లు. ఈ కొనుగోలు ప్రక్రియ డిసెంబరు నాటికి పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

మందుల నూతన కొనుగోలు విధానం

మందుల కొనుగోలుకు సంబంధించి జగన్ ప్రభుత్వ నిర్వాకాలపై సీఏజీ నివేదిక ఆధారంగా సమగ్ర నూతన విధానాన్ని రూపొందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించిన మేరకు మంత్రిత్వ శాఖ నూతన విధాన రూపకల్పన ప్రక్రియ చేపట్టింది. ఇందుకోసం 2018–22 కాలంలో మందుల కొనుగోలుపై సీఏజీ నివేదికను లోతుగా పరిశీలించారు. మందులు, సర్జికల్స్ సరఫరా విషయంలో గత ప్రభుత్వ వైఫల్యాలపై మంత్రి ధ్వజమెత్తారు. గురివింద గింజ సామెతన మాజీ సీఎం ప్రస్తుత కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని మంత్రి దుయ్యబట్టారు. గత ప్రభుత్వం ఆసుపత్రులకు అవసరమైన 600కి పైగా మందులలో కేవలం 1.50 శాతం మందులనే మాత్రమే అవసరాలకు మేర సరఫరా చేసినట్లు సీఏజీ వెల్లడించింది.

జగన్ ప్రభుత్వ మందుల కొనుగోలుపై సీఏజీ వెల్లడించిన లోపాలు:

1) ఆసుపత్రుల అవసరాల మేరకు కాకుండా గత ప్రభుత్వం ఇష్టానుసారంగా మందుల్ని కొనుగోలు చేసింది.
2) స్థానిక అవసరాల మేరకు అత్యవసర మందుల కొనుగోలుకు ఆసుపత్రులకు నిధులు కేటాయించలేదు. దీని వలన రోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.
3) మందులు, సర్జికల్స్ కొనుగోలుకు బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో రూ. 391 కోట్లు గత ప్రభుత్వ అలసత్వం వలన మురిగిపోయాయి.
4) వాస్తవ అవసరాల ఆధారంగా కాకుండా బడ్జెట్ లభ్యతను బట్టి ఆయా ఆసుపత్రులు మందుల కొనుగోలువివరాలను సమర్పించడంతో అవసరాలు, సరఫరా మధ్య భారీ వ్యత్యాసం ఏర్పడింది.
5) గత ప్రభుత్వం 600 పైగా ఉన్న ఎసెన్షియల్, అడిషనల్ మెడిసిన్స్ లిస్ట్‌లో కేవలం 1.55 శాతం మాత్రం మందులనే పూర్తి అవసరాల మేరకు సరఫరా చేసింది. 6 శాతం మందులను అసలు సరఫరా చేయలేదు. మిగిలిన మందులను 69 నుండి 88 శాతం మాత్రమే సరఫరా చేసింది.
6) మొత్తం 372 సర్జికల్స్ సరఫరా విషయంలో కేవలం 1.05 శాతం అవసరాలను మాత్రమే గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో సరఫరా చేసింది. 8 శాతానికి సంబంధించి ఎటువంటి సరఫరా జరగలేదు. తక్కిన వాటికి సంబంధించి 65 నుంచి 88 శాతం మాత్రమే సరఫరా జరిగింది.
7) గతంలో అనంతపురం జీజీహెచ్‌కు 45 నుంచి 66 మందులకు ఎటువంటి స్టాకులు పెట్టలేదు. ఈ సంఖ్య శ్రీకాకుళం జీజీహెచ్‌కు సంబంధించి 73 నుంచి 113 వరకు ఉండగా, నెల్లూరు జీజీహెచ్ విషయంలో 32 నుంచి 60 మందులకు స్టాకులు నిర్వహించలేదు. ఈ విషయాన్ని గత ప్రభుత్వం అంగీకరించి, ముస్ముందు తగు చర్యల్ని తీసుకుంటామంటూ హామీ ఇచ్చిందని సీఏజీ వెల్లడించింది.
8) వైద్య పరికరాలకు సంబంధించి ఎటువంటి ప్రణాళికాబద్ధమైన అంచనా లేకపోవడంతో పలు పరికరాలు నిరుపయోగంగా ఉండిపోయాయి.
9) నిర్దిష్ట కాలానికి రేట్ కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్య పరికరాల కొనుగోలు చేయాలన్న విధానానికి భిన్నంగా గత ప్రభుత్వం ఇష్టానుసారంగా టెండర్ల ద్వారా కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని గత ప్రభుత్వం అంగీకరించిందని సీఏజీ తెలిపింది.

ఈ లోపాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సత్యకుమార్ ఇవి పునరావృతం కాకుండా పటిష్టమైన, సమగ్రమైన కొనుగోలు విధానాన్ని త్వరలో రూపొందించాలని ఆదేశించారు. ప్రస్తుతానికి భిన్నంగా ఆరు నెలల అవసరాల కొనుగోలు సవ్యంగా జరిగేందుకు అవసరమైన చర్యలన్నింటినీ చేపట్టాలని మంత్రి సూచించారు.

అల్లూరుపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి

- కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి
- ఆరు నెలల్లో ఇంటింటికీ తాగునీరు - మూడు నెలల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ
- అభివృద్ధి పనులకు రూ.47 లక్షలు కేటాయించామని వెల్లడి
- నెల్లూరు తరహాలో అల్లూరు రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చిన మంత్రి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని అల్లూరు నగర పంచాయతీపై రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. నగర పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రంగంలోకి దిగిన ఆయన సోమవారం 6, 7, 8, 9 వ వార్డుల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే అల్లూరిని నెల్లూరు తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అల్లూరికి వచ్చానని, ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మంత్రి తెలిపారు. కూటమి పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, చైర్మన్ పీఠంతో పాటు అన్ని వార్డుల్లోనూ కూటమి విజయధ్వంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వం అల్లూరిని నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యంచేసిందని విమర్శించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ఇప్పటికే రూ.47లక్షల నిధులు కేటాయించామని, ఎన్నికల కోడ్ కారణంగా పనులు ప్రారంభించలేక పోయామని తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే రూ.47 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని ప్రకటించారు. ఆరు నెలల్లో ప్రతిఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తామని, మూడు నెలల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అల్లూరు రూపురేఖలు మార్చి, తమది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వమని నిరూపిస్తానన్నారు. చైర్మన్ అభ్యర్థి తోటకూర సునీల్ కుమార్‌తో పాటు 6, 7, 8వ వార్డుల అభ్యర్థులు బండా హర్షత్ కుమార్ రెడ్డి, పొన్నపూడి సురేఖ, కావలి మేఘన, కత్తల శ్రీకాంత్‌లకు సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రచారానికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, కార్పొరేటర్లు, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఒకే కుటుంబం నుంచి ఇద్దరు కార్పొరేటర్లు

- తిరుపతి నగరపాలక సంస్థకు ఎన్నికైన గొల్ల నరసింహ యాదవ్ సోదరులు రామ యాదవ్, కృష్ణ యాదవ్

తిరుపతి (చైతన్యరథం): తిరుపతి నగరపాలకసంస్థ ఎన్నికల్లో గొల్ల నర సింహ యాదవ్ కుటుంబానికి అరుదైన గౌరవం దక్కింది. ఆయన సోదరులు రామ యాదవ్, కృష్ణ యాదవ్ ఇద్దరూ ఒకేసారి ఎన్నికల్లో పోటీచేసి కార్పొరేటర్లు గా విజయం సాధించారు. తిరుపతి నగ రంలోని నాలుగో, ఏడో డివిజన్ల నుంచి ఎన్నికైన వీరిద్దరూ సోమవారం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో నిర్వహించిన నగర మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొ రేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకార కార్య క్రమానికి ముందు తిరుచా నూరు రోడ్డు లోని తమ నివాసం నుంచి బయలుదేరిన నరసింహయాదవ్ కుటుంబ సభ్యులు తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి, అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్ర హాలకు పూల మాలలువేసి నివాళులర్పిం చారు. అనంతరం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంకు చేరుకుని మేయర్‌గా జేబీ శ్రీనివాస్,డిప్యూ టీ మేయర్‌గా పాలడుగు విజయ ప్రమాణ స్వీకారంతోపాటు, కార్పొ రేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధు లను అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర యాదవ కార్పొ రేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొ న్నారు. ఈసందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో తిరుపతిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసా గించేలా కృషి చేస్తామని తెలిపారు. రాబో యే రోజుల్లో మేయర్ జేబీ శ్రీనివాస్, కూటమి నాయకులందరూ సమన్వయం తో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా నగరాన్ని అభివృద్ధి చేస్తారని అన్నారు. మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు తిరుపతిని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామని పేర్కొన్నా రు. నిత్యం లక్షలాది మంది భక్తులు, యాత్రికులు వచ్చే తిరుపతిలో వారి అవ సరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి నగర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని నరసింహ యాదవ్ వెల్లడించారు.



పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ దౌర్జన్యాలు, దాడులు

- ప్రజాస్వామ్యాన్ని రక్తసిక్తం చేస్తున్న వైసీపీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఈసీకి టీడీపీ నేతల వినతి
- ఐదారు నియోజకవర్గాలపైనే వైసీపీ టార్గెట్.. ప్లాన్ ప్రకారమే దాడులు
- ఆళ్లగడ్డ, గురజాల,తాడిపత్రి, పుంగనూరు, పులివెందులపైనే ప్రత్యేక ఫోకస్
- కొంతమంది నేతల్ని, నియోజకవర్గాల్ని ఎంచుకుని మరీ దాడులు చేయిస్తున్నారు
- కుటుంబ విభేదాలనే పరిష్కరించలేని జగన్.. రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తారు?
- రక్తపాతమే రాజకీయంగా మార్చుకున్న జగన్.. హింసతో ఓట్లు రాలవన్న ఎమ్మెల్సీ వర్ల రామయ్య



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పలు జిల్లాల్లో వైసీపీ శ్రేణులు దౌర్జన్యాలకు దిగుతూ, తెలుగుదేశం పార్టీ మద్దతుదారులపై దాడులకు పాల్పడిన ఘటనలపై టీడీపీ నేతల బృందం సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠాను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కుతూ, హింస ద్వారా ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదారు నియోజకవర్గాలపైనే వైసీపీ ప్రత్యేకంగా దృష్టి అల్లర్లకు పాల్పడుతోందని తెలిపారు. ఈ క్రమంలో ఆళ్లగడ్డ, గురజాల, తాడిపత్రి, పుంగనూరు, పులివెందులపైనే వైసీపీ ప్రత్యేక ఫోకస్ పెట్టిందన్నారు. ఎస్ఈసీని కలిసిన బృందంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్సీ వర్ల రామయ్య నేతృత్వంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ పి. అశోక్ బాబు, ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్‌పర్సన్ పీతల సుజాత, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్. రాజశేఖర్, ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్, టీటీడీ స్థానిక సలహా కమిటీ ప్రెసిడెంట్ కనకమేడల వీరాంజనేయులు ఉన్నారు.

ఈ నెల 22న అనంతపురం జిల్లా యాడికి మండలం, పుప్పాల గ్రామంలో నామినేషన్లు వేసి రాయలచెరువు నుండి తిరిగి వస్తున్న టీడీపీ మద్దతు దారులపై వైసీపీ గూండాలు విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ ఘటనలో ఐదుగురు టీడీపీ కార్యకర్తలు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వీరిలో చరణ్ అనే కార్యకర్త పరిస్థితి విషమంగా ఉంది. ఈ దాడికి సంబంధించిన వీడియో క్లిప్‌ను కమిషన్‌కు అందజేశారు.

ఈ నెల 23న పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం, గొట్టిముక్కల గ్రామంలో నామినేషన్లు వేయడానికి వెళ్తున్న టీడీపీ శ్రేణులపై వైసీపీ మూకలు కర్రలు, రాళ్లతో దాడికి తెగబడ్డాయి. టీడీపీ కార్యకర్తలు ప్రతిఘటించినప్పటికీ వైసీపీ గూండాలు రెచ్చిపోయి, అడ్డుకోబోయిన పోలీసులపై కూడా దాడికి యత్నించారు. పోలీసులు ఎంతో శ్రమించి గుంపును చెదరగొట్టారు.

అదే రోజు అనంతపురం జిల్లా కుందుర్పి మండలం, మలయనూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ సానుభూతిపరులపై వైసీపీ వర్గీయులు కర్రలు, రాళ్లతో దాడి చేశారు. నామినేషన్ల ప్రక్రియకు ఆటంకం కలిగిస్తూ, నామినేషన్లు వేయడానికి వచ్చిన వారిపైనా, విధుల్లో ఉన్న పోలీసులపైనా దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో గాయపడిన వారి ఫోటోలు, వీడియోలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను ఆధారాలుగా కమిషన్‌కు సమర్పించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు కమిషనర్‌ను కోరారు. ఓటర్లలో తిరిగి భరోసా నింపేందుకు దాడులకు పాల్పడిన సంఘవిద్రోహ శక్తులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి, తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఎస్ఈసీని కలిసిన అనంతరం ఎమ్మెల్సీ వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దాడులు చేసే విధానాన్ని (మోడస్ ఆపరాండి) మార్చుకుని రాష్ట్రంలో అరాచకాలకు తెరలేపుతున్నారని తీవ్రంగా విమర్శించారు. పల్నాడు ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వర్ల రామయ్య పేర్కొన్నారు. అక్కడ వైసీపీ నాయకుడు కాసు మహేష్ రెడ్డికి ప్రజల్లో ఎటువంటి ఆదరణ లేదని, అందుకే మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పల్నాడుపై ఉసిగొల్పుతున్నారని ఆయన ఆరోపించారు. ఎవరి నియోజకవర్గంలో వారు రాజకీయాలు చేయాలి తప్ప, పక్క నియోజకవర్గ నేతలను తీసుకువచ్చి గొడవలు సృష్టించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్లు వేయడానికి వెళుతున్న తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు విచక్షణారహితంగా దాడి చేసి రక్తసిక్తం చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం, నంద్యాల జిల్లా భూమా అఖిలప్రియ నియోజకవర్గం ఆళ్లగడ్డలో, అలాగే తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి వంటి వారి ద్వారా దౌర్జన్యాలకు పాల్పడుతూ భయాందోళనలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రచారానికి వెళ్తున్న తమ రథాలను అడ్డుకుని ధ్వంసం చేయడం, రాళ్లు, పెట్రోల్ బాంబులు, మారణాయుధాలతో దాడులు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఎగతాళి చేయడమేనని మండిపడ్డారు. అడ్డుకున్న పోలీసులపై కూడా రాళ్లు రువ్వడం దారుణమని, ఇలాంటి ఘటనల విషయంలో పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రక్తం కారితేనే జగన్మోహన్ రెడ్డికి నిద్ర పట్టేలా ఉంది. దౌర్జన్యాలు చేస్తే ప్రజలు భయపడి ఓట్లు వేస్తారనుకోవడం భ్రమ అని వర్ల రామయ్య వ్యాఖ్యానించారు. సొంత కుటుంబంలోని అన్నాచెల్లెళ్లు, తల్లితో ఉన్న విభేదాలను చక్కదిద్దుకోలేని స్థితిలో ఉన్న జగన్మోహన్ రెడ్డి, పెద్దల మాటలను సైతం పెడచెవిన పెడుతున్నారని హితవు పలికారు. దొడ్డిదారి రాజకీయాలు మానుకుని, తాను చేసిన సేవలు, కార్యక్రమాల ద్వారా ప్రజలను ఒప్పించి, మెప్పించి రాజమార్గంలో ఓట్లు అడగాలని ఆయన సవాల్ విసిరారు. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చిల్లు పడ్డ కుండలా తయారైందని, ఆ కుండలో నీళ్లు నిలవనట్టే ఆ పార్టీలో ఓటర్లు నిలిచే పరిస్థితి లేదని వర్ల రామయ్య ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఓటర్లు వైసీపీకి దూరంగా జరిగిపోయారని, మరో నాలుగైదు రోజుల్లో ఆ పార్టీ బండారం పూర్తిగా బయటపడుతుందని అన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన వ్యవహార శైలిని, విధానాలను మార్చుకుని ప్రజారంజకంగా వ్యవహరించాలని వర్ల రామయ్య కోరారు.



రాష్ట్రానికి భారీ పెట్టుబడులు మంత్రి లోకేష్ ఘనతే

- పక్క రాష్ట్రాలు సైతం అసూయ పడుతున్నాయి
- కడుపు మంటతో నిత్యం విషం చిమ్ముతున్న జగన్, సాక్షి మీడియా
- రాష్ట్ర వినాశనమే వారి కోరిక
- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి (చైతన్యరథం): చిన్న రాష్ట్రం ఏపీకి ఇంత భారీ స్థాయిలో పెట్టుబడులు సాధిస్తున్న ఐటీశాఖ మంత్రి లోకేష్‌ను రాజకీయాలకు అతీతంగా అభినందించాల్సిందిపోయి సాక్షి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి విషం కక్కడం దుర్మార్గమని సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. పెట్టుబడులకు బ్రాండ్ అంబాసిడర్‌గా మంత్రి లోకేష్ నిలుస్తున్నారన్నారు. ఏపీకి వస్తున్న పెట్టుబడులు చూసి పక్క రాష్ట్రాలు అసూయపడే పరిస్థితి వచ్చిందన్నారు. మన రాష్ట్ర, బిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్దేలా పెట్టుబడులు రావడం చూసి అసూయతో రగిలిపోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు.

జగన్ రెడ్డితో పాటు సాక్షిలో మానవీయ కోణం లోపించింది..వారికి కావల్సింది రాష్ట్ర వినాశనమే. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పెద్దఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయి. చిన్న రాష్ట్రమైన ఏపీ జాతీయ స్థాయిలో మూడు, నాలుగు స్థానాల్లో ఉండటం లోకేష్ కృషితోనే సాధ్యమవుతోంది. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి రూ.32.49 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు రాగా 22.78 లక్షల ఉద్యోగ అవకాశాలు



వస్తున్నాయి. గూగూల్ రూ.1.33 లక్షల కోట్లు, రిలయన్స్ రూ.43 వేల కోట్లు, బ్రూక్ ఫీల్డ్ రూ.1.06 లక్షల కోట్లు, రెన్యూ రూ.22 వేల కోట్లు...ఇలా చెప్పుకుంటూ పోతే లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. మా నియోజకవర్గం సర్వేపల్లిలో శ్యామ్ మెటాలిక్ ఎనర్జీ సంస్థ రూ.3600 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది...పలు పామాయిల్ ప్లాంట్లు కూడా ఏర్పాటవుతున్నాయి. మన రాష్ట్ర, బిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్దేలా పెట్టుబడులు రావడం చూసి జగన్ రెడ్డి అసూయతో రగిలిపోవడం దురదృష్టకరం. నిద్రలేచినప్పటి రాష్ట్రం నాశనమైపోవాలి..చంద్రబాబు నాయుడికి చెడ్డపేరు రావాలి..తిరిగి వైసీపీ అధికారంలోకి రావాలనేదే వారి ఉద్దేశం. రాష్ట్రం బాగుండాలని కోరుకుంటూ ప్రజాభిమానం చూరగొనాల్సింది పోయి విషం కక్కడం బాధాకరం. ఇప్పటికైనా జగన్ రెడ్డి మనస్సు మార్చుకుని రాష్ట్రానికి జరిగే మంచిని స్వాగతించాలని హితవు పలుకుతున్నామని సోమిరెడ్డి పేర్కొన్నారు.

దేశంలోనే అత్యుత్తమ విధానాలతో...

రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

- సీఎం చంద్రబాబు విజన్, మంత్రి లోకేష్ సమర్థతతో దిగ్గజ కంపెనీల చూపు ఏపీ వైపు
- రెండున్నరేళ్లలో 22.60 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు, 19.3 లక్షల ఉద్యోగాలు
- ఓర్వలేక జగన్‌రెడ్డి అసత్య ప్రచారాలు
- స్థానిక ఎన్నికల్లో అఖండ విజయం.. కూటమి విధానాలకు ప్రజామోదం
- విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, విజన్, మంత్రి నారా లోకేష్ సమర్థవంతమైన పనితీరు వల్ల నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తరలివస్తున్నాయని విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన 35 నూతన పాలసీలు పారిశ్రామికవేత్తలను ఎంతగానో ఆకర్షిస్తున్నాయని ఆయన తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గడిచిన రెండున్నరేళ్లలో 714 సంస్థలతో రూ. 22.60 లక్షల కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుందని, దీనివల్ల 19.3 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే గణబాబు వివరించారు. తాజాగా విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సులో (సమ్మిట్) 303 సంస్థలు రూ.9,88,957 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని, తద్వారా 3,48,309 మంది యువతకు ఉపాధి లభించనుందని ఆయన చెప్పారు. ఇప్పటివరకు మొత్తం 1,017 కంపెనీల ద్వారా రూ. 32.49 లక్షల కోట్ల పెట్టుబడులు, 22.8 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ఒప్పందాలు కుదిరాయని గణబాబు తెలిపారు. గతంలోలా కాకుండా, కేవలం ఎంఓయూలకే పరిమితం కాకుండా, ఆ పరిశ్రమలు క్షేత్రస్థాయిలో ఏర్పాటయ్యే వరకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో రీజనల్ సమ్మిట్లు నిర్వహించి, ఆయా ప్రాంతాల్లోని అనుకూల వాతావరణాన్ని పారిశ్రామికవేత్తలకు వివరించామన్నారు. '3 ఎస్' విధానం స్పీడ్ (వేగం), స్టెబిలిటీ (స్థిరత్వం), సర్వీస్ (సేవ) అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు వెళుతుండటంతో, నేడు దేశంలోని ఇతర రాష్ట్రాలు, యువత కూడా ఆంధ్రప్రదేశ్ వైపు ఆసక్తిగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ఓర్వలేక డేటా చోరీ అంటూ జగన్ తప్పుడు ప్రచారం

రాష్ట్రానికి ఇంత పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలివస్తుంటే, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే గణబాబు విమర్శించారు. తమిళనాడుకు చెందిన డేటాను చోరీ చేసి, ఆ పరిశ్రమలను ఏపీకి తీసుకొస్తున్నామని చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని ఆయన అన్నారు. మన రాష్ట్రంలోని ఏపీ ఈడీబీ తరహాలో తమిళనాడులో పనిచేసే 'గైడెన్స్' సంస్థే స్వయంగా ఈ ఆరోపణలను ఖండించిందని, అక్కడ ఎలాంటి డేటా చోరీ జరగలేదని వారే స్పష్టం చేశారని గణబాబు గుర్తు చేశారు. నిజానిజాలు తెలుసుకోకుండా, ఉద్యోగులను తీసేశారంటూ లేనిపోని అపోహలు సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. రాష్ట్రానికి ఇన్ని పరిశ్రమలు రావడానికి కారణం కేవలం ప్రభుత్వం తీసుకొచ్చిన పారదర్శకమైన, ఆకర్షణీయమైన పాలసీలు, నిబద్ధత గల అనుభవజ్ఞుడైన నాయకత్వం మాత్రమేనని ఎమ్మెల్యే గణబాబు స్పష్టం చేశారు. ఇలాంటి సమర్థ వంతమైన నాయకత్వం మన రాష్ట్రానికి ఉండటం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టమని ఆయన పేర్కొన్నారు.

వైసీపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సులు, తరలివస్తున్న భారీ పరిశ్రమల వల్ల స్థానికంగానే ఉద్యోగాలు వస్తాయనే భరోసా నేడు విద్యార్థులు, యువత, వారి తల్లిదండ్రులలో బలంగా ఏర్పడిందని ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. యువతలో ఇలాంటి ఆశలు చిగురిస్తున్న తరుణంలో, ప్రతిపక్ష వైసీపీ అధినేత



అసత్య ఆరోపణలతో రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. గత వైసీపీ పాలనలో దశాబ్ద కాలంగా రాష్ట్రంలో ఉన్న కంపెనీలు సైతం భయపడి పక్క రాష్ట్రాలకు తరలిపోయాయని ఆరోపించారు. 2023లో విశాఖపట్నంలో ఒక్క సమ్మిట్ మాత్రమే నిర్వహించిన గత ప్రభుత్వం, ఆ ఒప్పందాలలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయో చెప్పలేని పరిస్థితిలో ఉందని ఆయన విమర్శించారు. నేడు కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి ప్రతిష్టాత్మక ఐటీ సంస్థలు రాష్ట్రానికి వస్తుంటే, వాటి భూకేటాయింపులపై కోర్టులకు వెళ్లి అడ్డుకోవాలని చూసిన చరిత్ర వైసీపీదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం, స్థిరమైన పరిపాలన ఉంటేనే పెట్టుబడిదారులు ముందుకు వస్తారని గణబాబు స్పష్టం చేశారు. ఏ పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి, రాష్ట్రానికి ఆదాయం వస్తుందో ఆలోచించే ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం నేడు రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తోందని తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి సమాచారాన్ని చోరీ చేయాల్సిన అవసరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లేదని ఎమ్మెల్యే గణబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న గూగుల్, భారీ డేటా సెంటర్లపై కూడా వైసీపీ నేతలు రాజకీయ విమర్శలు చేయడం తగదన్నారు. తాజా సమ్మిట్లలో రిలయన్స్, గ్రీన్‌కో, క్లీన్‌మ్యాక్స్, మేఘా, కియా, జేఎస్‌డబ్ల్యూ వంటి దిగ్గజ సంస్థలు నేరుగా వచ్చి ఎంఓయూలు చేసుకున్నాయని ఆయన వివరించారు. విశాఖపట్నంలో ఒక స్టీల్ ప్లాంట్ ఉంటేనే ఎంతో అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు ఆర్సెలార్ మిట్టల్ వంటి అత్యంత పెద్ద సంస్థల ద్వారా మరో భారీ స్టీల్ ప్లాంట్ పనులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాల్సింది పోయి, అభివృద్ధిపై బురద చల్లే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు.

కూటమి పాలనకు ప్రజామోదం

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఏకపక్షంగా పట్టం కట్టారని ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. గత 2024 ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసిన ప్రజలు సైతం నేడు ఆలోచనలో పడి, రాష్ట్ర భవిష్యత్తు, తమ పిల్లల ఉజ్వల భవితవ్యం కోసమే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో పబ్లిక్ మాండేట్ ఏ స్థాయిలో ఉందో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు రావాలంటే ఈ ప్రభుత్వమే కొనసాగాలని ప్రజలు బలంగా విశ్వసించి ఓట్లు వేశారని చెప్పారు. వరుస ఓటములతో ఏం చేయాలో తెలియని నిస్సహాయ స్థితిలో ఉన్న వైసీపీ నేతలు, ఏపీకి వస్తున్న పెట్టుబడుల సమాచారాన్ని పక్క రాష్ట్రాల నుంచి చోరీ చేశామంటూ దిగజారుడు విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అయితే, తమిళనాడుకు చెందిన 'గైడెన్స్' సంస్థే స్వయంగా ఆ ఆరోపణలను స్పష్టంగా ఖండించడం వైసీపీ నేతలకు చెంపపెట్టు లాంటిదని రాష్ట్ర ప్రజలంతా చూశారని గణబాబు పేర్కొన్నారు. సమర్థవంతమైన పరిపాలనా దక్షత, అపార అనుభవం కలిగిన నాయకత్వం రాష్ట్రంలో ఉండటం వల్ల, నేడు దేశంలోనే పెట్టుబడిదారులకు అత్యంత సురక్షితమైన ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు లభించిందని ఆయన వివరించారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా అడ్డుకుంటూ, రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న విషప్రచారాన్ని, చర్యలను ప్రజలందరూ నిశితంగా గమనించాలని ఎమ్మెల్యే గణబాబు విజ్ఞప్తి చేశారు.

జెడ్పీ చైర్మన్‌గా రాణించాలి

- పరిటాల శ్రీరామ్‌కు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులు
- బాలయ్యను కలిసి ఆశీర్వాదం తీసుకున్న శ్రీరామ్
- ధర్మవరం మున్సిపల్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరు
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని సూచన

హిందూపురం (చైతన్యరథం): శ్రీసత్యసాయి జిల్లా పరిషత్ ఛైర్మన్ పరిటాల శ్రీరామ్ సోమవారం జిల్లాలో బిజీ బిజీగా పర్యటించారు. ఉదయం హిందూపురంలో ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణతో భేటీ అయ్యారు. హిందూపురంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో శ్రీరామ్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పరిషత్ పీఠాన్ని అధిరోహించిన సందర్భంగా బాలకృష్ణకు పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు అందుకున్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల బలోపేతం, స్థానిక సంస్థల పనితీరుపై ఇరువురు నేతలు కాసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. నూతన బాధ్యతలలో పరిటాల శ్రీరామ్ విజయవంతంగా రాణించాలని బాలకృష్ణ ఆకాంక్షించారు.



అనంతరం ధర్మవరంచేరుకున్న పరిటాల శ్రీరామ్, మున్సిపల్ కార్యాలయంలో జరిగిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఈ వేడుకలో మంత్రి సత్యకుమార్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పరిశే సుధాకర్‌కు, నూతన వార్డు కౌన్సిలర్లందరికీ పరిటాల శ్రీరామ్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ధర్మవరం ఓటర్లు కూటమిపై ఉంచిన విశ్వాసానికి తగినట్లుగా పరిపాలన సాగాలని సూచించారు. పట్టణంలో మౌలికసదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుదలపై కొత్తపాలకవర్గం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లా పరిషత్ నిధుల సహకారంతో ధర్మవరం ప్రాంత ప్రగతికి తనవంతు తోడ్పాటు ఎల్లప్పుడూ అందిస్తానని స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ధర్మవరాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ పురపాలికగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం అనంతరం కూటమిశ్రేణులు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి నూతన జడ్పీ ఛైర్మన్ పరిటాల శ్రీరామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

చైతన్యరథం

కూటమి ప్రభుత్వంలో ప్రగతి పథంలో పల్లెలు

- గ్రామసీమల్లో అభివృద్ధి వెలుగులు
- అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ ధ్యేయం
- జగన్ హయాంలో గ్రామపాలన నిర్వీర్యం, అభివృద్ధి శూన్యం
- మూడు దశల పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి మద్దతుదారుల ఘన విజయం ఖాయం
- జగన్ మాటలు నమ్మి, వైసీపీ స్థానిక నేతలు మోసపోవద్దు.. ఏకగ్రీవాలకు సహకరించాలి
- టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్

అమరావతి (చైతన్యరథం): గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి పనిచేస్తున్న ఎన్డీఏ కూటమికి పంచాయతీ ఎన్నికల్లో మరోసారి ప్రజలు మద్దతుగా నిలవాలని టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26, 29 తేదీలతో పాటు డిసెంబర్ 2న మూడు విడతలుగా జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇటీవల జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో 28 జిల్లా పరిషత్తులకు గాను 27, మొత్తం 659 ఎంపీపీలకు గాను 600కు పైగా స్థానాలను కూటమికి కట్టబెట్టి ప్రజలు తమ విశ్వాసాన్ని చాటుకున్నారని గుర్తుచేశారు.

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగం అభివృద్ధి, మెరుగైన పౌర సేవలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అయితే, రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులకే ఎందుకు ఓటు వేయాలి? వైసీపీ బలపరిచిన అభ్యర్థులను ఎందుకు తిరస్కరించాలి? అనే విషయాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే అభివృద్ధిని ఆకాంక్షించే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత పాలనలో గ్రామీణ ప్రాంతాలు ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని, గ్రామాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓటర్లు తమ నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాజకీయ కక్షలు, వ్యక్తిగత ప్రయోజనాలకు కాకుండా గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే అభ్యర్థులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

జగన్ రెడ్డికి నైతిక హక్కు లేదు

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అప్పసాని రాజేష్ వివరించారు. ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని, నేడు ఆ పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టే నైతికత ఆయనకు లేదని విమర్శించారు. గతంలో మైకు దొరికిన ప్రతిసారీ వార్డు మెంబర్ నుంచి ముఖ్యమంత్రి వరకు 96 శాతం ప్రజాప్రతినిధులు మా పార్టీ నుంచే ఉన్నారని జగన్మోహన్ రెడ్డి చెప్పుకునేవారు. మరి 96 శాతం మంది మీరే ఉన్నప్పుడు, కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్ ద్వారా అందించిన రూ. 9 వేల కోట్ల నిధులను ఎటు దారి మళ్లించారు? ఆ నిధులను విడుదల చేయాలని కోరుతూ మీ సొంత పార్టీకి చెందిన వేలాది మంది సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలే నాటి పంచాయతీరాజ్ ఛాంబర్‌ను, కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నాలు చేసిన విషయం వాస్తవం కాదా? నిధులు అడిగిన సొంత పార్టీ ప్రజాప్రతినిధులపైనే లాఠీఛార్జీలు చేయించిన చరిత్ర మీది. గ్రామాల్లో ఒక మంచినీటి కుళాయి రిపేర్ చేయించాలన్నా, వీధి లైటు మార్చాలన్నా, పారిశుధ్య పనులు చేయించాలన్నా డబ్బులు లేక ఓట్లేసిన ప్రజల ముందు మీ సర్పంచులనే డిఫాల్టర్లుగా, దోషులుగా నిలబెట్టారు. ఇవాళ వైసీపీ తరఫున పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఒక్కసారి ఆనాడు గెలిచిన సర్పంచులను కలిసి వారి ఆవేదనను తెలుసుకోవాలని రాజేష్ సూచించారు.



జగన్‌ను నమ్మి మోసపోవద్దు

2024లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రం నుంచి రావాల్సిన రూ. 4,200 కోట్ల ఫైనాన్స్ కమిషన్ నిధులను నేరుగా పంచాయతీలకు విడుదల చేశాము. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాము. 'పల్లె పండుగ 1.0, 2.0' కార్యక్రమాల ద్వారా ఇప్పటికే వేలాది కోట్ల రూపాయల పనులు పూర్తి చేయగా, ఇటీవలే 'పల్లె పండుగ 3.0' ద్వారా మరో రూ. 11 వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాము. మొత్తంగా సుమారు రూ. 32 వేల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను తీర్చిదిద్దుతున్నాము. ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా కేవలం 880 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు మాత్రమే వేశారు. కానీ, మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు 12,500 కిలోమీటర్ల సీసీ రోడ్లు, అలాగే 19,100 కిలోమీటర్ల బీటీ (బ్లాక్ టాప్) రోడ్ల నిర్మాణం పూర్తి చేశాము. ఈ అభివృద్ధి అంతా గ్రామీణ ప్రజల కళ్ళ ముందు ప్రత్యక్షంగా కనిపిస్తోంది. ఇటీవల జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ప్రజలు వైసీపీ ప్రతిపాదించిన అభ్యర్థులను పూర్తిగా తిరస్కరించారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తుపై జరగకపోయినా, స్థానిక కార్యకర్తలను పోటీ పేరుతో నిలబెట్టి వారిని బలిపశువులను చేయాలని జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారు. అధికారం దక్కిన ఐదేళ్లు గ్రామాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, గ్రామీణ ప్రజల జీవన విధానాన్ని దెబ్బతీసిన నాయకుడిని నమ్మి మోసపోవద్దని వైసీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలకు సూచిస్తున్నాము. గ్రామీణ ఓటర్లందరూ వాస్తవాలను గమనించి, గ్రామాల అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నామని అప్పసాని రాజేష్ పేర్కొన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత

2014-19 మధ్య చంద్రబాబు నాయుడు, నాటి ఇరిగేషన్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఏడాదికి సగటున రూ. 13,600 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. 68 వేల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులను పరుగులెత్తించాము. కానీ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో కేవలం రూ. 22 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి సాగునీటి రంగాన్ని కుదేలు చేశారు.

2021 నవంబర్ 19న సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయి, వందలాది ఎకరాలు ఇసుక మేటలతో నిండిపోతే, 13 రోజుల తర్వాత డిసెంబర్ 2న తీరిగ్గా పరామర్శకు వెళ్లిన చరిత్ర ఆయనది. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు నేతృత్వంలో కేవలం రెండేళ్లలోనే రూ. 24 వేల కోట్లు ఖర్చు చేశాము. రాబోయే మూడేళ్లలో రూ. 39 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాము. ఇన్ని వాస్తవాలు కళ్ల ముందు కనిపిస్తున్నప్పుడు గ్రామీణ ప్రాంత రైతులు, ప్రజలు వైసీపీ అభ్యర్థులను ఎందుకు పరిగణనలోకి తీసుకోవాలి? రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అప్పసాని రాజేష్ విజ్ఞప్తి చేశారు.

వైసీపీ అభ్యర్థులు ఏకగ్రీవాలకు సహకరించాలి

రాబోయే మూడు దశల గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలనే స్థిర నిర్ణయంతో గ్రామీణ ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని, రాష్ట్రంలోని 13,000 పంచాయతీల్లోనూ కూటమి మద్దతుదారులే సర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలవడం ఖాయమని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ తరఫున పోటీ చేయాలనుకుంటున్న, ఇప్పటికే నామినేషన్లు వేస్తున్న అభ్యర్థులు ఒక్కసారి ఆలోచించుకోవాలి. గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి మిమ్మల్ని ఏ విధంగా ఇబ్బంది పెట్టారో గుర్తుంచుకోండి. ప్రస్తుతం ఆయన ఒక 'తీసేసిన తహసీల్దార్, ఊడగొట్టిన నాగలి' వంటి స్థితిలో ఉన్నారు. ఆయన మాటలు విని పోటీలో నిలబడటం వల్ల మీ డబ్బులు వృథా కావడం తప్ప గ్రామాల్లో మీరు చేయగలిగేది ఏమీ లేదు. కాబట్టి వైసీపీ అభ్యర్థులు పోటీ నుంచి విత్ డ్రా చేసుకుని తప్పుకుంటే పంచాయతీలు ఏకగ్రీవమవుతాయి.

మా ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా ఏకగ్రీవమైన మైనర్ పంచాయతీలకు రూ.15 లక్షలు, మధ్యస్థ పంచాయతీలకు రూ.25 లక్షలు, మేజర్ పంచాయతీలకు రూ.50 లక్షల నగదు ప్రోత్సాహకాలు అందుతాయి. మీ వృథా ప్రయాసను ఆపి, గ్రామాలకు ఆ నిధులు అందేలా మార్గం సుగమం చేయాలని సున్నితంగా సలహా ఇస్తున్నాము. 2024లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీ ఛైర్మన్లుగా వైసీపీ హయాంలో గెలిచిన వారే పదవుల్లో ఉన్నారు. అయినప్పటికీ మేము ఎలాంటి రాజకీయ వివక్ష చూపకుండా, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇస్తూ 'పల్లె పండుగ 1.0, 2.0' ద్వారా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు పరుగులెత్తించాము. కానీ గతంలో జగన్మోహన్ రెడ్డి తన పార్టీ కాని వారిని ఎన్ని వేధింపులకు గురిచేశారో ప్రజలందరి కళ్ల ముందే ఉంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన డ్వాక్రా వ్యవస్థ ద్వారా నేడు 90 లక్షల మందికి పైగా మహిళలు ఆర్థిక సాధికారత సాధించి తమ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. గడిచిన 30 ఏళ్లలో గ్రామీణ మహిళల్లో వచ్చిన ఈ చైతన్యానికి చంద్రబాబే ప్రధాన కారణం. మరోవైపు గ్రామాల్లో మెరుగుపడుతున్న మౌలిక సదుపాయాలు, 'మన మిత్ర' యాప్ ద్వారా ప్రజలకు సులభంగా అందుతున్న పౌర సేవలను చూసి మహిళలు, రైతులు, చేతివృత్తుల వారంతా కూటమి వైపే మొగ్గు చూపుతున్నారు.

ఈ నెల 26, 29 తేదీలు, డిసెంబర్ 2న జరిగే మూడు విడతల ఎన్నికల్లోనూ ఓటర్లు ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించాలని అప్పసాని రాజేష్ విజ్ఞప్తి చేశారు.

జగన్ రెడ్డిని గ్రామీణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులు, భూహక్కుల భద్రత, పారిశుధ్యం వంటి అంశాల్లో గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని రాజేష్ వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజల జీవనం భూమితో పెనవేసుకుని ఉంటుందని, రైతులు, రైతు కూలీలు, కులవృత్తుల వారి సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికలకు ముందు రూ. 3 వేల కోట్లతో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ఏర్పాటు చేసి ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ ఐదేళ్ల పాలనలో కేవలం రూ. 800 కోట్లు (ఏడాదికి సగటున రూ. 160 కోట్లు) మాత్రమే ఖర్చు చేశారు. అదే మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే ఉల్లి, పొగాకు, కోకో, మామిడి రైతులకు గిట్టుబాటు ధర రాని సమయంలో తక్షణమే స్పందించి రూ. 1,200 కోట్లు (ఏడాదికి సగటున రూ. 600 కోట్లు) ఖర్చు చేసి రైతులకు అండగా నిలిచింది. ఉల్లి రైతులకు హెక్టారుకు రూ. 50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాము. పొగాకు రైతులకు రూ. 350 కోట్లతో ప్రభుత్వమే అదనపు ధర చెల్లించి కొనుగోలు చేసింది. మామిడికి కిలోకు రూ. 4 అదనపు ధర చెల్లించడంతో పాటు కోకోను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకుంది. అంతేకాకుండా, గత ప్రభుత్వం 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన'కు రాష్ట్ర వాటా మార్జిన్ మనీ చెల్లించకుండా పంట బీమా వ్యవస్థనే నిర్వీర్యం చేసింది. ప్రతి ఇంటి నుంచి నెలకు రూ. 60 చొప్పున చెత్త పన్ను వసూలు చేసిన జగన్మోహన్ రెడ్డి, పన్ను వసూలు చేశారే తప్ప చెత్తను మాత్రం తొలగించలేదు. ఖజానాలో వేల కోట్ల లోటు బడ్జెట్, లక్షల కోట్ల అప్పులతో పాటు 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మా ప్రభుత్వానికి వారసత్వంగా మిగిల్చారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలపై భారంగా మారిన చెత్త పన్నును రద్దు చేయడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన 85 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేసి పారిశుధ్యాన్ని మెరుగుపరిచాము. ఐదేళ్ల కాలానికి మాత్రమే ఎన్నికైన ముఖ్యమంత్రి అయి ఉండి, శాశ్వతంగా ఉండే ప్రభుత్వ సర్వే రికార్డులు, రైతుల పట్టాదారు పాసు పుస్తకాలు, చివరికి ప్రజల వ్యక్తిగత ఆస్తుల సరిహద్దు రాళ్లపైనా తన బొమ్మలు వేయించుకోవడానికి రూ. 700 కోట్ల ప్రజాధనాన్ని జగన్మోహన్ రెడ్డి వృథా చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో 'డిస్ప్యూట్ రిజిస్టర్' పెట్టి ప్రజల ఆస్తులను హరించే కుట్రకు తెరలేపారు. మా ప్రభుత్వం రాగానే ఆ చట్టాన్ని రద్దు చేశాము. రైతుల మనసుల్లో భయాన్ని తొలగిస్తూ, ఇప్పటివరకు 33 లక్షల పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వ రాజముద్రతో పంపిణీ చేశాము. త్వరలోనే మరో 60-65 లక్షల పాసు పుస్తకాలను అందించ బోతున్నాము. సరిహద్దు రాళ్లపై ఉన్న బొమ్మలను కూడా తొలగించి ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించామని అప్పసాని రాజేష్ వివరించారు.

రాష్ట్రవ్యాప్త ఎన్నికల ఫలితాలు...

రాజమహేంద్రవరంలోనూ పునరావృతం కావాలి

- అట్టడుగు వర్గాలకు అత్యున్నత గౌరవం.. కమలం గుర్తుకు ఓటేసి దళిత మహిళ రేలంగి శ్రీదేవిని మేయర్‌గా గెలిపించాలి
- కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకూ అండగా నిలవాలి
- ప్రజలకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపు
- నగరంలో కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ
- పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, ఎన్నికల సమన్వయకర్త దేవినేని ఉమామహేశ్వరరావు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమహేంద్రవరం మహానగర అభివృద్ధికి కూటమి గెలుపు కీలకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ ఎన్నికల్లో కూటమి బలపరిచిన బీజేపీ మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవిని, కూటమి పార్టీల తరఫున కార్పొరేటర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం స్థానిక మెయిన్ రోడ్‌లోని డీలక్స్ సెంటర్ నుండి చారిత్రాత్మక కోటగుమ్మం వరకు సాగిన కూటమి నిర్వహించిన భారీ ర్యాలీలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కోటగుమ్మం సెంటర్ వద్ద జరిగిన సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ..రాజరాజనరేంద్రుడు పాలించిన రాజమహేంద్రవరంలో కోటగుమ్మం సెంటర్‌కు ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉందని, నాటి నుండి ఇక్కడ రాజకీయ సభ జరిగితేనే దానికి సార్థకత చేకూరుతుందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇప్పటికే జరిగిన మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, జెడ్పీపీ ఎన్నికల్లో కూటమి నూటికి నూరు శాతం స్ట్రైక్ రేట్ సాధించిందని, అదే స్ఫూర్తిని రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.

72 వార్డుల విస్తరణ తర్వాత తొలి కీలక ఎన్నికలు

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థను 72 వార్డులకు విస్తరించిన తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవేనని, వీటిని ప్రజలు ఎంతో కీలకమైనవిగా భావించాలని మంత్రి దుర్గేష్ సూచించారు. రూరల్ ప్రాంతాలు కూడా అర్బన్‌లో కలవడం వల్ల రాజమహేంద్రవరం ఒక మహా నగరంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా కూటమి మేయర్ అభ్యర్థిగా ఒక దళిత మహిళ అయిన రేలంగి శ్రీదేవిని నిలబెట్టడం ద్వారా అట్టడుగు వర్గాలకు అత్యున్నత గౌరవం కల్పించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పార్టీ విధానాలను ప్రజాబాహుళ్యంలోకి విరివిగా తీసుకెళ్లిన ఒక సామాన్యురాలికి మేయర్ పీఠం అందించే ఘనత కూటమికే దక్కిందని కొనియాడారు. కమలం గుర్తుపై ఓటు వేసి శ్రీదేవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల నాయకత్వంలో గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులు పెడుతోందని మంత్రి దుర్గేష్ వివరించారు. కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు చిట్టచివరి పేదవాడికి అందాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అధికారంలో ఉండటం ఎంతో అవసరమని అన్నారు. మంగళవారంతో ప్రచార హోరు ముగుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26న పోలింగ్ బూత్‌కు వెళ్లే ముందు ఒక్కసారి మీ కుటుంబ భవిష్యత్తును, మన నగర ప్రగతిని గుర్తుచేసుకోవాలని సూచించారు..ప్రతి గుండె చప్పుడులో రాజమహేంద్రవరం అభివృద్ధి ఆకాంక్ష ప్రతిధ్వనించాలన్నారు. కోటగుమ్మం సాక్షిగా చెబుతున్నాను.. మనం వేసే ప్రతి ఓటు మన నగర తలరాతను మార్చే ఒక వజ్రాయుధం కావాలని మంత్రి దుర్గేష్ భావోద్వేగ ప్రసంగం చేశారు.

రాష్ట్రంలో కూటమి విజయదుందుభి మోగిస్తున్న నేపథ్యంలో రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికల్లో వివిధ వార్డుల్లో పోటీ చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు సైకిల్, గాజు గ్లాసు, కమలం గుర్తులపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. తద్వారా రాజమహేంద్రవరాన్ని సుందరమైన, శాంతియుత నగరంగా తీర్చిదిద్దే అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

ఈ ర్యాలీలో రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ మంత్రి, ఎన్నికల సమన్వయకర్త దేవినేని ఉమామహేశ్వర రావుతో పాటు పలువురు కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్వాంటం విప్లవానికి ఆంధ్రప్రదేశ్ వేదిక

సరిగ్గా పాతికేళ్ల నాడు ఒక దార్శనికుడి ఆలోచన తెలుగు నేల ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చేసింది. నేడు అలాంటిదే మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. నాడు సాఫ్ట్‌వేర్ విప్లవానికి హైదరాబాద్ చిరునామాగా మారితే నేడు అంతకుమించిన 'క్వాంటం సాంకేతిక విప్లవానికి' అమరావతి లాంచ్ అయ్యింది. కాలం మారింది... సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రపంచం ఇప్పుడు 'క్వాంటం', 'ఏఐ' అనే రెండు శక్తివంతమైన రెక్కలతో ఎగరడానికి సిద్ధమైంది. మొన్నటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐటీ యుగం నుంచి నేడు 'క్వాంటం కంప్యూటింగ్', 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) శకంలోకి మానవాళి మారుతున్న పరిణామాలను ముందుగానే గుర్తించి అమరావతిని క్వాంటం సాంకేతికతకు కేంద్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించడం సీఎం చంద్రబాబు దార్శనిక ఆలోచనలకు నిదర్శనం. కాలంతో పాటు మారే సాంకేతికతను అందిపుచ్చుకోవడమే కాదు రేపటి సాంకేతిక ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లడమే నిజమైన దార్శనికత. ఆ దిశగా అమరావతిలో పడుతున్న ప్రతి అడుగూ నవ్యాంధ్ర భవిష్యత్తుకు పెట్టుబడి. రాజధాని అమరావతిని దేశానికే 'క్వాంటం వ్యాలీ'గా తీర్చిదిద్దాలన్న సీఎం చంద్రబాబు దార్శనికతకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ (ఎంఈఐటీవై) ఆధ్వర్యంలోని 'నీలిట్' డీమ్డ్ విశ్వవిద్యాలయ క్యాంపస్ ఏర్పాటుతో బలమైన పునాది పడింది. గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నీలిట్ తాత్కాలిక క్యాంపస్‌ను ప్రారంభించడం సాధారణ విద్యా సంస్థ ఏర్పాటు కాదు. ప్రపంచంలోనే క్వాంటం కంప్యూటింగ్, ఏఐ రంగాలకు ప్రత్యేకంగా ఏర్పాటైన తొలి క్యాంపస్‌గా ఇది చరిత్ర సృష్టించనున్నది. ఢిల్లీలో జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్' సమ్మిట్‌లో కుదిరిన అవగాహన ఒప్పందం, ఇంత త్వరగా కార్యరూపం దాల్చడం చంద్రబాబు పాలనా దక్షతకు నిదర్శనం. ఒకప్పుడు పారిశ్రామిక విప్లవం కొన్ని దేశాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చగా... ఆ తర్వాత వచ్చిన సమాచార సాంకేతిక విప్లవం ప్రపంచ ఆర్థిక వ్యవస్థనే కొత్త మలుపు తిప్పింది. ఇప్పుడు ప్రపంచం మరో మహత్తర సాంకేతిక పరివర్తనకు సిద్ధమైంది. అదే క్వాంటం సాంకేతిక విప్లవం.ఈ విప్లవం రానున్న దశాబ్దాల్లో శాస్త్రసాంకేతిక రంగాన్నే కాదు. వైద్యం, రక్షణ, అంతరిక్ష పరిశోధనలు, ఔషధ తయారీ, సమాచార భద్రత, ఆర్థిక, వ్యవసాయ రంగాల స్వరూపాన్నే మార్చబోతోంది. ఇలాంటి కీలక తరుణంలో ఆంధ్రప్రదేశ్ కేవలం సాంకేతిక మార్పులను స్వీకరించే రాష్ట్రంగా కాకుండా వాటిని సృష్టించే శక్తిగా ఎదగాలన్న సంకల్పంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు అడుగులు వేయడం అత్యంత దూరదృష్టితో కూడిన నిర్ణయం.

మేధో సంపత్తికి కొత్త చిరునామా

రాజధాని అమరావతిని అంతర్జాతీయ క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దడం అంటే ఇది ఒక పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయడానికో, కొన్ని సాంకేతిక సంస్థలను తీసుకురావడానికో పరిమితమైన ప్రయత్నం కాదు. భవిష్యత్తు ప్రపంచాన్ని నడిపించబోయే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక స్థానం కల్పించాలన్న మహత్తర ఆశయం, మౌలిక వసతుల అభివృద్ధితో పాటు జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని, ఆవిష్కరణలను రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ప్రధాన చోదకశక్తులుగా మార్చాలన్న ఆలోచన ఇందులో బలంగా కనిపిస్తోంది. నాడు హైదరాబాద్ ఐటీ రంగంలో సాధించిన విజయాన్ని ప్రపంచం గుర్తించింది. ఇప్పుడు అమరావతి క్వాంటం సాంకేతికతలో అంతర్జాతీయ గుర్తింపు పొందాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష. ఐటీ విప్లవం హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిపెడితే... క్వాంటం విప్లవం అమరావతికి అంతకంటే ఉన్నతమైన అవకాశాలను అందించగలదని సాంకేతికరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాజధానిలో అంతర్జాతీయ స్థాయి విద్యా, పరిశోధనా సంస్థలు, యువతకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలు... ఈ మూడింటి సమన్వయమే నవ్యాంధ్ర ప్రగతికి అసలైన పునాది కావాలని, భవిష్యత్తులో ప్రపంచ దేశాలు క్వాంటం సాంకేతికత కోసం పోటీపడుతున్న ఆ పోటీలో ఆంధ్రప్రదేశ్ కూడా కీలక పాత్ర పోషించాలన్నదే సీఎం చంద్రబాబు ప్రయత్నం వెనుక ఉన్న అసలు ఆశయం కూడా. అమరావతిలో క్వాంటం విప్లవానికి బాటలు వేయడం అంటే యువత భవిష్యత్తుకు వేసే విజ్ఞాన పునాది. అదే స్వర్ణాంధ్రప్రదేశ్ స్వప్నానికి సాంకేతిక శక్తి. అదే రేపటి తరాలకు అందించే నిజమైన అభివృద్ధి కాగలదు.

యువతకు అపార అవకాశాలు

రూ.47కోట్లతో నాలుగు అత్యాధునిక ప్రయోగశాలల ఏర్పాటు ప్రపంచంలోని ప్రముఖ సాంకేతిక సంస్థలు ఉపయోగించే పరికరాలు, సాఫ్ట్‌వేర్‌పై మన విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రయోగాలు చేసే అవకాశం లభించడం చిన్న విషయం కాదు. పుస్తకాల్లో చదివిన పరిజ్ఞానాన్ని ప్రయోగశాలల్లో ఆచరణలో పెట్టగలిగినప్పుడే విద్యార్థుల్లో ఆవిష్కరణ సామర్థ్యం పెరుగుతుంది. క్వాంటం, ఏఐ, డేటా సైన్స్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, బ్లాక్‌చైన్, సెమీ కండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్టింగ్, ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో శిక్షణ అందించడం ద్వారా రాష్ట్ర యువతకు భవిష్యత్తు ఉద్యోగ మార్కెట్‌లో పోటీపడే సామర్థ్యం పెరుగుతుంది. మూడు నెలల్లో ప్రారంభం కానున్న స్వల్పకాలిక అడ్వాన్స్‌డ్ సర్టిఫికెట్ కోర్సులు, ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాలు రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల ప్రతిభావంతులకు సైతం కొత్త ద్వారాలు తెరవనున్నాయి. ఇది పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించే ప్రయత్నమే. ఈ దిశగా అమరావతిలోని నిడమర్రు వద్ద 8.5 ఎకరాల భూమిని కేటాయించడం, రూ.730.70 కోట్లతో నిర్మించనున్న శాశ్వత క్యాంపస్ అమరావతి సాంకేతిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చనుంది. రాబోయే ఐదేళ్లలో 8,250 మందికి అత్యున్నత స్థాయి శిక్షణ యువతకు గొప్ప అవకాశంగా మారనుంది. యువతకు ఉద్యోగాలు లభించడమే కాకుండా, పరిశోధకులుగా, శాస్త్రవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశాలు లభిస్తాయి.

రాయలసీమకు విస్తరణ

ప్రపంచ పోటీని తట్టుకునే మానవ వనరులను ఇక్కడే తయారు చేసే అవకాశం కలుగుతోంది. అంతేకాదు 'నీలిట్' కార్యకలాపాలను అమరావతికే పరిమితం కాకుండా తిరుపతికి కూడా విస్తరించడం. 3 ఎకరాల భూమి కేటాయింపునకు ఎన్వోసీ జారీ కావడం ద్వారా రాయలసీమ ప్రాంతంలోనూ ఎలక్ట్రానిక్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, సెమీ కండక్టర్ రంగాలకు సంబంధించిన నైపుణ్యాభివృద్ధికి మార్గం సుగమం చెయ్యనున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులకూ అత్యాధునిక సాంకేతిక విద్యను అందుబాటులోకి వచ్చినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి వంటి ప్రాంతాలను వాటి సామర్థ్యాలకు అనుగుణంగా సాంకేతిక, పారిశ్రామిక, విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేయగలిగితే ఆంధ్రప్రదేశ్‌కు బహుముఖ ఆర్థిక బలం చేకూరుతుంది. నాడు హైదరాబాద్‌కు ఐటీ కీర్తిని తెచ్చిపెట్టిన దార్శనికత, నేడు అమరావతికి 'క్వాంటం వ్యాలీ' కిరీటాన్ని తొడగబోతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పడిన ఈ అడుగు... మన యువతను కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, ప్రపంచ సాంకేతిక రంగాన్ని శాసించే ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దాలని... 'మేడ్ ఇన్ ఆంధ్రా' మేధస్సు ప్రపంచ వేదికపై సగర్వంగా నిలవాలని, ఆధునిక భారత సాంకేతిక ప్రస్థానంలో అమరావతి ఒక చెరగని మైలురాయిగా నిలవాలని, రాబోయే తరాలకు 'స్వర్ణాంధ్ర' ఫలాలను అందించాలని ఆశిద్దాం.

- నీరుకొండ ప్రసాద్

జోన్ - 1

(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

చైతన్యరథం

విశాఖ నగర పాలక సంస్థ కార్పొరేటర్ల ప్రమాణస్వీకారం



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ మహా నగర పాలక సంస్థ కార్పొరేటర్లుగా ఎన్నికైన వారితో కలెక్టర్, ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ ప్రమాణం చేయించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్లో సోమవారం కార్పొరేటర్లతో ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఉప మేయర్గా జనసేన 37వ వార్డు కార్పొరేటర్ పందిరి వెంకటశివ ప్రసాద్ను ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రతిపాదించగా.. ఎంపీ శ్రీభరత్ బలపరిచారు. వైకాపా నుంచి ఎవరూ పోటీ చేయకపోవడంతో ఉప మేయర్ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు కలెక్టర్ ప్రకటించారు.

నగరాభివృద్ధిలో జీవీఎంసీది కీలక బాధ్యత

కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లకు విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శుభాకాంక్షలు తెలిపారు. నగరం అభివృద్ధిలో జీవీఎంసీది కీలక బాధ్యత అని అన్నారు. నూతన కార్పొరేటర్లు ప్రజలకు సేవలందించాలని, స్థానిక సమస్యలు పరిష్కరించేలా అడుగులు వేయాలన్నారు.

దేశంలో స్వచ్ఛ సర్వేక్షణలో మొదటి స్థానంలో నిలిచాం

జనసేన తరపున డిప్యూటీ మేయర్గా శివప్రసాద్, కార్పొరేటర్లకు విశాఖ ఎంపీ శ్రీభరత్ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో స్వచ్ఛ సర్వేక్షణలో మొదటి స్థానంలో నిలిచామని ఇక నగర రోడ్లు, పార్కులు అభివృద్ధిపై దృష్టిపెట్టాలని భరత్ తెలిపారు.

విశాఖ నగర మేయర్ ముక్కా శ్రావణిని పరామర్శించిన మంత్రి లోకేష్



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం నగర మేయర్ ముక్కా శ్రావణి, కుటుంబ సభ్యులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం పరామర్శించారు. ఆమె తండ్రి, టీడీపీ నేత ముక్కా ముత్యాలనాయుడు శుక్రవారం మృతిచెందారు. ఈ నేపథ్యంలో విశాఖలోని ఆమె నివాసానికి వెళ్లిన మంత్రి లోకేష్.. ముక్కా శ్రావణి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముత్యాల నాయుడు చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. కార్పొరేటర్గా, టీడీపీ నేతగా, విశాఖ జిల్లా పార్టీ బీసీ విభాగం ఉపాధ్యక్షుడిగా ముత్యాలనాయుడు ప్రజలకు, పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని చెప్పారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి లోకేష్ వెంట ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడె పట్టాభిరాం, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ గండి బాబ్జి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

కూటమి విజయం ఖాయం, గుడివాడ పూర్వ వైభవం తీసుకొస్తా

● చివరి దశకు చేరిన గుడివాడ మున్సిపల్ ప్రచారం... 41 వార్డుల్లో పూర్తి చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో గుడివాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థులు ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది.కూటమి శ్రేణుల ఉత్సాహం, జన నీరాజనాల మధ్య కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఇప్పటికే ఎమ్మెల్యే రాము గుడివాడలోని 41వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేశారు. ఏపీ ఎస్డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కూటమి నేతలతో కలిసి సోమవారం ఉదయం పట్టణంలోని 47, 46, 45, 44, 42 వార్డుల పరిధిలోని నాగవరప్పాడు, పోలీస్ కాలనీ, ఏలూరు రోడ్డు, కాలువగట్టు రోడ్డు, జీవీఆర్ స్ట్రీట్ ఏరియా, నీలమహల్ రోడ్డు, టైలరింగ్ స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో ప్రజలతో మమేకమవుతూ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి వార్డులో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న కార్యకర్తలతో సరదాగా మాట్లాడుతూ ఎమ్మెల్యే రాము ముందుకు సాగారు. ఈ సందర్భంగా రెండు ఓట్లు కూటమి అభ్యర్థులకు వేసి చైర్మన్ గా మరీదు కరుణ, కౌన్సిలర్లుగా కూటమి అభ్యర్థులు మెరుగుమాల శివరామకృష్ణ, పెద్దిబోయిన వెంకటేశ్వరరావు, మర్మని స్వాతి, కొత్త సుబ్బారావు, కొత్త జ్యోతి కుమారిలను భారీ మెజారిటీలతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 42వ వార్డు ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము కూటమి నాయకుల సమక్షంలో సీనియర్ వైసీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి గగారిన్, ఆయన కుమార్తె వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న డాక్టర్ సింగిరెడ్డి ఆమని దుర్గ టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారిద్దరికీ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే రాము టీడీపీలోకి ఆహ్వానించారు. గుడివాడ అభివృద్ధి కూటమి ద్వారానే సాధ్యమని భావించి తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ నుండి విరమించుకుంటున్నానని డాక్టర్ ఆమని దుర్గ అన్నారు. సన్నిహితులు, అభిమానులు కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న తాను ఎందరో నాయకులను చూశానని, కానీ రాము లాంటి ప్రజల కోసం ఆలోచించే వ్యక్తులు అరుదుగా ఉంటారని సింగిరెడ్డి గగారిన్ అన్నారు. గుడివాడ మీద ప్రేమతో రాము చేస్తున్న అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే అవకాశం రావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎమ్మెల్యే రాముకు వాడవాడలా ప్రజానీకం వివిధ రూపాల్లో బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలికారు. అందరికీ చిరునవ్వుతో అభివాదాలు చేస్తూ ఎమ్మెల్యే రాము ప్రచారాన్ని కొనసాగించారు.

విజయనగరం అభివృద్ధికి మరో ముందడుగు



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం మున్సిపాలిటీ చైర్మన్గా అవనాపు భార్గవి, వైస్ చైర్మన్గా ప్రసాదుల రజని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొని నూతన చైర్మన్, వైస్ చైర్మన్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విజయనగరం నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నూతన పాలకవర్గం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత అభివృద్ధి సాధించాలని కోరారు.

రాజాంలో కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి విజయానికి ఎంపీ కలిశెట్టి ప్రచారం



రాజాం (చైతన్యరథం): రాజాం మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి బేరు సౌజన్య లత విజయాన్ని కాంక్షిస్తూ విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు రాజాం పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రులు నాదెండ్ల మనోహర్ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్, స్థానిక ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మజ్జి శ్రీనివాసరావు, ఏపీ తూర్పు కాపు చైర్మన్ పాలవలస యశస్విని, జనసేన నాయకులు కొరకాని రవి ఇతర కూటమి నాయకులతో కలిసి ప్రచార సభలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, కూటమి అభ్యర్థి బేరు సౌజన్య విజయానికి ప్రజల మద్దతు కోరారు.

బంగాళాఖాతంలో ద్రోణి ఎఫెక్ట్... ఏపీలో వర్షాలు కురిసే అవకాశం



విశాఖపట్నం (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో వాతావరణంలో కీలక మార్పులు వస్తున్నాయి. బంగాళాఖాతంలో ద్రోణి ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, బంగాళాఖాతంలో రెండు తుఫాన్ల ముప్పు పొంచి ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నెలాఖరు.. డిసెంబర్ రెండో వారంలో ఇవి ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా, తెలంగాణలో చలి తీవ్రత పెరుగుతోంది. తెల్లవారుజామున కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోతున్నాయి. ఈ సమయంలో ఐఎండీ కీలక సూచనలు చేసింది. నైరుతి బంగాళాఖాతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు సముద్ర మట్టానికి సుమారు 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. ఈ ప్రభావంతో నేడు (మంగళవారం) నుంచి రెండు రోజుల పాటు (23, 24) తేదీల్లో కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ ప్రాంతాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా.. బంగాళాఖాతంలో మరో రెండు తుఫాన్ల ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నెలాఖరుకు దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. పొంచి ఉన్న రెండు తుఫాన్లు ఇది బలపడి తుఫాన్గా మారి వచ్చే నెల నాలుగో తేదీ తరువాత శ్రీలంక, దక్షిణ తమిళనాడు దిశగా రానున్నదాని అంచనా వేసారు. అదే విధంగా డిసెంబర్ రెండో వారంలో మరో తుఫాను వచ్చే అవకాశం ఉందని.. దాని గురించి ఇంకా స్పష్టత రావాల్సి ఉందని వెల్లడించారు. కాగా.. తెలంగాణలో కొన్ని రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలోని సత్వార్లో 9.6 డిగ్రీలు, కోహీర్లో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైంది. మారెడ్డి జిల్లా డోంగ్లిలో 10.5 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా బషీరాబాద్, ధారూర్ ప్రాంతాల్లో 11 డిగ్రీల వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా.. ఎల్నినో పరిస్థితులు వచ్చే ఏడాది మార్చి తర్వాత బలహీనపడే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. దీంతో 2027 నైరుతి రుతుపవనాలకు అనుకూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

మేయర్గా అవనాపు భార్గవి బాధ్యతల స్వీకరణ



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం నగర పాలక సంస్థ సమావేశ భవనంలో సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, కమిషనర్ బాలస్వామి ఆధ్వర్యంలో మేయర్గా అవనాపు భార్గవి, డిప్యూటీ మేయర్గా ప్రసాదుల రజనీలు ప్రమాణస్వీకారం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని మేయర్ భార్గవి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందిస్తానని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని భార్గవి చెప్పారు. మేయర్ పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని ప్రకటించారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, జిల్లా స్థానిక ఎన్నికల సాధారణ పరిశీలకులు తేజ్ భరత్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు వారి ఆత్మగౌరవం: తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం మరియు వారి రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పునాదులను కాపాడటం ప్రధాన లక్ష్యాలుగా 1982 మార్చి 29న పార్టీ స్థాపించబడింది

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో చింతమనేని



దెందులూరు నియోజకవర్గ పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లకు నేటితో గడువు ముగియనున్న నేపథ్యంలో, చివరి రోజు మిగిలిన గ్రామాల్లో కూటమి తరఫున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అభ్యర్థుల వెంట ఉండి

దెందులూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు. ఏలూరు జిల్లా

నామినేషన్ ప్రక్రియను పర్యవేక్షిస్తూ, అభ్యర్థులకు తమ మద్దతు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కూటమి శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వతంత్రులకు ఓటు వేస్తే అభివృద్ధికి ఆటంకం

●కూటమి అభ్యర్థుల గెలుపుతోనే వార్డు సమస్యల పరిష్కారం

●మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైన&పాలకొల్లు పట్టణ సమగ్ర అభివృద్ధితో పాటు ప్రతి వార్డులో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారం కూటమి చైర్ పర్సన్, కౌన్సిలర్లతోనే సాధ్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలోని 8, 21, 23, 28 వార్డుల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి ఆబోతుల ఉషారాణి, ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోనూ ప్రజలకు అవసరమైన పనులు చేస్తున్నామని మంత్రి వివరించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నాయకులు అభివృద్ధిని, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పదవులు అనుభవించారని విమర్శించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి, అభివృద్ధికి అండగా నిలిచే కూటమి అభ్యర్థులను ఏకపక్షంగా గెలిపించాలని కోరారు.

ప్రచారంలో ప్రతి ఇంటి వద్ద ప్రజలు మంత్రి నిమ్మల రామానాయుడిని ఆప్యాయంగా పలకరించి, తమ ఓటు కూటమికే వేస్తామని భరోసా ఇచ్చారు. మంత్రి కూడా ప్రజల స్థానిక, వ్యక్తిగత సమస్యలను ఆలకించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెండున్నరేళ్లలో పాలకొల్లు నియోజకవర్గంలో రూ.1,275 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి మేలు చేసే కుటుంబం కూటమి అని పేర్కొన్నారు. పాలకొల్లు పట్టణాన్ని అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. విజ్జేశ్వరం నుంచి నేరుగా పైపులైన్ ద్వారా ఏడాది పొడవునా, వేసవిలోనూ సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.200 కోట్లతో పైప్లైన్ పనులు జరుగుతున్నాయన్నారు.

రూ.18కోట్లతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం

వందేళ్లుగా పట్టణ ప్రజలను ఇబ్బంది పెడుతున్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.5 కోట్లతో తడి, పొడి చెత్తను వేరు చేసి ప్రాసెస్ చేసే ప్లాంట్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. మురుగునీటిని శుద్ధి చేసి కాలువల్లోకి విడుదల చేసేందుకు మూడు ప్రాంతాల్లో రూ.18 కోట్లతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్మించనున్నట్లు తెలిపారు.

వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేలా రూ.7.5 కోట్లతో సుందరీకరించడంతో పాటు, రూ.24 కోట్లతో నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. టిడ్కో ఇళ్లలో చివరి లబ్ధిదారుడికి కూడా ఈ ఏడాదిలోనే ఇల్లు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. టిడ్కో ప్రాంతంలో రూ.1.5 కోట్లతో రైతు బజారు, రూ.3 కోట్లతో ఎలిమెంటరీ పాఠశాల, అంగన్వాడీ, రూ.7 కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టి గ్రేటర్ కమ్యూనిటీగా తీర్చిదిద్దనున్నట్లు వివరించారు.

పెద్ద ఎత్తున మౌలిక అవసరాలు .....

విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు లంకలకోడేరులో రూ.160 కోట్లతో 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. విలీన గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్లు, రోడ్ల సమస్యల పరిష్కారంతో పాటు పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.145 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు.

దోమలు, పాములు, దుర్వాసన, మురికితో ప్రజలకు ఇబ్బందిగా ఉన్న రిజర్వు స్థలాలను ప్రతి రెండు, మూడు వార్డులకు ఒకటి చొప్పున రూ.16 కోట్లతో ఆహ్లాదకరమైన పార్కులుగా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. పాలకొల్లును రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన ఆకాంక్ష అని తెలిపారు. కూటమి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన తూర్పు కాపు మహిళ, ఉన్నత విద్యావంతురాలు ఆబోతుల ఉషారాణిని ఎంపిక చేసినట్లు మంత్రి తెలిపారు.

కూటమి పాలనలోనే మైనారిటీల అభ్యున్నతి: ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచే మైనారిటీల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ స్పష్టం చేశారు. నరసరావుపేట మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని మైనారిటీ సోదరులతో కూటమి నాయకులు ప్రత్యేక ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ, నసీర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని, కూటమి ప్రభుత్వం మైనారిటీల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరు, ఉర్దూ పాఠశాలల బలోపేతం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ వంటి ఎన్నో కీలక నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుందని వివరించారు. నరసరావుపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మునిసిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మైనారిటీ కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. మునిసిపాలిటీలో అవినీతి రహిత, పారదర్శక పాలన అందాలంటే కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మైనారిటీల పక్షపాతి అని పేర్కొన్నారు. దుల్హన్ పథకం పునరుద్ధరణ, ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనాల పెంపు వంటి సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేశారు. మైనారిటీల భద్రత, గౌరవానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో మైనారిటీలంతా ఏకతాటిపై నిలిచి కూటమికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు



బాపట్ల (చైతన్యరథం): మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1,2,3వ వార్డులలో కూటమి అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు, కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ కుమార్, బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ స్థానిక వార్డులలో పర్యటించారు. వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ కూటమి మేనిఫెస్టోను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా జయ ప్రకాష్ నారాయణ, వార్డుల కౌన్సిలర్ అభ్యర్థి ,కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలు కొట్టుకుచావాలన్న లక్ష్యంతో జగన్ ఎన్నికల్లో హింసను ప్రేరేపించాడు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): 48 వార్డులకు గాను, 46 స్థానాల్లోకూటమి అభ్యర్థుల్ని గెలిపించిన పట్టణ ప్రజలు మాపై పెద్ద బాధ్యత ఉంచారని, పట్టణాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపాలిటీ నూతన కార్యవర్గం ఇకపై నిబద్ధతతో పనిచేస్తుందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చిలకలూరిపేట చరిత్రలో ఎన్నడూ లేనంతగా కూటమి శ్రేణులు కష్టపడి చరిత్ర మెచ్చే భారీ విజయం సాధించారని, రికార్డుస్థాయిలో కౌన్సిలర్లను గెలవడం, నిజంగా ప్రజావిజయమేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. సోమవారం చిలకలూరిపేట మున్సిపాలిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. తొలుత ఎమ్మెల్యే ప్రత్తిపాటి నివాసం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కూటమి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఎన్నికల్లో గెలవలేమని తెలిసీ.. రాష్ట్రంలో చిచ్చు పెట్టాలన్న దురాలోచనతోనే బరిలో నిలిచారు

24 ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పుతో దిక్కుతోచని స్థితిలో పడిపోయిన గొడ్డలిపార్టీ, ప్రజల్లో తమ ఉనికిని కాపాడుకునేందుకు సోషల్ మీడియాలో వీరంగం వేస్తోందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాకు మాత్రమే పరిమితమైన వైసీపీ నాయకులు, ప్రజలకు దూరంగా, ప్రచారానికి దగ్గరగా కాలక్షేపం చేస్తున్నారన్నారు. ప్రజలు తమను గెలిపించరని తెలిసీ.. కేవలం రాష్ట్రంలో చిచ్చు పెట్టాలన్న ఏకైక దురాలోచనతోనే వైసీపీ ఎన్నికల బరిలో నిలిచిందని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు.

వైసీపీ రాజకీయమంతా రీల్స్.. మీమ్స్ కే పరిమితం

స్థానిక వైసీపీ నాయకులు ఐదేళ్లు నియోజకవర్గాన్ని దోచేసి, ప్రజల జీవితాలతో ఆటలాడుకున్నారని, ప్రశాంతమైన నియోజకవర్గంలో కొత్త విష సంస్కృతి తీసుకొచ్చారని ప్రత్తిపాటి మండిపడ్డారు. రాజకీయ ప్రతిష్ట పెంచుకోవాలి.. తమ అధినేత మెప్పు పొందాలన్న ఆలోచన తప్ప.. వారికి ప్రజల సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధిపై ఏమాత్రం అవగాహన లేదన్నారు. వారి రాజకీయమంతా రీల్స్, మీమ్స్ కే పరిమితమని, ఈ వాస్తవాన్ని పేట ప్రజలు గ్రహించారు కనుకే.. వారి సానుభూతి డ్రామాలు రక్తికట్టలేదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిని కొనసాగిద్దాం : ఎంపీ లావు

పార్టీలు, రాజకీయాలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని, కూటమి ప్రభుత్వంలో ఈ పార్ములా రాష్ట్రమంతా అమలవుతుందని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. రెండున్నరేళ్ల కూటమి ప్రభుత్వ సుపరిపాలన.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి అందించిన మెజారిటీ చూసి ఓర్వలేకనే, కొందరు విషప్రచారం చేస్తున్నారని ఎంపీ చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారాన్ని ప్రజాసేవకు దక్కిన ప్రతిఫలంగా భావిస్తోందని, ప్రతి నాయకుడు ప్రజాసేవకుడిగానే భావిస్తున్నాడని అందుకే స్థానిక ఎన్నికల్లో కూటమిపార్టీలకు మంచి విజయం దక్కిందని ఎంపీ లావు పేర్కొన్నారు.

సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్ళు

బుద్ధుని "సంఘం శరణం గచ్ఛామి" సూక్తి స్ఫూర్తితో ఎన్టీఆర్ ఈ నినాదాన్ని పార్టీకి అందించారు

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

విజయవాడ నగరపాలక సంస్థలో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయం

●నగర అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తాం : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగరపాలక సంస్థలో ఎన్డీఏ కూటమి తరఫున నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్ మరియు కార్పొరేటర్ల ప్రమాణస్వీకార కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మేయర్ వంగవీటి రాధాకు ఎంపీ కేశినేని చిన్ని ఘనంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన చెన్నుపాటి కాంతిశ్రీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్, నూతన కార్పొరేటర్లతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... విజయవాడ నగర ప్రజలు ఎన్డీఏ కూటమిపై చూపించిన అపారమైన ఆదరణ, విశ్వాసానికి నగరపాలక సంస్థ ఎన్నికల్లో లభించిన చారిత్రాత్మక విజయం నిదర్శనమని పేర్కొన్నారు. నగర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కూటమికి అద్భుతమైన మెజారిటీని అందించారని, ఈ విజయాన్ని ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి ప్రతిరూపంగా భావిస్తున్నామని తెలిపారు. మేయర్ ప్రమాణ స్వీకారం అనంతరం కూటమి కార్పొరేటర్లందరూ ప్రమాణ స్వీకారం చేశారని, డిప్యూటీ మేయర్ ఎన్నికలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి చెన్నుపాటి కాంతిశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వెల్లడించారు.

విజయవాడకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యం

విజయవాడ నగరానికి పూర్వవైభవం తీసుకురావడమే ఎన్డీఏ కూటమి ప్రధాన లక్ష్యమని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెరుగైన రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ప్రజలకు అవసరమైన ఇతర సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మేయర్ వంగవీటి రాధా, డిప్యూటీ మేయర్ చెన్నుపాటి కాంతిశ్రీ, నూతన కార్పొరేటర్లందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నగర అభివృద్ధికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

పార్టీ ఆవిర్భావం నుండి అనుబంధం.. పోరాట స్ఫూర్తికి దక్కిన సముచిత గౌరవం

డిప్యూటీ మేయర్‌గా చెన్నుపాటి కాంతిశ్రీ ఎంపిక వెనుక ఉన్న ప్రత్యేక కారణాలను ఎంపీ కేశినేని చిన్ని వివరించారు. ఆమె కుటుంబానికి టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీతో విడదీయరాని అనుబంధం ఉందని, తరతరాలుగా పార్టీ పట్ల అంకితభావం, నిబద్ధత, విశ్వాసంతో ఆ కుటుంబం పనిచేస్తోందని తెలిపారు. 2019–2024 మధ్య కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు, రాజకీయ వేధింపులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.

ప్రజల నమ్మకమే బాధ్యత.. అభివృద్ధే మా ప్రాధాన్యత

విజయవాడ నగర ప్రజలు అందించిన చారిత్రాత్మక విజయాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులందరూ ఒక గొప్ప బాధ్యతగా స్వీకరించాలని ఎంపీ కేశినేని చిన్ని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, నగర అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. విజయవాడకు పూర్వవైభవం తీసుకురావడంతో పాటు, రాష్ట్రంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కూటమి నాయకులందరూ సమష్టిగా కృషి చేస్తారని తెలిపారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని అందించిన విజయవాడ నగర ప్రజలకు ఎంపీ కేశినేని శివనాథ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

పురపాలక సంఘంలో నూతన శకం.. ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

●పట్టణాభివృద్ధిలో నూతన పాలకవర్గం భాగస్వాములు కావాలి: చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): పురపాలక సంఘం నూతన మున్సిపల్ చైర్మన్‌గా షమీం ఖాన్, వైస్ చైర్మన్‌గా పెనుగొండ శ్రీనివాసరావు మరియు కూటమి కౌన్సిలర్లు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయం వద్ద ఎన్టీ రామారావు విగ్రహానికి జీవీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని, కొత్తగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించి అభినందించారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలని, వినుకొండ పట్టణ అభివృద్ధికి కొత్త పాలకవర్గం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. జడ్పీ చైర్‌పర్సన్ రమాదేవి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్, పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలు, చంద్రబాబు పాలనా స్ఫూర్తితో ప్రజల మన్ననలు పొందేలా పనిచేస్తాం: ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ ఆశయాలు, చంద్రబాబు పాలనా స్ఫూర్తితో ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని నూతనంగా గెలిచిన ఎన్డీయే కూటమి కార్పొరేటర్లకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. సోమవారం గుంటూరు నగరపాలక సంస్థ నూతన మేయర్‌గా కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, డిప్యూటీ మేయర్‌తో పాటు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి శ్రేణులు భారీ బైక్ ర్యాలీగా తరలివెళ్లాయి. ఈ సందర్భంగా శ్రీనివాసరావుపేటలోని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఎన్డీయే కూటమి కార్పొరేటర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు భారీ ర్యాలీగా తరలి వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా ముందుగా అన్న ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆశీస్సులు తీసుకుని కార్యక్రమానికి బయలుదేరామని, పరిపాలన అంటే ఎలా ఉండాలో ఎన్టీఆర్‌ను, అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ పాలన ఎలా సాగించాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. 2024 ఎన్నికల్లో తమపై నమ్మకంతో ఆశీర్వదించిన గుంటూరు నగర ప్రజలు, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమికి అండగా నిలిచి, అత్యధిక మెజారిటీతో ఘనవిజయాన్ని అందించారని ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

నందిగామ మున్సిపాలిటీలో కూటమి పాలనకు కొత్త అధ్యాయం



నందిగామ (చైతన్యరథం): పట్టణంలోని శ్రీకరం రుద్రాన్స్ మినీ ఫంక్షన్ హాల్‌లో నూతన మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించారు. డివిజనల్ రెవెన్యూ మేజిస్ట్రేట్ జి. అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూతన మున్సిపల్ చైర్మన్ శాఖమూరు వంశీధర్, వైస్ చైర్మన్ తొర్లికొండ సీతారామయ్యతో పాటు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్,నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ తంబాలపల్లి రమాదేవి, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పొరుగండి నరసింహారావు గార్లతో కలిసి ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాణ స్వీకార మహోత్సవం ఆద్యంతం పండుగ వాతావరణాన్ని తలపించింది. తొలిసారిగా మున్సిపల్ పాలకమండలిలో కౌన్సిలర్లుగా అవకాశం దక్కించుకున్న ప్రజాప్రతినిధుల ముఖాల్లో చిరునవ్వులు, ఉత్సాహం, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ప్రతిబింబించాయి. ప్రజల తీర్పుతో బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గం పట్టణ అభివృద్ధిపై కొత్త ఆశలను రేకెత్తించింది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి ఒక్కరూ మెరుగైన పనితీరుతో ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు సమష్టిగా పనిచేస్తూ తమ తమ వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.

జగ్గయ్యపేట అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా : కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట నూతన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నరేంద్రుల వినీతకి, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన కొలగాని రాముకి, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లందరికీ మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్‌తో కలిసి నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ... జగ్గయ్యపేట పట్టణ ప్రజలు నూతన పాలకవర్గంపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. గత మున్సిపల్ పాలకవర్గం హయాంలో పట్టణ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు, మంజూరు కావాల్సిన నిధులు, వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గతంలో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో మంజూరు చేయించుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని తెలిపారు. వాటితో పాటు పట్టణ భవిష్యత్తు అవసరాలను గుర్తించి కొత్త అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసి మరిన్ని నూతన నిధులు తీసుకురావాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సహకారంతో జగ్గయ్యపేట పట్టణానికి అధిక నిధులు సాధించేందుకు కృషి చేయాలని, స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ సమన్వయంతో ప్రభుత్వ పెద్దలను కలిసి అభివృద్ధి నిధులు మంజూరు చేయించుకోవాలని పేర్కొన్నారు.

గుంటూరు మేయర్‌గా ప్రమాణస్వీకారం చేసిన కోవెలమూడి లక్ష్మి అపర్ణ



గుంటూరు (చైతన్యరథం) : గుంటూరు నగర మేయర్గా కోవెలమూడి లక్ష్మి అపర్ణ, 76 మంది కార్పొరేటర్లతో జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం డిప్యుటీ మేయర్గా 64 వార్డు కార్పొరేటర్ యర్రంశెట్టి రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 24వ వార్డు కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ ప్రతిపాదించగా, 45 వార్డు కార్పొరేటర్ ముత్తినేని రాజేష్ బలపరిచారు. పోటీలో ఎవరూ లేకపోవడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, చంద్రగిరి ఏసురత్నం, శాసన సభ సభ్యులు నజీర్ అహ్మద్, గళ్ళా మాధవి, బూర్ల రామాంజనేయులు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించండి

మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి పిలుపు



మార్కాపురం (చైతన్యరథం): పొదిలి నగర పంచాయతీ ఎన్నికల ప్రచారంలో మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. పొదిలి నగర పంచాయతీలోని 14వ వార్డుల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొదిలి నగర పంచాయతీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వరికుంట్ల అనిల్ పండు 14 వార్డులో మీగడ ఓబుల్ రెడ్డి సతీమణి మీగడ భాగ్యలక్ష్మి కి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు రాష్ట్ర కార్యదర్శి గురుపూడి భాస్కర్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు

గిద్దలూరును ఆదర్శంగా అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హామీ



గిద్దలూరు(చైతన్యరథం): మున్సిపల్ కార్యాలయంలో పురపాలక సంఘం నూతన పాలకవర్గ పదవీ ప్రమాణ స్వీకారం, వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జేవీ నారాయణ, వైస్ చైర్‌పర్సన్ పాలుగుల్ల శ్రీదేవితో పాటు మొత్తం 28 వార్డుల కౌన్సిలర్లచే ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఏ పీడీ, మున్సిపల్ కమిషనర్ సిబ్బంది సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. గిద్దలూరు పట్టణ ప్రజలు తమపై మరింత బాధ్యతను ఉంచారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నూతన మున్సిపల్ పాలకవర్గం సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేస్తూ, నూతన చైర్మన్, వైస్ చైర్‌పర్సన్ కౌన్సిలర్ల సమన్వయంతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేస్తామని తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గిద్దలూరు పట్టణాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శ పురపాలక సంఘంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలకవర్గం బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్‌పర్సన్ కౌన్సిలర్లను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



ఒంగోలు నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో నూతన మేయరు, కార్పొరేటర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. నూతనంగా ఎంపికైన మేయర్ నల్లమల్లి శిల్పా కుమారి, డిప్యూటీ మేయర్ చావలి చార్వీత, సభ్యులకు స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.



బుచ్చి పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శుభాకాంక్షలు

కోవూరు(చైతన్యరథం): శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సోమవారం బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన ఛైర్‌పర్సన్ దొడ్ల విజయలక్ష్మికి, వైస్ ఛైర్‌పర్సన్ ఆలూరు నాగవేణికి, 28 వార్డుల కౌన్సిలర్లకు పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు అందరూ పరస్పర సమన్వయంతో, సహకారంతో ముందుకు సాగుతూ బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. నెల్లూరు ఆర్డీవో అనూష మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొడ్ల విజయలక్ష్మితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపాలిటీలోని 28 వార్డుల కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహించగా, 24వ వార్డు కౌన్సిలర్, బీజేపీ నాయకురాలు ఆలూరు నాగవేణి ఎన్నికయ్యారు.



బీ కొత్తకోటలో జోరుగా ఎన్నికల ప్రచారం

బీ కొత్తకోట (చైతన్యరథం): నగర పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకుంది. 3వ వార్డులో నిర్వహించిన విస్తృత ప్రచార కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, అన్నమయ్య జిల్లా పరిషత్ చైర్మన్ సుగవాసి ప్రసాద్ బాబు, తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జి శంకర్ యాదవ్, తంబళ్లపల్లె అబ్జర్వర్ దినేష్‌రెడ్డి పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. కొత్తకోట నగర పంచాయతీ చైర్మన్ అభ్యర్థి కుడుము శ్రీనివాసులు , 3వ వార్డు కూటమి అభ్యర్థి జల్లి కృష్ణవేణి, 9వార్డు అభ్యర్థి రమాదేవి విజయాన్ని కాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వార్డుకు మెరుగైన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా 3వ వార్డుకు చెందిన మాజీ సర్పంచ్ నాగరాజు గారికి సుగవాసి ప్రసాద్ బాబు, శంకర్ యాదవ్, దినేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన చేరికతో స్థానికంగా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. కొత్తకోట నగర పంచాయతీని మరింత ప్రగతిపథంలో నడిపించేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ విలువైన ఓటుతో మద్దతు తెలపాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.



కూటమితోనే కావలికి మహర్దశ : ఎమ్మెల్యే కావ్య

కావలి (చైతన్యరథం): కావలి పట్టణం14వ వార్డులో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దావులూరి దేవకుమార్, చైర్మన్ అభ్యర్థి భరత్ కుమార్‌లకు మద్దతుగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో పర్యటిస్తూ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వార్డు ప్రజలు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి బ్రహ్మరథం పెట్టారు.. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మేలు చేసే ఉద్దేశం వైసీపీకి లేదని, డ్రామాలు ఆడటం, కట్టుకథలు చెప్పడం తప్ప ఆ పార్టీ చేసిందేమీ లేదని విమర్శించారు. వైసీపీ నేతల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే 14వ వార్డులో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, తాగునీటి వసతులు, విద్యుత్ సౌకర్యాలను మెరుగుపరిచామని, అలాగే అర్హులైన ఎంతోమందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించామని ఆయన వివరించారు. వార్డు మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులు గెలవడం ఎంతో అవసరమని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. నా శిష్యుడు దావులూరి దేవకుమార్ లాంటి యువకుడిని కౌన్సిలర్‌గా గెలిపించుకుంటే వార్డు రూపురేఖలు మరింతగా మారుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. “అభివృద్ధి మనదే.. గెలుపూ మనదే” అనే నినాదంతో కూటమి శ్రేణులు ఈ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నాయి.

30న తిరుపతిలో కార్తీక మహాదీపోత్సవం

ప్రపంచవ్యాప్తంగా ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం

తిరుపతి (చైతన్యరథం): పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని టీటీడీ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవన ప్రాంగణంలోని పరేడ్ మైదానంలో కార్తీక మహాదీపోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 8.45 గంటల వరకు భక్తిప్రపత్తులు వెల్లివిరిసేలా విశేష పూజలు, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మహాదీపోత్సవంలో భాగంగా దీప ప్రజ్వలన విశిష్టతను చాటుతూ ప్రత్యేక పూజలు, శ్రీనివాస అర్చన, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, శ్రీ మహాలక్ష్మీ పూజ నిర్వహించనున్నారు. అనంతరం హరిహర కార్తీక నృత్య రూపకం, భక్తిగీతాలాపన, అష్టలక్ష్మీ వైభవం నృత్య ప్రదర్శనలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తనున్నాయి. చివరగా కుంభహారతి, నక్షత్రహారతి, మంగళహారతి సమర్పించనున్నారు. ఈ మహాదీపోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా వందలాది మంది మహిళలు సామూహికంగా దీపాలు వెలిగించి శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి లక్ష్మీ నీరాజనం సమర్పించనున్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామివారు, శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దివ్య అనుగ్రహంతో సమస్త ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని లోకక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. కార్తీక దీపారాధనలోని ఆధ్యాత్మిక వైశిష్ట్యాన్ని చాటుతూ, భక్తుల్లో భక్తిభావాన్ని, దైవచింతనను పెంపొందించే లక్ష్యంతో టీటీడీ ఈ మహాదీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు ఈ మహాదీపోత్సవాన్ని వీక్షించేందుకు వీలుగా ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

టీటీడీ ఉద్యోగులకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

తిరుపతి (చైతన్యరథం): టీటీడీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉచితంగా హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని టీటీడీ సెంట్రల్ ఆస్పత్రిలో ఈవో రవిచంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పిల్లలకు అత్యాధునిక గార్డాసిల్-9 వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. 9 నుంచి 25 ఏళ్లలోపు వారికి ఈ టీకా వేయనున్నట్లు చెప్పారు. తొలి విడతలో 2వేల డోసులను సేకరించామని, అవసరాన్ని అనుసరించి మరిన్ని డోసులు అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. టీటీడీ సీఎంవో డాక్టర్ కుసుమకుమారి మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్‌తో పాటు ఇతర హెచ్‌పీఈ సంబంధిత క్యాన్సర్ల ముప్పును తగ్గించవచ్చన్నారు. హెచ్‌పీవీకి చెందిన తొమ్మిది రకాల వైరస్ వేరియంట్ల నుంచి రక్షణ కల్పించడం గార్డాసిల్-9 ప్రత్యేకత అని వివరించారు.గార్డాసిల్-9 వ్యాక్సిన్ ఒక్కో డోసుకు టీటీడీకి రూ.3వేలు ఖర్చవుతుండగా, మార్కెట్‌లో దీని ధర సుమారు రూ.13వేల నుంచి రూ.14వేలకు పైగా ఉందని అధికారులు తెలిపారు.



అల్లూరుపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి

పంచాయతీ ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం



నెల్లూరు (చైతన్యరథం): కావలి నియోజకవర్గంలోని అల్లూరు నగర పంచాయతీపై మంత్రి పొంగూరు నారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. నగర పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రంగంలోకి దిగిన ఆయన 6, 7, 8,9 వ వార్డుల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే అల్లూరిని నెల్లూరు తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అల్లూరికి వచ్చానని, ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మంత్రి తెలిపారు. కూటమి పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, చైర్మన్ పీఠంతో పాటు అన్ని వార్డుల్లోనూ కూటమి విజయఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అల్లూరిని నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ఇప్పటికే రూ.47 లక్షల నిధులు కేటాయించామని, ఎన్నికల కోడ్ కారణంగా పనులు ప్రారంభించలేకపోయామని తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే రూ.47 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని ప్రకటించారు. ఆరు నెలల్లో ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తామని, మూడు నెలల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అల్లూరు రూపురేఖలు మార్చి, తమది మాటల ప్రభుత్వం కాదు,చేతల ప్రభుత్వమని నిరూపిస్తానన్నారు చైర్మన్ అభ్యర్థి తోటకూర సునీల్ కుమార్‌తో పాటు 6, 7, 8వ వార్డుల అభ్యర్థులు బండా హర్షత్ కుమార్ రెడ్డి, పొన్నపూడి సురేఖ, కావలి మేఘన , కత్తుల శ్రీకాంత్‌లకు సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రచారానికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కప్పిర శ్రీనివాసులు, కార్పొరేటర్లు, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా మార్కాపురం కౌన్సిల్ ప్రమాణ స్వీకారం

మార్కాపురం (చైతన్యరథం): పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్‌గా వక్కలగడ్డ మల్లికార్జున, వైస్ చైర్మన్‌గా కొప్పుల నాగజ్యోతి కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రమాణస్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి, మార్కాపురం జిల్లా జడ్పీ చైర్మన్ కందుల రామిరెడ్డి విచ్చేసి నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ కౌన్సిలర్లకి అభినందనలు తెలియజేశారు. మొదటగా నాయుడు బజార్‌లోని వక్కలగడ్డ మల్లికార్జున ఇంటి వద్ద నుండి ప్రమాణ స్వీకారం మహోత్సవ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం వరకు వేలాది మందితో నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పాలక మండలి ప్రమాణస్వీకార మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని నమ్మి చైర్మన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అదే కాక 40 మున్సిపల్ కౌన్సిలర్లకు గాను 39 చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారని, ఒకచోట మాత్రమే స్వల్ప తేడాతో ఓడిపోయారని అన్నారు. ఇకనుండి మార్కాపురం మున్సిపల్ పట్టణాన్ని అత్యంత వేగంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి వేలాదిగా కూటమి శ్రేణులు తరలివచ్చారు.



వెన్నుపోటుదారులను ఉపేక్షించేది లేదు

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక



రాప్తాడు (చైతన్యరథం): సర్పంచ్ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని.. ఎక్కడైనా పార్టీకి ద్రోహం చేస్తే ఉపేక్షించేది లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కనగానపల్లి, రామగిరి మండలాలలోని పలు గ్రామాలలో ఆమె విస్తృతంగా పర్యటించారు. కూటమి బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా కనగానపల్లి మండలం మామిళ్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కత్తే కురుబ ఆదిలక్ష్మికి కేటాయించిన 'మంచం' గుర్తుతో పాటు వార్డు మెంబర్ల గుర్తులకు, దాదులూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి జెర్రిపోతుల నాగేశ్వరమ్మ 'ఉంగరం' గుర్తుతో పాటు పోటీలో ఉన్న 9 వార్డు మెంబర్ల గుర్తులకు, కుర్లపల్లి తాండా సర్పంచ్ అభ్యర్థి బాలు నాయక్ 'కత్తెర' గుర్తుతో పాటు 10 వార్డు మెంబర్ల గుర్తులకు, కనగానపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి బంగారు కురుబ రామకృష్ణమ్మ 'కత్తెర' గుర్తుతో పాటు 12 వార్డు మెంబర్ల గుర్తులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అలాగే కోనాపురం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గిరిశాల అరుణ బాలేపాళ్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా ఆమెను కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రామగిరి మండలం, కలికివాండ్లపల్లి గ్రామంలో గంతిమర్రి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కురుబ సంగాల పరంధామ 'కత్తెర' గుర్తుతో పాటు 10 వార్డు మెంబర్ల గుర్తులకు, కొండాపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి అపర్ణకి కేటాయించిన 'మంచం' గుర్తుతో పాటు పోటీలో ఉన్న 7 వార్డు మెంబర్ల గుర్తులకు, పేరూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి బోయ శ్రీనివాసులు 'కత్తెర' గుర్తుతో పాటు పోటీలో ఉన్న 14 వార్డు మెంబర్ల గుర్తులకు ప్రజలంతా తమ విలువైన ఓట్లు వేసి, వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని సునీత కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రచార సభల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కీలక సూచనలు చేశారు. దాదులూరులో నాగేశ్వరమ్మను అభ్యర్థిగా నిలబెట్టామని, పదవులపై ఎంతోమందికి ఆశ ఉండొచ్చు కానీ అభ్యర్థికి గానీ, పార్టీకి గానీ ద్రోహం చేస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. ముందుకొచ్చి ఎవరైనా విభేదించవచ్చు కానీ, వెనుక ఉండి వెన్నుపోటు పొడిస్తే వాళ్ల కుటుంబాలకు కూడా మంచిది కాదని హెచ్చరించారు. ఏ బూత్‌లో ఎన్ని ఓట్లు వచ్చాయన్న దానిపై కచ్చితమైన లెక్కలు ఉంటాయని, ఎవరు ఎక్కడ పనిచేశారు, ఏం జరిగిందనే అన్ని వివరాలు తెలుసుకుంటామని తేల్చి చెప్పారు. ఇటీవల జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మంచి మెజారిటీని ఇచ్చారని, పరిటాల రవి ఉన్నప్పటి నుంచి ఈ గ్రామాల్లో అభిమానులు ఉన్నారని గుర్తుచేశారు. అయితే రవి తర్వాత కొందరు ఎలా ప్రవర్తిస్తున్నారో అందరికీ తెలుసని, కొందరు డబ్బుకు ఆశపడి అటువైపు వెళ్తే భవిష్యత్తు ఉండదని హితవు పలికారు. ఎవరూ నిరాశ పడవద్దని, భవిష్యత్తులో పార్టీ కోసం పనిచేసిన వారందరికీ సముచిత న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. వర్గ విభేదాలను పక్కనపెట్టి, ఇవి సునీతమ్మ ఎన్నికలని భావించి ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో ఆయా మండలాల టీడీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అభ్యర్థులు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.







జ్ఞాపకాల సవ్వడి

అట్లాంటాలో విశాఖవాసుల సందడి

తొలిసారి ఘనంగా 'విస్తా' ఆత్మీయ సమ్మేళనం

80 కుటుంబాలు, 200 మందితో 'మీట్ అండ్ గ్రీట్'

అట్లాంటా (అమెరికా): అమెరికాలోని అట్లాంటా నగరంలో విశాఖవాసులు ఒకచోట చేరి తమ స్వస్థల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విస్తా (VISTA-Visakhapatnam Individuals Supporting Togetherness in Atlanta) ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన 'విశాఖపట్నం మీట్ & గ్రీట్' (Visakhapatnam Meet & Greet) ఘనంగా జరిగింది. సుమారు 80 కుటుంబాలకు చెందిన 200 మంది చిన్నారులు, పెద్దలు హాజరై సందడి చేశారు. ప్రియ, సురేష్ కరోతు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. విశాఖ నగర చరిత్ర, వాల్తేరు, వైజాగ్, స్టీల్ సిటీ వంటి పేర్లు, పాత ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలు, సినిమా థియేటర్లు, ఆర్కే బీచ్ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సాగిన కార్యక్రమం అందరినీ అలరించింది. హాజరైన ప్రతి కుటుంబాన్నీ పరిచయం చేస్తూ వారు విశాఖలోని ఏ ప్రాంతానికి చెందినవారు, ఏ పాఠశాల, కళాశాలలో చదువుకున్నారు, ప్రస్తుతం అమెరికాలో ఏ రంగాల్లో స్థిరపడ్డారు అనే వివరాలను పంచుకున్నారు. ఒకే పాఠశాలలో చదువుకున్నవారు, ఒకే ప్రాంతంలో నివసించినవారు ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఆత్మీయ వాతావరణం నెలకొంది. విశాఖ, ఉత్తరాంధ్ర చరిత్ర, సంస్కృతి, పాత సినిమా థియేటర్లు, ప్రసిద్ధ ప్రాంతాలు, మార్కెట్లపై నిర్వహించిన క్విజ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు, చిన్నారులు వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

సంక్రాంతి రెస్టారెంట్ ప్రత్యేకంగా విశాఖ ప్రాంతీయ వంటకాలను సిద్ధం చేశారు. ఆర్కే బీచ్ జ్ఞాపకాలను గుర్తు చేస్తూ కాగితపు పొట్లాల్లో అందించిన మురీ మిక్చర్, కోడిగుడ్డు పులుసు, పులావ్, తీపి సేమియా నోరూరించాయి. ఈ కార్యక్రమానికి హాజరైన అట్లాంటాలో స్థిరపడిన పలువురు పారిశ్రామికవేత్తలు తమ జీవిత ప్రయాణం, అమెరికాలో ఎదుర్కొన్న సవాళ్లు, వ్యాపార రంగంలో సాధించిన పురోగతిని వివరించి యువతకు స్ఫూర్తినిచ్చారు. కార్యక్రమానికి వేదికను అందించి సహకరించిన సంక్రాంతి రెస్టారెంట్ నిర్వాహకులు నిమ్మగడ్డ శ్రీనివాస్–కవిత నిమ్మగడ్డ దంపతులను నిర్వాహకులు సత్కరించారు. డీజే, ఆడియో విజువల్ ఏర్పాట్లకు సహకరించిన 'బీట్స్ & ఈవెంట్స్' (Beats & Events) శ్రీధర్‌ను కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమ విజయవంతం కావడంలో ఉప్పు శ్రీనివాస్, సురేష్ కరోతు, నిమ్మగడ్డ శ్రీనివాస్, ఆర్.ప్రసాద్, మండపాటి వెంకటపతిరాజు, కూనపురెడ్డి ప్రసాద్ తదితరులు కీలకంగా వ్యవహరించారు.

అమెరికాలో ఉంటున్నప్పటికీ తమ స్వస్థలమైన విశాఖలో ఉన్న అనుభూతిని ఈ సమ్మేళనం కలిగించిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని కుటుంబ, సాంస్కృతిక, యువజన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.





తెలుగు రాష్ట్రాల్లో 'తానా' ఫౌండేషన్ సేవలను

విస్తరిస్తాం

'తానా' ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నల్లూరి ప్రసాద్

ఏలూరు (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో 'తానా' ఫౌండేషన్ ద్వారా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తానా ఫౌండేషన్ చైర్మన్ (2025–2027), ప్రముఖ వైద్యుడు డాక్టర్ నల్లూరి ప్రసాద్ తెలిపారు. తన స్వగ్రామమైన ఏలూరు జిల్లా టి.నరసాపురం ప్రాంతం నుంచి ఆయన సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆదివారం స్వగ్రామాన్ని సందర్శించిన డాక్టర్ నల్లూరి ప్రసాద్ దంపతులకు స్థానిక 'మేము సైతం' మిత్ర బృందం సభ్యులు శాలువాతో ఆత్మీయంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తానా ఫౌండేషన్ సహకారంతో 'మేము సైతం' మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించనున్న దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ నల్లూరి ప్రసాద్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక దివ్యాంగురాలు నార్లపాటి యువతికి దుప్పటి, పండ్లు అందజేయడంతో పాటు వ్యక్తిగతంగా కొంత ఆర్థిక సహాయాన్ని కూడా అందించారు. 'మేము సైతం' మిత్ర బృందం చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన ప్రశంసించారు. అనంతరం డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ... తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాతో పాటు స్వదేశంలోనూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. త్వరలో టి.నరసాపురం హైస్కూల్లో సంబంధిత అధికారుల అనుమతితో విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడే సీపీఆర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని వెల్లడించారు. సామాజిక కార్యకర్త ఎస్‌డీ నాజర్ పాషా మాట్లాడుతూ... తన చిన్ననాటి స్నేహితుడు డాక్టర్ ప్రసాద్ సతీమణితో కలిసి తమ గ్రామానికి రావడం, 'మేము సైతం' మిత్ర బృందం చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొరివి నాగేశ్వరరావు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత పింగుల మధు, జమీలా బేగం, అబ్దుల్లా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కెనడా లాటరీలో కేరళం మహిళకు

రూ.32 కోట్ల జాక్‌పాట్!

ఎడ్మంటన్ (కెనడా): విదేశీ గడ్డపై ఓ భారతీయ మహిళను అదృష్టం వరించింది. కెనడా లాటరీలో కేరళం రాష్ట్రానికి చెందిన స్నేహా జాయ్ అనే మహిళ ఏకంగా 5 మిలియన్ కెనడియన్ డాలర్లు (భారత కరెన్సీలో సుమారు రూ.32 కోట్లు) భారీ జాక్‌పాట్ గెలుచుకున్నారు. కెనడాలోని ఎడ్మంటన్‌లో నిర్వహించిన 'లాటో 6/49 క్లాసిక్' డ్రాలో స్నేహా జాయ్ ఈ బంపర్ ప్రైజ్‌ను సొంతం చేసుకున్నారు. వెస్ట్రన్ కెనడా లాటరీ కార్పొరేషన్ ఆమె విజయాన్ని అధికారికంగా ధ్రువీకరించింది. కేరళలోని ఎర్నాకుళం జిల్లాకు చెందిన స్నేహా జాయ్ తన భర్తతో కలిసి ఐదేళ్ల క్రితం ఉపాధి నిమిత్తం కెనడాకు వలస వెళ్లారు. ఊహించని విధంగా ఇంత పెద్ద మొత్తంలో లాటరీ తగలడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ నగదుతో ముందుగా తన ఇంటి రుణాలన్నీ తీర్చివేసి ఆ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి ప్రపంచ యాత్ర చేయాలని స్నేహా భావిస్తున్నారు.



జనవరి 16న టీసీఏ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

హ్యూస్టన్: హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి (TCA) ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. 50వ స్వర్ణోత్సవ సంవత్సర వేడుకల నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను నిర్వాహకులు విడుదల చేశారు. 'తెలుగు వారి సంప్రదాయం–అందరికీ ఆదర్శం" నినాదంతో జనవరి 16న టెక్సాస్‌లోని పియర్ ల్యాండ్ మెక్‌లీన్ రోడ్డులో గల మీనాక్షి దేవస్థానంలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాల కోసం www.houstontca.org వెబ్‌సైట్ లేదా @tcahouston_2026 (ఇన్‌స్టాగ్రామ్), @houstontelugu (ఫేస్‌బుక్)లో చూడవచ్చన్నారు.



25 వసంతాల 'వాట్స్'

బోథెల్‌లో వాషింగ్టన్ తెలుగు సమితి రజతోత్సవ వేడుకలు

1,200 మందికి పైగా తెలుగు కుటుంబాలు, ప్రముఖులు, కళాభిమానులు హాజరు

పూర్వ అధ్యక్షులకు ఘన సత్కారం... ఉర్రూతలూగించిన సమీరా భరద్వాజ్ లైవ్ కాన్సర్ట్



బోథెల్ (వాషింగ్టన్): వాషింగ్టన్ తెలుగు సమితి (WATS) 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని పురస్కరించుకుని రజతోత్సవ వేడుకలు, దీపావళి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. బోథెల్‌లోని నార్త్ షోర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ వేదికగా జరిగిన వేడుకలకు గ్రేటర్ సియాటెల్ ప్రాంతం నలుమూలల నుంచి 1,200 మందికి పైగా తెలుగు కుటుంబాలు, ప్రముఖులు, సంఘ నాయకులు, కళాభిమానులు తరలివచ్చారు. 2002లో ప్రారంభమైన 'వాట్స్' గత పాతికేళ్లుగా తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, విద్య, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా అమెరికాలో తెలుగు సమాజ వికాసానికి విశేష కృషి చేస్తోంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత కాన్సుల్ జనరల్ ప్రకాష్ గుప్తా, బోథెల్ సిటీ కౌన్సిల్ సభ్యుడు ప్రసాద్ అంగులూరి, బోథెల్ పోలీస్ డిపార్ట్‌మెంట్ డిటెక్టివ్ కెవిన్ ప్రౌవెన్సర్, నార్త్‌షోర్ స్కూల్ డిస్ట్రిక్ట్ బోర్డు మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ ఖేదం విచ్చేసి ప్రత్యేక శోభ తెచ్చారు.

రజతోత్సవ వేడుకల్లో భాగంగా వాషింగ్టన్ తెలుగు సమితి అభివృద్ధికి విలువైన సేవలు, సమయం, నాయకత్వాన్ని అందిం చిన పూర్వ అధ్యక్షులందరినీ నిర్వాహకులు ఘనంగా సత్కరిం చారు. వారి దార్శనికత, అంకితభావం వల్లే నేడు 'వాట్స్' ఒక బలమైన, చురుకైన సామాజిక సంస్థగా ఎదిగిందని కొనియాడారు.

చిన్నారులు, యువత, పెద్దలు ప్రదర్శించిన వివిధ నృత్య, సంగీత, సాంస్కృతిక ప్రదర్శనలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కళ్లకు కట్టాయి. ప్రముఖ సినీ నేపథ్య గాయని సమీరా భరద్వాజ్ లైవ్ కాన్సర్ట్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగిం చారు. ఆమెతో పాటు కార్తీక్ మల్యాల, సంగీత బృందం అందించిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

వాట్స్ అధ్యక్షుడు మధు రెడ్డి తన ప్రసంగంలో సంస్థ 25 ఏళ్ల ప్రస్థానాన్ని స్మరించుకుని చేసి వేడుకల విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన ఏడేళ్ల వాట్స్ నాయకత్వ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ 2020లో తనను బోర్డుకు పరిచయం చేసి ప్రోత్సహించిన వంశీ రెడ్డి కంచరకుంట్ల అందించిన మార్గదర్శకత్వాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పాతికేళ్ల విజయ ప్రస్థానం తరతరాలుగా ఎందరో నాయకులు, కుటుంబాలు, వాలంటీర్ల సమష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు. తన సేవా ప్రయాణంలో నిరంతరం అండగా నిలుస్తున్న తన తల్లిదండ్రులు రామమూర్తి, సరస్వతి ఆశీస్సులతో పాటు సతీమణి ప్రియాంక, పిల్లలు తమన్వి, రుద్ర అందిస్తున్న ప్రోత్సాహం తనకెంతో బలాన్నిచ్చిందని కృతజ్ఞతాపూర్వకంగా తెలిపారు.

అధ్యక్షుడు మధు రెడ్డి నేతృత్వంలో ఉపాధ్యక్షుడు ప్రకాష్ కొండూరు, ప్రధాన కార్యదర్శి రామ్ తమ్మినేని, కోశాధికారి హరిణి దేశరాజు, సాంస్కృతిక కార్యదర్శి శివ వేడురుపర్తి, సాహిత్య కార్యదర్శి శ్రీరామ్ పాటిబండ్ల, వెబ్‌మాస్టర్ కృష్ణ కోటపాటిలతో కూడిన కార్యవర్గంతో పాటు బోర్డు సభ్యులు అనంతరామ్, భాస్కర్, రాజేష్ సమన్వయంతో ఈ వేడుకలు విజయవంతమయ్యాయి. 1,200 మందికి పైగా హాజరైన ఈ రజతోత్సవ, దీపావళి సంబరాలు వాషింగ్టన్ రాష్ట్రంలోని తెలుగు సమాజ ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.









మలేషియా ప్రయాణానికి ఇక...

వీసా తప్పనిసరి

మలేషియా ఇమ్మిగ్రేషన్ కీలక నిర్ణయం

డిసెంబరు 31తో ముగియనున్న వీసా మినహాయింపు గడువు

డిసెంబరు 1 నుంచి MyVISAలో దరఖాస్తులు

హైదరాబాద్/న్యూఢిల్లీ: వీసా హడావుడి లేకుండానే మలేషియా చుట్టిరావాలని భావించే భారతీయ పర్యాటకులకు ఆ దేశ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. భారతీయులకు కల్పిస్తున్న 'వీసా ఫ్రీ ఎంట్రీ' (ఉచిత ప్రవేశం) సదుపాయానికి ముగింపు పలుకుతున్నట్టు మలేషియా ఇమ్మిగ్రేషన్ విభాగం అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుత మినహాయింపు 2026 డిసెంబరు 31తో ముగియనుండగా... 2027 జనవరి 1 నుంచి మలేషియాలో అడుగుపెట్టాలంటే భారతీయులు తప్పనిసరిగా వీసా తీసుకోవాల్సిందే.

నిర్ణయానికి ప్రధాన కారణాలివే:

కొవిడ్ తర్వాత పర్యాటక రంగాన్ని ఆదుకునేందుకు 2023 డిసెంబరులో మలేషియా ఈ వెసులుబాటు కల్పించింది. అయితే పర్యాటక వీసా పేరుతో వెళ్లి అక్కడ అక్రమంగా ఉద్యోగాల కోసం వేటాడే వారి సంఖ్య పెరగడం ఆందోళన కలిగించింది. ఉద్యోగాల పేరుతో ఏజెంట్లు అమాయకులను మోసం చేస్తున్నారని... గడువు ముగిసినా అక్కడే ఉండిపోవడం వల్ల ఇమ్మిగ్రేషన్ నిర్బంధానికి గురవుతున్నారని 2026 సెప్టెంబరులోనే కౌలాలంపూర్‌లోని భారత హైకమిషన్ హెచ్చరించింది. ఈ అక్రమాలను అరికట్టేందుకే మలేషియా ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది.

ప్రయాణికులు గుర్తుంచుకోవాల్సిన ముఖ్య నిబంధనలు:

ముఖ్య తేదీలు: డిసెంబరు 1, 2026 నుంచి MyVISA ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వీసా దరఖాస్తులు ప్రారంభమవుతాయి. జనవరి 1 నుంచి వీసా లేనిదే అనుమతించరు.

7 రోజుల్లోపే ఫీజు చెల్లించాలి: వీసాకు దరఖాస్తు చేసిన తర్వాత Pending Payment స్థితిలో ఏడు పని దినాలకు మించి ఉంచితే దరఖాస్తు ఆటోమేటిక్‌గా రద్దవుతుంది. ఒక్కసారి చెల్లించిన ఫీజును (వీసా తిరస్కరించినా, ప్రయాణం రద్దయినా) ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి ఇవ్వరు.

ట్రావెల్ మెడికల్ ఇన్సూరెన్స్: మలేషియా పర్యటనలో వైద్య ఖర్చులను సందర్శకులే భరించాల్సి ఉంటుంది. ఇందుకోసం MyTripPass ప్లాట్‌ఫామ్ ద్వారా ట్రావెల్ మెడికల్ ఇన్సూరెన్స్ తీసుకోవడం ఉత్తమమని అధికారులు సూచించారు.

మల్టిపుల్ ఎంట్రీ వీసా (MEV) కోత: మల్టిపుల్ ఎంట్రీ వీసా అర్హతను కూడా మలేషియా కేవలం 31 దేశాల పౌరులకు మాత్రమే పరిమితం చేసింది.

విదేశీయులకు భారత్ 'సులభతర' వీసా!

ఒకవైపు మలేషియా నిబంధనలను కఠినతరం చేస్తుంటే మరోవైపు భారత్ మాత్రం విదేశీయుల రాకను సులభతరం చేస్తోంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రస్తుతం ఉన్న 13 ప్రధాన వీసా కేటగిరీలను తొమ్మిదికి (బిజినెస్, డిప్లొమాటిక్, వర్క్, జర్నలిస్ట్, మెడికల్, అఫీషియల్, స్టూడెంట్, విజిటర్, మిసలేనియస్), 49 ఉప కేటగిరీలను 23కి కుదించనుంది. టూరిస్ట్ వీసా స్థానంలో విస్తృతమైన 'విజిటర్ వీసా' తీసుకు రానున్నారు. దీనిద్వారా పర్యాటకంతో పాటు స్వల్పకాలిక వ్యాపార సమావేశాలు, యోగా, వైద్య సంప్రదింపుల కోసం విదేశీయులు భారత్ రావచ్చు. వైద్య చికిత్స కోసం వచ్చే వారికి ఏడాది పాటు మల్టిపుల్ ఎంట్రీ మెడికల్ వీసా సదుపాయం కల్పించనున్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ నూతన విధానం అమల్లోకి రానుంది.

మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానం

హ్యూస్టన్‌లో ప్రవాసుల సంబరాలు



హ్యూస్టన్: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని అమెరికాలోని హ్యూస్టన్‌లో ఇండో-అమెరికన్ సమాజం వేడుకలు నిర్వహించింది. 'ఇండియా హౌస్' వేదికగా ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ (OFBJP), ఇండియా కల్చర్ సెంటర్ (ICC) సంయుక్త ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరిపారు. గ్లోబల్ కశ్మీరీ పండిట్ డయాస్పోరా, విశ్వహిందూ పరిషత్ ఆఫ్ అమెరికా, అమెరికన్ తెలుగు అసోసియేషన్, ఏకల్ విద్యాలయ వంటి ప్రముఖ ప్రవాస భారతీయ సంస్థలు ఇందులో భాగస్వామ్యమయ్యాయి.

సునైనా పంచల్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ వేడుకలో స్మృతి శ్రీవాస్తవ నేతృత్వంలోని 'స్వరసంగం స్కూల్ ఆఫ్ మ్యూజిక్' చిన్నారులు ఆలపించిన 'వందేమాతరం' తదితర సంప్రదాయ గీతాలు ఆకట్టుకున్నాయి. భారత్ నుంచి ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన మురళీధరన్ కృష్ణమూర్తి, నైనార్ నాగేంద్రన్‌లతో పాటు సుభాష్ గుప్తా, రమేష్ భూటాడ, కాన్సుల్ జనరల్ డీసీ మంజునాథ్, రమేష్ షా, దిగంబర్ ఎస్లాంపూరే తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

వక్తల ప్రసంగాల్లో ముఖ్యాంశాలు...

ఆర్థిక ప్రగతి: మోదీ హయాంలో మౌలిక సదుపాయాలు, డిజిటల్ వ్యవస్థ, తయారీ రంగంలో వచ్చిన విప్లవాత్మక సంస్కరణల వల్ల భారత్ ప్రపంచంలోనే నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని కాన్సుల్ జనరల్ డీసీ మంజునాథ్ వివరించారు.

విశ్వ బంధుత్వం: మోదీతో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మురళీధరన్ కృష్ణమూర్తి... కొవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఇతర దేశాలకు వ్యాక్సిన్లు అందించిన ప్రధాని మానవతా దృక్పథాన్ని ప్రశంసించారు.

పారదర్శక పాలన: గతంలో కేవలం నినాదాలకే పరిమితమైన సంక్షేమ పథకాలు, నేడు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా మధ్యవర్తుల ప్రమేయం, అవినీతి లేకుండా నేరుగా పేదల ఖాతాల్లోకి చేరుతున్నాయని రమేశ్ భూటాడ కొనియాడారు. 2004లో అహ్మదాబాద్‌లో ప్రధానిని కలిసిన నాటి జ్ఞాపకాలను ఐసీసీ చీఫ్ ట్రస్టీ హసు పటేల్ పంచుకున్నారు.

ఆర్టికల్ 370 రద్దు ద్వారా కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని చాటిచెప్పిన మోదీని వక్తలు 'ఒక తరానికి ఒక్కరు మాత్రమే జన్మించే నాయకుడిగా' అభివర్ణించారు. 1990 కశ్మీర్ అల్లర్ల నాటి చేదు అనుభవాలను గుర్తు చేసుకుంటూ... నేటి బలమైన రక్షణ విధానాలు, సర్జికల్ స్ట్రైక్స్, ఉగ్రవాదంపై కఠిన వైఖరి దేశ ప్రతిష్టను పెంచాయన్నారు.

యాస్మిన్ ఉదావాలా, రాహత్ సుల్తానా తదితరులు సమ్మిళిత భారత్, స్వచ్ఛ భారత్ పారిశు ధ్య ఉద్యమ విజయాలపై ప్రసంగించారు. గుజరాతీ, కశ్మీరీ పండిట్, తమిళ, ముస్లిం తదితర విభిన్న భారతీయ సమాజాలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి ప్రధానికి శుభాకాంక్షలు తెలిపాయి. నవభారత నిర్మాణంలో ప్రవాస భారతీయుల భాగస్వామ్యం నిరంతరం కొనసాగాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

నేపాల్‌కు రూ.15 వేల కోట్ల ప్యాకేజీ

ప్రధాని నరేంద్ర మోదీ



ఢిల్లీ: నేపాల్‌కు ప్రధాని నరేంద్ర మోదీ 24,000 కోట్ల నేపాలీ రూపాయల (భారత కరెన్సీలో రూ.15,109 కోట్లు) అభివృద్ధి ప్యాకేజీని ప్రకటించారు. భారత పర్యటనలో భాగంగా నేపాల్ ప్రధాని బాలేంద్ర షా సోమవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యా రు. ఈ సందర్భంగా విస్తృత చర్చలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఇరువురు నేతలు నేపాల్లో భారత్ సాయంతో చేపట్టే పలు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నుంచి నేపాల్‌లోని జనక్‌పుర్ ధామ్ మధ్య రైలును జెండా ఊపి ప్రారంభించారు. "భారత్, నేపాల్ మధ్య సంబంధం.. బంధుత్వం వంటిది. రెండు దేశాల మధ్య చెక్కు చెదరని విశ్వాసం ఉంది. ఒకరి పురోగతిలో ఒకరం భాగస్వా ములం. కష్ట సమయాల్లో అండగా ఉంటాం. ఈ ఏడాది చమురు సరఫరాకు సంబంధించి తీవ్ర సవాళ్లు ఎదురైనప్పటికీ.. నేపాల్కు ఇంధనం, ఎరువులు, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరా కొనసాగించాం. నేపాల్ పునర్నిర్మాణానికి, దీర్ఘకాలిక అభివృద్ధికి నేడు 24 వేల కోట్ల నేపాలీ రూపాయల అభివృద్ధి ప్యాకేజీని ప్రకటించాం" అని ప్రధాని మోదీ తెలిపారు. ఆగస్టులో నేపాల్లో సంభవించిన ఆకస్మిక వరదల వల్ల కలిగిన ప్రాణనష్టంపై భారత్ తరఫున సంతాపం ప్రకటించారు. "భారత్–నేపాల్ మధ్య సంబంధాలు హిమాలయాలంత దృఢంగా, సముద్రాలంత విశాలంగా ఉన్నాయి. భారత్ మాకు నమ్మకమైన పొరుగు దేశం. కష్టకాలంతోపాటు ప్రకృతి వైపరీత్యాల వంటి విపత్కర పరిస్థితుల్లో ఎల్లప్పుడూ అండగా నిలిచింది. పరస్పర గౌరవం, దృఢమైన విశ్వాసాలనేవి ఇరు దేశాల మధ్య సంబంధాలకు పునాది" అని బాలేంద్ర షా అన్నారు. శతాబ్దాల నాటి నేపాల్–భారత్ సంబంధా లను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రధాని మోదీతో చర్చలు జరిపినట్లు చెప్పారు.

జ్వాలా ఎంకే-1 డ్రోన్ మిసైల్ పరీక్ష విజయవంతం



జైపూర్: రక్షణ రంగంలో స్వావలంబన దిశగా భారత్ మరో కీలక ముందడుగు వేసింది. దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి స్వయంప్రతిపత్తి కౌంటర్ డ్రోన్ మైక్రో మిసైల్ వ్యవస్థ 'జ్వాలా ఎంకే-1'ను రాజస్థాన్‌లోని పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించింది. భారత రక్షణ రంగ సంస్థ ఐజీ డిఫెన్స్ ఈ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల నుంచి ఎదురవుతున్న ముప్పును సమర్థంగా ఎదుర్కొనే లక్ష్యంతో జ్వాలా ఎంకే-1ను రూపొందించినట్లు ఐజీ డిఫెన్స్ వెల్లడించింది. నిఘా, గూఢచర్యం, దాడుల కోసం వినియోగించే శత్రు డ్రోన్లను గుర్తించి, వాటి స్వభావాన్ని విశ్లేషించి, వాటిని అడ్డుకునేలా ఈ వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు తెలిపింది. ఐజీ డిఫెన్స్ వివరాల ప్రకారం.. జ్వాలా ఎంకే-1 సుమారు 2 నుంచి 5 కిలోమీటర్ల పరిధిలోని వైమానిక లక్ష్యాలను ఎదుర్కోగలదు. అలాగే 50 మీటర్ల నుంచి 5,000 మీటర్ల ఎత్తులో ఉన్న లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం దీనికి ఉంది. ఈ వ్యవస్థలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం 'గ్రిడ్' అనే కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం. ఇది వివిధ సెన్సార్ల నుంచి సమా చారాన్ని సేకరించి, గుర్తించిన లక్ష్యాలను విశ్లేషిస్తుంది. అనంతరం మిషన్ నిర్వహణ, నిర్ణయ ప్రక్రియ, లక్ష్యాన్ని ఎదుర్కొనే చర్యలను సమన్వయం చేస్తుంది. జ్వాలా ఎంకే-1ను 4ఞ4 వాహనంపై అమర్చిన బహుళ క్షిపణి ప్రయోగ వ్యవస్థ ద్వారా ప్రయోగించేలా రూపొందించారు. దీనివల్ల అవసరాన్ని బట్టి వివిధ ప్రాంతాలకు తరలించి మోహరించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాల్లో డ్రోన్ల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో సైనిక స్థావరాలు, కీలక రక్షణ ప్రాంతాల భద్రతకు ఇలాంటి కౌంటర్ డ్రోన్ వ్యవస్థలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి.

అనర్హుల రేషన్‌కార్డుల ఏరివేతకు రంగం సిద్ధం



ఢిల్లీ: దేశవ్యాప్తంగా అనర్హుల రేషన్ కార్డుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన (పీఎంజీకేఏవై) లో భారీగా అనర్హులు ఉన్నట్లు కేంద్రం గుర్తించింది. కారు, ఏసీ, ప్రభుత్వ ఉద్యోగం ఉన్నవారు కూడా ఉచిత రేషన్ ద్వారా లబ్ధి పొందుతున్నట్లు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధ్యయనంలో తేలింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 51,303 లబ్ధిదారుల కుటుంబాలపై కేంద్రం సమగ్ర సర్వే నిర్వహించింది. పట్టణ ప్రాంతాల్లోని ప్రాధాన్యతా కుటుంబాల్లో 15.7 శాతం మంది అనర్హులు ఉన్నట్లు బయట పడింది. పశ్చివబెంగాల్‌లో అత్యధికంగా 39.5 శాతం అన ర్హులు, త్రిపురలో 39.2 శాతం, తమిళనాడులో 38.7 శాతం, మేఘాలయలో 28.5 శాతం మంది అనర్హులు ఉన్నట్లు కనుగొ న్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే దేశవ్యాప్తంగా అనర్హుల రేషన్ కార్డుల ఏరివేతకు రంగం సిద్ధం చేసింది. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన కింద ఉచిత రేషన్ పంపిణీలో 13.2 శాతం మేర అనర్హులు ఉన్నట్లు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. జాతీయ సగటు 13.2 శాతం కాగా, పట్టణ ప్రాంతాల్లోని ప్రాధాన్యతా కుటుంబాల్లో అనర్హులు 15.7 శాతం వరకు ఉన్నట్లు అధికారులు కనుగొన్నారు. సంపన్న వర్గాలు కూడా రేషన్ కార్డులను కలిగి ఉండటం వల్ల ఖజానాపై రూ.వేల కోట్ల భారం పడటంతో పాటు నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతోందని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు ఒక నివేదిక సమర్పించారు. ఈ నివేదిక నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ కేవైసీ పూర్తి చేసి, అనర్హుల రేషన్ కార్డులను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్రం భావిస్తోంది.

పార్టీ ఫిరాయింపుల చట్టంపై కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: పార్టీ ఫిరాయింపుల చట్టం సంస్కరణలపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి న్యాయస్థానం నోటీసులను జారీచేసింది. కేంద్ర న్యాయశాఖ, పార్లమెంటరీ అఫైర్స్ మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది. పార్టీ ఫిరాయింపుల చట్టం, రాజ్యాం గంలోని పదో షెడ్యూల్‌లో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ ఎ.సేతు తరఫున న్యాయవాదులు ఆర్.సతీశ్‌కుమార్, జతిన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఎన్నికైన ప్రతినిధులు అనర్హత కేసులను తప్పించుకోవడానికి వ్యూహాత్మక రాజీనామాలు చేస్తున్నా రని పిటిషనర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అనర్హత విచారణ పెండింగ్‌లో ఉన్నప్పుడు లేదా రాబోతున్నప్పుడు రాజీనామా చేసి, పదో షెడ్యూల్ నిబంధనలను తప్పించుకోవడం, రాజకీయ పునర్‌వ్యవస్థీకరణలకు దారితీయడం, అసెంబ్లీల సంఖ్యాబలాన్ని మార్చడం జరుగుతోందని పిటిషనర్ తెలిపారు.

అనర్హత కేసులు పెండింగ్‌లో ఉన్నప్పుడు రాజీనామా చేసినా, ఆ కేసులు ముగియకూడదని పిటిషనర్ పేర్కొన్నారు. స్పీకర్/ఛైర్మన్ రాజీనామాను స్వచ్ఛందంగా, నిజమైనదేనా అని ఆధారాలతో పరిశీలించి కారణాలతో కూడిన ఉత్తర్వు ఇవ్వాలని కోరారు. రాజీనామాలు, అనర్హత కేసులపై సమయబద్ధంగా, పారదర్శకం గా, కారణాలతో నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పీకర్ – కేంద్రీకృత విచారణ వ్యవస్థపై సంస్థాగత సమీక్ష జరపాలని పిటిషనర్ కోరారు. హంగ్ అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటుకు ఉన్న మెజారిటీని అసెంబ్లీలోనే (సభ్యులు ఆర్టికల్ 188 కింద ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత) పరీక్షించాలని విన్నవించారు. అనర్హత విచారణ పెండింగ్‌లో ఉన్నప్పుడు రాజీనామా చేసినా అనర్హత విచారణను రద్దు చేయకూడదని కోరారు. స్పీకర్ ఈ రెండిం టిపైనా రాజీనామా, అనర్హత కారణాలతో ఉత్తర్వులు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు పిటిషనర్ విజ్ఞప్తి చేశారు.



చట్టం తెలియకుండా బాహుబలిలా వ్యవహరించొద్దు..

న్యాయమూర్తిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ: న్యాయమూర్తులు తమ అధికార పరిధిని దాటి వ్యవహరించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. చట్టాన్ని పూర్తిగా అర్థం చేసుకోకుండా అధికారాన్ని దూకుడుగా వినియోగిం చవద్దని తేల్చి చెప్పింది. ఈ మేరకు బిహార్‌కు చెందిన ఓ సెషన్స్ కోర్టు న్యాయమూర్తిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాన్ని పాటించలేదనే కారణంతో ఓ పోలీసు అధికారిని కోర్టు ధిక్కరణ దోషిగా నిర్ధారించి జరిమానా విధించడాన్ని ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. బాహుబలి మాదిరిగా వ్యవహరించ వద్దంటూ న్యాయమూర్తికి చురకలు అంటించింది. బిహార్‌కు సంబంధించిన ఓ కేసుపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. పోలీసు సూపరిం టెండెంట్‌ను న్యాయమూర్తి కోర్టుకు పిలిపించి అదే రోజు ఆయన ను దోషిగా నిర్ధారించడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం తెలిపింది. ఈ వ్యవహారంలో జడ్జి తీరు దూకుడుగా ఉందని వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా ధర్మాసనంలోని జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయమూర్తికి చట్టంపై ఉన్న అవగాహన తీవ్ర నిరాశ కలిగిస్తోందని పేర్కొన్నారు. న్యాయం చేయాలనే ఉద్దేశం ఉన్నప్పటికీ, న్యాయ ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, పరిమితులను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చట్టంలోని కీలక అంశాన్ని జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి వివరించారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 384, పాత క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 345 పరిధిని న్యాయమూర్తి సరిగ్గా అర్థం చేసుకోవాలని జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి సూచించారు. కోర్టులో విచారణ సమయంలో ఎవరినైనా కొట్టడం, న్యాయస్థానాన్ని దూషించడం లేదా కోర్టు ఆదేశించినప్ప టికీ బయటకు వెళ్లడానికి నిరాకరించడం వంటి చర్యలను నేరాలుగా పరిగణించవచ్చని ధర్మాసనం వివరించింది. అయితే, కోర్టు ఆదేశించినప్పటికీ పోలీసు అధికారి ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని కోర్టు సమక్షంలో జరిగిన నేరంగా పరిగణిం చలేమని స్పష్టం చేసింది. ఇలాంటి సందర్భాల్లో చట్టం నిర్దేశించిన ప్రత్యేక న్యాయ ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుందని పేర్కొం ది. విచారణ సందర్భంగా న్యాయమూర్తిని బాహుబలి మాదిరిగా వ్యవహరించవద్దని చెప్పాలని పిటిషనర్ తరఫు న్యాయవాదికి సూచించింది. న్యాయమూర్తులు తమ అధికార పరిధిని తెలుసు కుని వ్యవహరించాలని, న్యాయాధికారాలను ఇష్టానుసారంగా వినియోగించకూడదని ధర్మాసనం హెచ్చరించింది. అవసరమైతే న్యాయ అకాడమీలో మరింత శిక్షణ పొందాలనీ సూచించింది.

ధ్రువ్ రాఠీకి నాన్ బెయిలబుల్ వారెంట్

ఢిల్లీ: ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీకి ఢిల్లీ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. 2018 నాటి పరువు నష్టం కేసులో ఆయనపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఢిల్లీలోని సాకేత్ కోర్టుకు చెందిన జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ అనమ్ రయీస్ ఖాన్ సోమవారం ఈ ఆదేశాలు ఇచ్చారు. ఈ కేసులో తదుపరి విచారణను డిసెంబర్ 3కు వాయిదా వేశారు. 2018లో ధ్రువ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో పోస్ట్ చేసిన వీడియో ఈ వివాదానికి మూల కారణం. 2018 మే నెలలో ధ్రువ్ రాఠీ తన యూట్యూబ్ ఛానల్‌లో 'బీజేపీ ఐటీ సెల్ పార్ట్-2' పేరుతో ఓ వీడియోను విడుదల చేశారు. అందులో బీజేపీ ఐటీ సెల్ తనను అప్రతి ష్ఠపాలు చేసేందుకు లంచం ఇవ్వడానికి ప్రయత్నించిందని వికాస్ పాండే అనే బీజేపీ సోషల్ మీడియా మద్దతుదారు ఆరోపించినట్లు రాఠీ పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని వికాస్ పాండే అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 2018లోనే ధ్రువ్ రాఠీపై క్రిమినల్ పరువు నష్టం కేసు దాఖలు చేశారు



చైనా నుంచి బంగ్లాదేశ్‌కు నౌక
స్వాధీనం చేసుకున్న ఇండోనేషియా





ఇండోనేషియా: చైనా నుంచి బంగ్లాదేశ్‌కు వెళుతున్న ఓ కార్గో నౌకను ఇండోనేషియా నౌకాదళ అధికారులు అడ్డుకున్నారు. ఆ నౌకలో ఉన్న రసాయనాలు, లక్షల సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నౌకలో 405 టన్నుల సోడియం పర్‌క్లోరేట్ ఉన్నట్లు గుర్తించారు. రాకెట్లు, క్షిపణుల ఇంధన తయారీలో ఉపయోగించే శక్తిమంతమైన ఆక్సీకరణ రసాయనమే సోడియం పర్‌క్లోరేట్. స్వాధీనం చేసుకున్న ఆ రసాయన పరిమాణంతో సుమారు 100 క్షిపణుల వరకు తయారు చేయవచ్చని ఇండోనేషి యా నౌకాదళ అధికారులు వెల్లడించారు. ఆ రసాయన నిల్వలను ఎవరికి పంపిస్తున్నారు అన్న దానిపై దర్యాప్తు జరుపుతున్నారు. ఢాకాకు చెందిన ది బిజినెస్ స్టాండర్డ్ (టీబీఎస్) పత్రిక ఈనెల 23న ఈ మేరకు కథనం ప్రచురించింది. టీబీఎస్ కథనం ప్రకారం.. కొమొరోస్ దేశ జెండాతో ప్రయాణిస్తున్న ఎంవీ స్టార్‌లైస్ నౌక.. చైనాలోని లియాన్యుంగాంగ్ పోర్టు నుంచి బంగ్లాదేశ్‌లోని మోంగ్లా పోర్టుకు బయలుదేరింది. ఈనెల 7న ఉత్తర సుమత్రాలోని బెలావాన్ సమీపంలో ఇండోనేషియా జలాల్లోకి వచ్చినపుడు నౌకాదళ అధికారులు ఆ నౌకను అడ్డుకున్నారు. వాస్తవానికి ఈ నౌక ఈనెల 8న మోంగ్లా పోర్టుకు చేరుకోవాల్సి ఉంది. నౌక అనుమానాస్పదంగా కదలడం, ముందుగా నిర్ణయించిన మార్గాన్ని పక్కనపెట్టి బెలావాన్ జలాల్లో అనూహ్యంగా ఆగడంతో నౌకాదళ అధికారులు నౌకను సీజ్ చేసి తనిఖీ చేశారు.

రసాయనాల తరలింపుపై దర్యాప్తు

నౌకలోని మొత్తం 36 కంటైనర్లను తనిఖీ చేయగా.. వాటిలో 15 కంటైనర్లలో 405 టన్నుల సోడియం పర్‌క్లోరేట్ ఉన్నట్లు గుర్తించారు. అంతేకాకుండా 54 ప్యాలెట్లలో లక్షల సంఖ్యలో 4జీ ఎల్‌టీఈ సిమ్ కార్డులను కూడా అధికారులు స్వాధీనం చేసుకు న్నారని ది బిజినెస్ స్టాండర్డ్ (టీబీఎస్) పత్రిక వెల్లడించింది. ఈ వ్యవహారంపై ఇండోనేషియా నౌకాదళం దర్యాప్తు చేపట్టింది. నౌకలోని సిబ్బందిని విచారించడంతో పాటు సరుకు రవాణాకు సంబంధించిన పత్రాలు, రసాయనాల తరలింపు వెనుక ఉన్న కారణాలను పరిశీలిస్తోంది. ఈనెల 20న బెలావాన్‌లోని నౌకాదళ ప్రాంతీయ కమాండ్-1 ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నౌక స్వాధీన వివరాలను వెల్లడించింది. ఈ సరుకును రవాణా చేస్తున్న షిప్పింగ్ కంపెనీ, సరుకు యజ మానులు, బంగ్లాదేశ్‌లోని అసలు సరుకు స్వీకర్తల వివరాలను అధికారులు ఇంకా వెల్లడించలేదు. బంగ్లాదేశ్‌కు చెందిన దిగుమతిదారుడి గుర్తింపు కూడా తెలియరాలేదని టీబీఎస్ పేర్కొంది.

ఆసియాలో మూడో శక్తిమంతమైన దేశం భారత్



ఆస్ట్రేలియా: ఆసియా పవర్ ఇండెక్స్-2025లో 'ప్రధాన శక్తి' హోదాకు భారత్ చేరుకుందని ఆస్ట్రేలియా సంస్థ లోవీ ఇనిస్టి ట్యూట్ వెల్లడించింది. ఆసియాలోనే మూడో శక్తిమంతమైన దేశంగా భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నట్లు తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ రెండో అతి శక్తిమంతమైన నేతగా రికార్డు సృష్టించారు. పెరిగిన ప్రాంతీయ రక్షణ భాగస్వామ్యం, ఆగ్నేయా సియాకు బ్రహ్మోస్ క్షిపణుల అమ్మకాలు దేశ రక్షణ వ్యవస్థలను బలోపేతం చేశాయని పేర్కొంది. అదే సమయంలో, స్థిరమైన వాణిజ్య, పెట్టుబడి సంబంధాలు, ఆర్థిక సంబంధాలు దేశాన్ని మరింత ముందుకు నడిపించినట్లు తెలిపింది. ఆసియా దేశాల శక్తి సామర్థ్యాలు, చూపించే ప్రభావం ఆధారంగా వార్షిక ఆసియా పవర్ ఇండెక్స్‌ను నిర్ణయిస్తారు. ఆసియా పవర్ ఇండెక్స్-2025లో 40 పాయింట్ల స్కోరుతో ఉన్న భారత్.. ఈ ఏడాదిలో 0.5 పాయింట్లు మెరుగుపడి 40.5 పాయింట్లకు చేరింది. దీంతో 2018 తర్వాత చైనాతో అంతరం భారీగా తగ్గింది. 100 పాయింట్లకు గానూ అమెరికా 78.9, చైనా 73.6 స్కోరుతో 2026 నాటికి ఆసియాలో అగ్రరాజ్యాలుగా నిలిచాయి. చైనా అధ్యక్షుడు జిన్పింగ్ తర్వాత రెండో అత్యంత సమర్థమైన నాయకుడిగా నిలిచారు.

ఎన్విడియా చిప్స్ స్మగ్లింగ్ వెనుక చైనా వ్యాపారి!

న్యూయార్క్/సింగపూర్: ఎన్విడియా చిప్స్‌ను చైనాకు అక్రమంగా తరలించడంలో ఆ దేశ గూఢచారిణిగా అనుమాని స్తున్న ఆలిస్ హువాంగ్ పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆలిస్ తెరముందు వక్తి మాత్రమేనని, తెరవెనుక చైనా వ్యాపారవేత్త ఒకరు ఉన్నారని వాల్‌స్ట్రీట్ జర్నల్ (డబ్ల్యూఎస్‌జే) నివేదిక వెల్లడించింది. సింగపూర్‌లో మోసం అభియోగాలు ఎదుర్కొంటున్న 52 ఏళ్ల చైనా జాతీయుడు లీ మింగ్.. ఎన్విడియా ఏఐ చిప్‌లను చైనాకు అక్రమంగా తరలించే నెట్‌వర్క్‌లో భాగమైన సింగపూర్ సంస్థ మెగాస్పీడ్ కార్యకలాపాలు, వ్యాపార నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించినట్టు వాల్‌స్ట్రీట్ జర్నల్ నివేదిక వెల్లడించింది. సింగపూర్‌కు చెందిన మెగాస్పీడ్ సంస్థలో ఆలిస్, ఆమె భర్త కాంగ్ వీలతో కలిసి లీ మింగ్ పనిచేశాడు.



దలైలామా వారసత్వంపై భారత్‌తో సంప్రదింపులు

అమెరికా కాంగ్రెస్ ద్వైపాక్షిక కమిషన్ సిఫార్సు

అమెరికా: దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియలో చైనా జోక్యాన్ని అడ్డుకునేందుకు భారత్‌తో ఉన్నతస్థాయి సంప్రదింపులు జరపాలని అమెరికా కాంగ్రెస్‌కు చెందిన ద్వైపాక్షిక కమిషన్ సిఫార్సు చేసింది. 14వ దలైలామా వారసుడి ఎంపికకు సంబం ధించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించింది. అమెరికా-చైనా ఆర్థిక, భద్రతా సమీక్ష కమిషన్ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో ఈ మేరకు ప్రతిపాదనలు చేసింది. దలైలామా వారసుడిని గుర్తించి అధికారికంగా ప్రకటించే ఏకైక చట్టబద్ధమైన అధికారం గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్‌కే ఉండాలని నివేదిక స్పష్టం చేసింది. వారస త్వ ప్రక్రియను అంతర్జాతీయ స్థాయిలో ఆధిపత్య పోరుగా మార్చేందుకు చైనా ప్రయత్నించే అవకాశముందని అమెరికా-



చైనా ఆర్థిక, భద్రతా సమీక్ష కమిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో తనకు అనుకూలమైన ఫలితం వచ్చేలా ఒత్తిడి తేవడం, ఇతర బలవంతపు చర్యలకు దిగడం వంటివి చైనా చేయవచ్చని హెచ్చరించింది. చైనా ఎంపిక చేసిన లేదా నియమించిన దలైలా మా వారసుడిని అమెరికా గుర్తించకూడదనే విధానాన్ని కాంగ్రెస్ ఆమోదించాలని నివేదిక సూచించింది. ఈ విధానాన్ని అమలు చేయడంతోపాటు వారసత్వ ప్రక్రియకు సంబంధించి అమెరికా ప్రభుత్వం ముందస్తుగా సన్నద్ధం కావాలని పేర్కొంది. ఇందులో భాగంగా భారత ప్రభుత్వంతో విదేశాంగ శాఖ కార్యదర్శి ఉన్నత స్థాయి సంప్రదింపుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించిం ది. చైనా ప్రభావాన్ని విస్తరించేందుకు చేపట్టే ప్రయత్నాలపై నిఘా సమాచారాన్ని పరస్పరం పంచుకోవడం సహా వారసత్వ ప్రక్రియకు సంబంధించిన అత్యవసర పరిస్థితులపై భారత్‌తో సమన్వయం చేసుకోవాలని నివేదిక పేర్కొంది.

చర్చలు విఫలమైతే దాడులే...

ఇరాన్‌కు ట్రంప్ మరో వార్నింగ్



అమెరికా: పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు జరుగుతున్న చర్చలు విఫలమైతే వచ్చే ఏడాది ఇరాన్‌పై దాడులు చేసే అవకా శం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న చర్చలు అర్థరహితమని అంసతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఇరాన్ చర్చలను సాగదీయడం మొదలు పెట్టిందని మండిపడ్డారు. మిడ్‌టర్మ్ ఎన్నికల తరువాత దూకుడుగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. 'మిడ్‌టర్మ్ ఎన్నికల తరువాత వారు మరింత దూకుడుగా మారారు. చర్చలు జరుపుతూనే ఉంటారు. సాగదీస్తూనే ఉంటా రు. అంతా చెత్త' అని మండిపడ్డారు. హర్మూజ్‌లో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ పోర్టుల నుంచి రాక పోకలు లేకుండా అమెరికా దిగ్బంధనం కొనసాగిస్తోంది. ఇరు దేశాలు అడపాదడపా పరస్పర దాడులను కొనసాగిస్తున్నాయి. ఇవి భవిష్యత్తులోనే కొనసాగే అవకాశం ఉందని ట్రంప్ అన్నారు. తాము విధించిన దిగ్బంధనాన్ని ఇరాన్ సవాలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. 'వాళ్లు మాకు సవాలు విసరాలనే అశిస్తున్నా. అలా చేస్తే వారు జలసమాధి అవుతారు' అని ట్రంప్ హెచ్చరించారు. ఇదిలా ఉంటే ఇరాన్‌లోని పలు నగరాల్లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనల జరుగుతున్నాయి. ఈ నిరసనలను కొనసాగించాలని ట్రంప్ ఇరాన్ ప్రజలకు పిలుపునిచ్చారు.

లిబియాలో రష్యా యుద్ధనౌక 'మెర్క్యూరీ' ధ్వంసం!



లిబియా: రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. దక్షిణ ఉక్రెయిన్‌కు వెయ్యి మైళ్లకు పైగా దూరంలో ఉన్న లిబియాలోని బెంఘాజీ ఓడరేవు వద్ద రష్యా నౌకాదళానికి చెందిన యుద్ధనౌక 'మెర్క్యూరీ'.. అనుమానిత ఉక్రెయిన్ సముద్ర డ్రోన్ దాడిలో మునిగిపోయినట్లు తెలుస్తోంది. తూర్పు లిబియా ప్రభుత్వ అధికారుల ప్రకారం ఇంధ నం సామగ్రి కోసం బెంఘాజీ ఓడరేవులో నిలిపి ఉంచిన రష్యా నావికాదళ కార్వెట్ (చిన్న తరహా యుద్ధనౌక) 'మెర్క్యూరీ'పై ఆదివారం తెల్లవారుజామున దాడి జరిగింది. నాలుగు ఉక్రెయిన్ సముద్ర డ్రోన్లను అడ్డుకుని ధ్వంసం చేయగా, మరో రెండు డ్రోన్లు నౌకను ఢీకొట్టడంతో భారీ పేలుడు సంభవించింది. ఉపగ్రహ చిత్రాల్లో ఆ యుద్ధనౌక మునిగిపోయినట్లు కనిపించింది. 'మెర్క్యూరీ'పై దాడి జరిగిన కొన్ని గంటలకే బెంఘాజీ తీరానికి సమీపంలో సైనిక సామగ్రిని తీసుకెళ్తున్నట్లు భావిస్తున్న రష్యా అనుబంధ సరుకు రవాణా నౌక 'అస్కలాన్'పై కూడా సముద్ర డ్రోన్ దాడిజరిగింది.ఈపేలుడులో గాయపడిన సిబ్బం దిని లిబియా నావికాదళం రక్షించిచికిత్స అందిస్తోంది.

యూట్యూబ్ రూ.27 వేల కోట్ల పరిహారం!

న్యూయార్క్: విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్న ఆరోపణల నేపథ్యంలో అమెరికాలోని వేలాది పాఠశాలలతో యూట్యూబ్ సుమారు రూ.27 వేల కోట్ల (3 బిలియన్ డాలర్ల) పరిహారం చెల్లించడానికి సిద్ధమైనట్లు తెలిసింది. విద్యార్థులను వీడియోలకు బానిసలుగా మార్చేలా తన ప్లాట్‌ఫామ్ ను రూపొందించిందని, త ద్వారా వారి మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిందని అమెరికాలోని వేలాది స్కూల్ డిస్ట్రిక్ట్‌లు ఆరోపణలు చేశాయి. ఈ క్రమంలో ఆయా పాఠశాలలకు 3బిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించేందుకు యూట్యూబ్ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. ఈ పరిహారం చెల్లింపు అమలైతే అమెరికాలో పాఠశాల జిల్లాలతో ఒక సంస్థ కుదుర్చుకున్న అతిపెద్ద ఒప్పందంగా నిలవనుంది.

భారత్‌కు దక్కని విజయం





న్యూజిలాండ్‌తో తొలి టెస్టు డ్రా

వెల్లింగ్టన్: న్యూజిలాండ్, భారత జట్ల మధ్య తొలి టెస్టు మ్యాచ్ డ్రా అయింది. రెండో ఇన్నింగ్స్‌లో కివీస్ బ్యాటర్లు అద్భుతంగా పోరాడారు. మరీ ముఖ్యంగా డారిల్ మిచెల్ (49: 186 బంతుల్లో), గ్లెన్ ఫిలిప్స్ (20, 120 బంతుల్లో) పట్టువ దల్లేదు. 43 ఓవర్ల పాటు క్రీజ్లో పాతుకుపోయి మరీ ఆరో వికెట్‌కు 63 పరుగులు చేశారు. దీంతో చివరి రోజు ఫలితం తేలేలా కనిపించకపోవడంతో మరో 16 ఓవర్లు ఉండగానే మ్యాచ్‌ను డ్రా చేసుకొనేందుకు ఇరు జట్ల కెప్టెన్లు అంగీకరిం చారు.

రెండో టెస్టు మ్యాచ్ శుక్రవారం నుంచి జరగనుంది. ఎనిమిది మంది వేసినా..కివీస్ ఆరో వికెట్ కోసం ఏకంగా ఎనిమిది మంది బౌలర్లతో భారత్ బంతులేయించింది. ఆఖరి ధ్రువ్ జురెల్ కూడా ఒక ఓవర్ వేయించడం గమనార్హం. పిచ్ నుంచి బౌలర్లకు పెద్దగా సహకారం లభించకపోవడంతో ఫలితం టీమిండియాకు అనుకూ లంగా రాలేదు. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 120 ఓవర్లలో 239/5 స్కోరు చేసింది. ప్రసిద్ధి 2.. అన్షుల్ కాంబోజ్, బుమ్రా, సుందర్ తలో వికెట్ తీశారు. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 368 పరుగులు చేయగా.. భారత్ 720/9 (డిక్లేర్డ్) చేసి ఆధిక్యం సాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో భారీ శతకం చేసిన హెన్రీ నికోల్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వరించింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో కివీస్ 72.33 శాతం నుంచి 66.67 శాతా నికి తగ్గి మూడో స్థానానికి పడిపోగా.. టీమిండియా మాత్రం 51.52 శాతం నుంచి 50 శాతం తగ్గినా నాలుగో ప్లేస్‌ను నిలబెట్టుకుంది.

పోరాడినా.. భారత్ 'ఎ' జట్టుకు ఓటమి

దోహా: ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ వన్డే టోర్నీ రెండో మ్యాచ్‌లో భారత్ 'ఎ' పరాజయం చవిచూసింది. ఆదివారం జరిగిన ఈ గ్రూప్ 'బి' మ్యాచ్‌లో పాకిస్థాన్ 48 పరుగులతో నెగ్గింది. తొలుత పాకిస్థాన్ 49.2 ఓవర్లలో 313 పరుగులకు ఆలౌటైంది. భారీ ఛేదనలో భారత్ 'ఎ' 49.1 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ తిలక్ వర్మ (100) సెంచరీ చేశాడు. ఓపెనర్ అభిషేక్ శర్మ (70), షాబాజ్ అహ్మద్ (56) పోరాడారు. 26/2తో కష్టాల్లో పడిన దశలో అభిషేక్-తిలక్ మూడో వికెట్‌కు 67 పరుగులతో పరిస్థితి చక్కదిద్దారు. ఆ తర్వాత స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు కోల్పోయిన భారత్ 'ఎ' 129/6తో నిలిచింది. కానీ తిలక్, షాబాజ్ ఏడో వికెట్‌కు 112 పరుగులు జోడించి మ్యాచ్‌పై ఆశలు రేపారు. అయితే షాబాజ్ అవుట్ కావడంతో భారత్ 'ఎ' ఆశలు అడుగంటాయి.



మ్యాక్స్‌దే లాస్‌వెగాస్ గ్రాండ్ ప్రీ

లాస్‌వెగాస్: రెడ్‌బుల్ రేసర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ లాస్‌వెగాస్ గ్రాండ్ ప్రీలో తనకు తిరుగులేదని నిరూపించాడు. నాలుగేళ్లలో మూడోసారి ఇక్కడ విజేతగా నిలిచాడు. ఫైనల్ రేసును వెర్‌స్టాపెన్ ప్రథమస్థానంతో ముగించాడు. నోరిస్ 2, పియాస్ట్రి 3 స్థానాల్లో నిలిచారు.

హైదరాబాద్ గెలుపు
సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ

కోల్‌కతా: సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టోర్నీలో హైదరాబాద్ రెండో విజయం అందుకుంది. ఇక్కడ జరిగిన గ్రూప్ 'డి' మ్యాచ్‌లో 4 వికెట్లతో ఉత్తరాఖండ్‌ను ఓడించింది. మొదట ఉత్తరాఖండ్ 19.2 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. యువరాజ్ (59), అన్వీష్ (43) మాత్రమే రాణించారు. కెప్టెన్ మిలింద్ (4/25) నాలుగు, రక్షణ్ (3/24) మూడు, అజయ్ (2/24) రెండు వికెట్లు పడగొట్టారు. ఛేదనలో హైదరాబాద్ 15.3 ఓవర్లలో 149/6 స్కోరు చేసి నెగ్గింది. హిమతేజ (77) హాఫ్ సెంచరీతో మెరిశాడు.





సెమీస్‌కు మనమ్మాయిలు

థాయ్‌లాండ్‌పై7-0తో విజయం
హాకీ ఆసియా చాంపియన్స్ ట్రోఫీ

భోపాల్: ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో భారత మహిళల హాకీ జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. హ్యాట్రిక్ విజయాలతో సెమీఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. ఆదివారం ఇక్కడ జరిగిన పోరులో భారత్ 7-0తో థాయ్‌లాండ్‌ను చిత్తుగా ఓడించింది. దీపిక హ్యాట్రిక్ గోల్స్‌తో విజృంభించగా, నవ్‌నీత్ కౌర్ రెండు గోల్స్‌తో చెలరేగింది. ముంతాజ్, సునెలిటా టొప్పో చెరో గోల్ చేశారు. అంతకుముందు మలేసియా, దక్షిణ కొరియాలపై గెలిచిన భారత అమ్మాయిలు.. వరుసగా మూడో గెలుపుతో మరో రెండు మ్యాచ్‌లుండగానే సెమీస్‌లో అడుగుపెట్టారు.

డ్రా అయినా అరుదైన రికార్డ్

ఒకే ఇన్నింగ్స్‌లో 8 మంది బౌలర్లు!

వెల్లింగ్టన్: వెల్లింగ్టన్ వేదికగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన తొలి టెస్టు డ్రా ముగిసింది. విజయం కోసం టీమిండియా చివరి వరకు పోరాడిన ఫలితం దక్కలేదు. మ్యాచ్ డ్రాగా ముగిసినప్పటికీ భారత్ మాత్రం ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. వెల్లింగ్టన్ టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ శుబ్‌మన్ గిల్ ఎనిమిది మందితో బౌలింగ్ చేయించాడు. ఇలా ఒక టెస్టు మ్యాచ్‌లో ఎనిమిది లేదా అంతకంటే ఎక్కువ బౌలర్లను ఉపయోగించడం ఇది 28వ సారి.

కివీస్‌తో జరిగిన తొలి టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున ఎనిమిది మంది బౌలింగ్ చేశారు. రెగ్యులర్ బౌలర్స్ అయిన బుమ్రా (20 ఓవర్లు), ఆకాశ్ దీప్ (20 ఓవర్లు), అన్షుల్ కాంబోజ్ (22 ఓవర్లు), ప్రసిద్ధ క్రిష్ణ (19 ఓవర్లు), వాషింగ్టన్ సుందర్ (35 ఓవర్లు) బౌలింగ్ వేశారు. వీరికి అదనంగా పడిక్కల్ (ఒక ఓవర్), జైస్వాల్ (రెండు ఓవర్లు), ధ్రువ్ జురెల్ (ఒక ఓవర్) తమ వంతుగా బౌలింగ్ ప్రదర్శన చేశారు. ఇక చివరగా ఈ ఏడాది ఆగస్టులో కొలంబో వేదికగా శ్రీలంకతో జరిగిన టెస్టులో భారత్ తరఫున ఎనిమిది లేదా అంతకంటే ఎక్కువ మందితో బౌలింగ్ చేశారు. గతంలో రెండు సందర్భాల్లో మాత్రమే రెండు వరుస టెస్టుల్లో ఒక ఇన్నింగ్స్‌లో ఎనిమిది మంది భారత బౌలర్లు బౌలింగ్ వేశారు.

1952 డిసెంబర్‌లో కోల్‌కతా వేదికగా పాకిస్థాన్‌తో టెస్టులో, ఆ తర్వాత వెంటనే 1953 జనవరిలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో టీమిండియా ఈ ప్రయోగం చేసింది. ఆ తర్వాత 1963, 1964 లో ఇంగ్లండ్‌తో రెండు వరుస టెస్టుల్లో ఇలాగే భారత్ నుంచి ఎనిమిది మంది బౌలింగ్ వేయడం విశేషం. అలానే వెల్లింగ్టన్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 42 మెయిడెన్ ఓవర్లు వేసింది. డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్‌లో ఒక జట్టు ఇన్నింగ్స్‌లో ఇదే అత్యధికం. 2015లో సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఒక ఇన్నింగ్స్‌లో 89 ఓవర్లు మెయిడెన్లు వేయడం విశేషం.



చైతన్య రథం
సినిమా
మంగళవారం 24 నవంబరు 2026 XI

అనిల్ పెన్నుకు తారక్ మాస్ తోడైతే...

ప్రస్తుతం టాలీవుడ్‌లో సేఫ్ ప్రాజెక్ట్స్ అందివ్వగల డైరెక్టర్ ఎవరంటే అనిల్ రావిపూడి పేరే వినిపిస్తోంది. ఇప్పటి దాకా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన తొమ్మిది చిత్రాలు నిర్మాతలకు లాభాలు తెచ్చినవే కావడం విశేషం. మొదటి సినిమా 'పటాస్' మొదలు మొన్న వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' దాకా అనిల్ సినిమాలు జనాన్ని భలేగా అలరించాయి. అనిల్ పదో చిత్రంగా 'జనవరి 12 విడుదల' జనం ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ మూవీ ప్రమోషన్స్‌ను కూడా అనిల్ వైవిధ్యంగా రూపొందించడం జనాన్ని ఆకట్టు కుంటోంది. ఈ సినిమా రిలీజ య్యాక యన్టీఆర్‌తో అనిల్ రావిపూడి సినిమా పట్టాలెక్కనుంది. ఇక నందమూరి హీరోలతో అనిల్ రావిపూడి అనుబంధం కూడా ప్రత్యేకమైనదే. నందమూరి కళ్యాణ్ రామ్ నటించి, నిర్మించిన 'పటాస్' చిత్రంతోనే అనిల్ డైరెక్టర్ గా పరిచయం అయ్యారు. ఇక ఇప్పటి దాకా అనిల్ తెరకెక్కించిన అన్ని చిత్రాల్లోనూ కామెడీయే డామినేట్ చేసింది. అయితే ఒకే ఒక్క 'భగవంత్ కేసరి'లో బాలకృష్ణ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొనిమరీ రక్తి కట్టించారు అనిల్. అలాగే ఆ సినిమా సైతం అనిల్ చిత్రాల్లో ప్రత్యేకంగా నిలుస్తూ, జాతీయ స్థాయిలో ప్రాంతీయ ఉత్తమ చిత్రంగా నిలచింది. ఇలా నందమూరి హీరోస్‌తో అనుబంధం ఉన్న అనిల్ తొలిసారి యన్టీఆర్ తో ఓ సినిమా రూపొందించబోతున్నారు. కాబట్టి ఆ మూవీ సైతం ఓ స్పెషల్ కాగలదని ఫ్యాన్స్ భావిస్తున్నారు. రాబోయే పొంగల్‌లో అనిల్ సినిమా ఎలా సందడి చేస్తుందో? తరువాత యన్టీఆర్ మూవీని ఎలా తెరకెక్కిస్తారో? అన్న ఆసక్తి అభిమానుల్లో చోటు చేసుకుంది. మరి యన్టీఆర్–అనిల్ కాంబో ప్రాజెక్ట్ ఎప్పుడు ఎలా పట్టాలెక్కుతుందో చూడాలి.



ఆసక్తిగా 'ది ఇండియన్ బార్డర్' పోస్టర్



దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కే చిత్రాలకు ప్రేక్షకుల్లో ఎప్పుడూ ప్రత్యేకమైన ఆదరణ ఉంటుంది. తాజాగా అలాంటి ఒక ఆసక్తికరమైన కథాంశంతో రూపొందిన చిత్రం 'ది ఇండియన్ బార్డర్'. ఆర్ట్ ఇన్ హార్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై నివేద్య రెడ్డి నిర్మాణంలో, డి.ఎస్. బాషా కథనం, మాటలు, దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఇందులో కిరణ్ యార్లగడ్డ, ఆదర్శ్, సీనియర్ నటుడు మురళీ మోహన్, మేఘా శ్రీ, సింధు తులాని తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబం ధించిన షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు అన్నీ పూర్తవడంతో, త్వరలోనే గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం తాజాగా విడుదల చేసిన కాన్సెప్ట్ పోస్టర్ అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. పోస్టర్ మధ్యలో పదునైన ముళ్ల కంచె ఉండగా.. ఒకవైపు భారత జెండా రెపరెపలాడుతుండగా, భారత ఆర్మీ యూనిఫామ్‌తో మన సైనికుడు ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. మరోవైపు పాకిస్తాన్ జెండా నేపథ్యంలో పాక్ సైనికుడు గంభీరంగా కనిపిస్తున్నాడు. ఇద్దరు సైనికుల ముఖా లను, హెల్మెట్‌పై ఉన్న ఇరు దేశాల అధికారిక చిహ్నాలను ఒకే ఫ్రేమ్‌లో అద్భుతంగా డిజైన్ చేసిన విధానం సినిమాలోని ఉత్కంఠకు అద్దం పడుతోంది. దేశభక్తిని చాటిచెప్పే ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని అందిస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక ఈ సినిమా ఆడియో హక్కులను ప్రముఖ సంస్థ కె మ్యూజిక్ సొంతం చేసుకోగా, ఇటీవల విడుదలైన 'జిందా రహేన్ తో డ్యూటీ' పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచి మంచి స్పందన రాబట్టుకుంది. కిరణ్ యార్లగడ్డ కథ అందించిన ఈ చిత్రానికి ఆనంద్ మంత్ర సంగీతం సమకూర్చారు. నలినికాంత్ కొండపల్లి సినిమాటోగ్రఫీ అందించగా, కె.రమేష్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. హర్నాథ్ సింగులూరి, గౌరీ శంకర్ నడిపల్లి సాహిత్యం అందించారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని ప్రమోషనల్ అప్‌డేట్లు, విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

ఆయన నాలో ప్రత్యేకతను గుర్తించారు

'ఇప్పటిదాకా నన్ను గ్లామర్ డాల్‌గా, డాన్సర్‌గా మాత్రమే తెరపై చూశారు. ఇప్పుడు నాలోని కొత్త యాంగిల్ బయటకు రాబోతుంది. మందారం పాత్రతో కొత్త డింపుల్‌ను చూస్తారు. ఈ క్రెడిట్ అంతా దర్శకుడికే దక్కుతుంది" అని డింపుల్ హయాతీ అన్నారు. శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటిస్తున్న 'భోగి' చిత్రంలో డింపుల్ హయాతీ మందారం పాత్రలో కనిపించనున్నారు. కె.కె. రాధామోహన్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రానికి సంపత్ నంది దర్శకత్వం వహించారు. ఈ నెల 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డింపుల్ మాట్లాడుతూ 'తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని, నలుగురిలో ప్రత్యేకంగా నిలవాలని ప్రతి ఆర్టిస్ట్ కలలు కంటుంటారు. మన దగ్గరకు వచ్చిన అవకాశాల్లో ఏది చేయగలమో, ఏది



మంచిదో అదే ఎంచు కుంటాం. అలా వచ్చిన అవకాశమే 'భోగి' చిత్రంలోని మందారం పాత్ర. రాధామోహన్ నిర్మించే మరో సినిమాలోని పాత్ర కోసం ఆయన్ను కలిశాను. ఆ సందర్భంలో సంపత్ నంది కలిసి ఈ కథ చెప్పారు. వేరే సినిమా చేయాల్సిన నేను మందారం పాత్ర చేస్తానని అడిగాను. అలా నాకు ఈ అవకాశం వచ్చింది. పాత్ర గురించి వినగానే ఇది నేనే చేయాలని నిర్ణయించుకున్నాను. నా కెరీర్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చే పాత్ర ఇది. ఇప్పటిదాకా నన్ను గ్లామర్ డాల్‌గా, డాన్సర్‌గా చూశారు. ఇవన్నీ పక్కనపెట్టి తొలిసారిగా ఓ దర్శకుడు నా కళ్లపై దృష్టిపెట్టి ఈ పాత్ర ఇచ్చారు. నాలోని మరో యాంగిల్‌ను ఆయన గుర్తించారు. మందారం పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతుందో తెరపై చూస్తేనే తెలుస్తుంది. ఈ సినిమా నాకు ప్రత్యేకమైన ఫ్యాన్‌బేస్‌ను క్రియేట్ చేస్తుంది. ఈ సినిమాలో మాటలు, తెలంగాణ యాస అన్నీ అద్భుతంగా కుదిరా యి. అయితే, ఈ సినిమాలో నాకు డాన్స్ చేసే అవకాశం దొరకలేదు. శర్వానంద్, అనుపమతో కలిసి పనిచేయడం బాగుం ది. కచ్చితంగా ఈ సినిమా నా కెరీర్‌లో చాలా ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ క్రెడిట్ అంతా దర్శకుడికే చెందుతుంది' అని అన్నారు

విమర్శలకు నటనతో సమాధానం



'ఈ నగరానికి ఏమైంది–2'లో నా నటన నచ్చకపోతే కార్తీక్ పాత్ర కోసం మరో నటుడిని తీసుకుంటామని ముందే చెప్పారు. కానీ ఇప్పుడు సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అందులో నేనూ ఒక భాగమయ్యాను. ఇదే నాకు లభించిన అతిపెద్ద గుర్తింపు' అని శ్రీనాథ్ మాగంటి (ఆతీఅఱ్ఱ్ష్ట్ర మ్ఱీస్త్రుఱ్ఱ్) అన్నారు. 'ఈ నగరానికి ఏమైంది' సినిమాలో కార్తీక్ పాత్రకు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఆ పాత్రలో సాయి సుశాంత్ రెడ్డి నటనకు ఎంతోమంది అభిమానులయ్యారు. అలాంటి పాత్రలో శ్రీనాథ్ మాగంటిని తీసుకుంటున్నట్లు ప్రకటించ గానే సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వచ్చింది. పాత కార్తీక్ స్థానంలో కొత్త నటుడిని ఊహించుకోవడానికి అభిమానులు మొదట్లో ఆసక్తి చూపించలేదు. సుశాంత్ వ్యక్తిగత కారణాలతో ఈ సినిమా నుంచి తప్పుకోవడంతో దర్శకుడు తరుణ్ భాస్కర్‌కు ఈ పాత్ర కోసం మరో నటుడిని ఎంపిక చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో తరుణ్ భాస్కర్ శ్రీనాథ్ మాగంటిని ఎంపిక చేశారు. అయితే ఈ విషయం బయటకు వచ్చిన తర్వాత సోషల్ మీడి యాలో శ్రీనాథ్‌ను విపరీతంగా ట్రోల్ చేశారు. అయినప్పటికీ ఆయన విమర్శలు, ట్రోలింగ్‌ను పెద్దగా పట్టించుకోకుండా షూటింగ్‌లో అడుగుపెట్టారు. షూటింగ్ మొదటి రోజే తనకు అసలైన పరీక్ష ఎదురైందని శ్రీనాథ్ వెల్లడించారు. 'నా నటన నచ్చకపోతే కార్తీక్ పాత్ర కోసం మరో నటుడిని తీసుకోవాలని కూడా అనుకున్నారు. కానీ ఇప్పుడు సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అందులో నేనూ ఒక భాగమయ్యాను. ఇదే నాకు లభించిన అతిపెద్ద గుర్తింపు' అని చెప్పుకొచ్చారు.



'భోగి'తో కొత్త యాంగిల్: శర్వానంద్

'నా ఇమేజ్‌ను పక్కబెట్టి కథను నమ్మి చేసిన సినిమా 'భోగి'. దర్శకుడు కథ చెప్పినప్పుడు చాలా టెన్షన్ పడ్డాను. డబ్బింగ్ చెప్పే టప్పుడు కూడా ఈ భాష కరెక్ట్‌గావస్తుందా? నేను చెప్పగలనా అని అనిపించింది. ఎందుకంటే ప్రతి భాష ఒక తల్లిలాంటిది. మనం అమ్మతో మాట్లాడినప్పుడు ఎంత గౌరవంగా మాట్లాడతా మో, భాష విషయంలో కూడా ఆ గౌరవం మనకు ఉండాలి. సంపత్ నందికి మాస్ మీటర్ బాగా తెలుసు. 'భోగి' సినిమాతో సంపత్ నంది నాలో కొత్త యాంగిల్ ను ఇండస్ట్రీకి చూపించారు. ఈ సినిమాలో నా పాత్రతో మీ అందరినీ మెప్పించగలనని అనుకుంటున్నాను. ఫస్ట్ కాపీ చూశాక చాలా సంతృప్తి కలిగింది' అని అన్నారు శర్వానంద్. ఆయన కథానాయకుడిగా సంపత్ నంది తెరకెక్కించిన చిత్రం 'భోగి'. కేకే రాధామోషన్ నిర్మించారు. సినిమా ఈనెల 27న విడుదలవుతున్న సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'ఈ సినిమాలో శర్వానంద్‌కు జాతీయ అవార్డు రావాలి. అంత అద్భుతంగా ఆయన నటించారు' అని చెప్పారు. నిర్మాత రాధా మోహన్ మాట్లాడుతూ 'మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే ఈ చిత్రాన్ని విజయంవంతం చేయాలి' అని కోరారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ డింపుల్ హయతి, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ హిట్స్‌తో రెమ్యూనరేషన్ హైక్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య బాక్సాఫీస్ వద్ద ఇప్పుడు ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. వరుసగా మూడు బ్లాక్‌బస్టర్ విజయాలను ఖాతాలో వేసుకుని సూర్య తన మార్కెట్ రేంజ్‌ను అమాంతం పెంచేసుకున్నారు. 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రాలతో పాటు ఇటీవల విడుదలైన 'సీన్' సినిమాతో హ్యాట్రిక్ హిట్ సాధించడంతో ఇండస్ట్రీలో సూర్య క్రేజ్ ఆకాశాన్ని తాకుతోంది. ఈ నేపథ్యంలో ఆయన తన తదుపరి సినిమా కోసం భారీ స్థాయిలో పారితోషికం డిమాండ్ చేస్తున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. సూర్య తన తర్వాతి సినిమా కోసం ఏకంగా రూ.75 కోట్ల రెమ్యూనరేషన్ కోట్ చేస్తున్నారట. గతంలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రానికి దాదాపు రూ. 65 కోట్ల వరకు పారితోషికం అందుకున్న సూర్య, ఇప్పుడు వరుస విజయాలు, పెరిగిన మార్కెట్ దృష్ట్యా తన రెమ్యూనరేషన్‌ను మరో రూ.10 కోట్లు పెంచినట్లు తెలుస్తోంది. ఒకవైపు థియేట్రికల్ కలెక్షన్లు, మరోవైపు ఆయన సినిమాలకు ఓటీటీ మార్కెట్‌లో భారీ స్థాయిలో డీల్స్ కుదురుతుండటంతో నిర్మాతలు కూడా సూర్య అడిగినంత ఇచ్చేందుకు వెనుకాడటం లేదని టాక్.

